మీకు అస్థి ఉండి
తగినంత రుణ సదుపాయం
పొందలేక పోతున్నారా?
ఉచిత సలహాలకై
మమ్మల్ని సంప్రదించండి
6303988189

VISAKHA SAMACHARAM TELUGU DAILY: VISAKHAPATNAM
visit: www.visakhasamacharam.com
Postal License No. VSP / 96/ 2021 - 23

విశాఖ సమాచారం

RNI No.52722/90 సంపుటి : 32 సంచిక : 303 విశాఖపట్నం, 25 సెప్టెంబరు 2022 ఆదివారం E-mail : vspnews@gmail.com, పేజీలు : 8 వెల : రూ.2.00

ఉచిత వినికిడి పరీక్షల శిబిరం ప్రారంభించిన బొత్స

విజయనగరం: పేదలు, సామాన్య ప్రజల ఆరోగ్యానికి ప్రభుత్వం అండగా నిలుస్తోందని, రాష్ట్ర విద్యాశాఖమంత్రి బొత్స సత్యనారాయణ అన్నారు. దీనిలో భాగంగానే ఆరోగ్య శ్రీ పథకం క్రింద సుమారు 3వేల వ్యాధులకు ఉచితంగా వైద్యాన్ని అందించడం జరుగుతోందని చెప్పారు. స్థానిక ఘోషా ఆసుపత్రిలో ఉచిత వినికిడి పరీక్ష వైద్య శిబిరాన్ని శనివారం మంత్రి బొత్స ప్రారంభించారు. జిల్లా కలెక్టర్ ఎ.సూర్యకుమారి చొరవతో, ఎఐసి వెల్ఫేర్ సొసైటి, ఆనల్ నీరుకొండ ఆసుపత్రి సంయుక్తంగా ఏర్పాటు చేసిన ఈ ప్రత్యేక వైద్య శిబిరంలో సుమారు 500 మందికి ఉచితంగా వినికిడి పరీక్షలను నిర్వహించారు. వారిలో అవసరమైన వారికి ఉచితంగా శస్త్రచికిత్సలు చేయనున్నారు.

ఈ సందర్భంగా మంత్రి బొత్స సత్యనారాయణ మాట్లాడుతూ, ఇలాంటి వినూత్న కార్యక్రమాన్ని ఏర్పాటు చేసిన జిల్లా కలెక్టరును అభినందించారు. ఇలా శస్త్రచికిత్సను నిర్వహించి, మాట తెప్పించడం, వినికిడి సమస్యను లేకుండా చేయడం, వారికి ఒకరకంగా పునర్ జన్మ లాంటిందని ప్రశంసించారు. ప్రతీ నియోజకవర్గంలో ఇలాంటి శిబిరాలను ఏర్పాటు చేయాలని సూచించారు. ముందుగా ఒక మోడల్ జిల్లాను ఎంపిక చేసి, ఆ జిల్లాలో ఇలాంటి శస్త్రచికిత్సా శిబిరాలను ఏర్పాటు చేస్తామని ప్రకటించారు. ప్రభుత్వం సుమారు రూ.30కోట్లు ఖర్చు చేసి, 500 మంది లోపాన్ని తొలగించేందుకు సంకల్పించిందని రాజశేఖరరెడ్డి హయాంలో ఒక చెవికి శస్త్రచికిత్స చేసేవారని, ప్రస్తుతం జగన్ మోహనరెడ్డి హయంలో దాదాపు రూ.13లక్షలు ఖర్చుతో, రెండు చెవులకూ ఉచితంగా శస్త్ర చికిత్సలను నిర్వహిస్తున్నారని చెప్పారు. ఇరన్ లోపం, మేనకి వివాహాలు తదితర కారణాలతో ఇలాంటి లోపాలతో పిల్లలు పుడుతున్నారని, పిటిని నివారించేందుకు తల్లితండ్రుల్లో అవగాహన పెంచాల్సి ఉందని సూచించారు. ఇటువంటి లోపాలను ఐదేళ్ల లోపే గుర్తించి, చికిత్స చేయించగలిగితే, వారికి మెరుగైన ఫలితం ఉంటుందని మంత్రి అన్నారు.

జిల్లా కలెక్టర్ ఎ.సూర్యకుమారి మాట్లాడుతూ, వినికిడి లోపం, దృష్టి లోపాలు, వికలాంగత్వం ఉన్న వారు జిల్లాలో ఎక్కువగా ఉన్నట్లు గుర్తించడం జరిగిందన్నారు. పీటి నివారణకు ప్రజల్లో విస్తృతమైన అవగాహన కల్పించాల్సిన అవసరం ఉందన్నారు. అందరి సహకారంతో, సంయుక్త కృషితోనే ఇలాంటి లోపాలన నివారించడం సాధ్యమౌతుందని ఆమె స్పష్టం చేశారు. దృష్టి లోపాలు రాకుండా గర్భిణిగా ఉన్నప్పుడే పౌషకాహారం, పలు ఇతర జాగ్రత్తలను తీసుకోవడంతోపాటు, పిల్లలు పుట్టిన వెంటనే విటమిన్ ఎ చుక్కలను చేయడం జరుగుతోందని చెప్పారు. పిల్లల్లో ఎంత త్వరగా వినికిడి లోపాలను గుర్తించ గలిగితే, అంత త్వరగా వారికి చికిత్స చేయించి, లోపాలను తొలగించేందుకు వీలు పడుతుందని చెప్పారు. వైద్యారోగ్య శాఖ, స్త్రీశిశు సంక్షేమ శాఖల ద్వారా ఇలాంటి శిబిరాలను మరిన్ని ఏర్పాటు చేయనున్నట్లు కలెక్టర్ ప్రకటించారు.

ఎంపి బెల్లాన చంద్రశేఖర్ మాట్లాడుతూ, పుట్టుకతోనే మూగ, చెవుడు తదితర లోపాలతో పిల్లలు పుట్టినప్పటికీ, తగిన చికిత్సల ద్వారా ఆ లోపాలను తొలగించడం జరుగుతుందని అన్నారు. అయితే వీలైనంత త్వరగా ఇలాంటి లోపాలను

(మిగతా 2లో)

రూ.4 కోట్ల విలువైన అభివృద్ధి పనులకు మేయర్‌చే శంకుస్థాపన

విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్): నగరంలోని ప్రతి వార్డులో మౌలిక వసతుల కల్పనే ప్రధాన ధ్యేయంగా అభివృద్ధి చేస్తున్నట్లు నగర మేయర్ గొలగాని హరి వెంకట కుమారి పేర్కొన్నారు. శనివారం ఆమె పెందుర్తి నియోజకవర్గం పరిధిలోని 94, 96, 97వ వార్డుల అభివృద్ధి పనుల కొరకు పెందుర్తి శాసనసభ్యులు అన్నంరెడ్డి అదీప్ రాజ్, స్థానిక వార్డు కార్పొరేటర్ సేనాపతి వనంత, టిడిపి ఫ్లోర్ లీడర్ పీలా శ్రీనివాసరావుతో కలిసి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా నగర మేయర్ మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి సారథ్యంలో విశాఖ నగరాన్ని సుందర నగరంగా తీర్చిదిద్దడం జరుగుతుంది. అందులో భాగంగా ప్రతి వార్డుకు భారీ ఎత్తున నిధులు కేటాయించి అభివృద్ధి చేయడం జరుగుతుందని తెలిపారు. మూడు వార్డులలో కలిపి రూ.478.90లక్షల వ్యయంతో శాసన సభ్యులతో కలిసి శంకుస్థాపన చేస్తామని అందులో ముఖ్యంగా 94వ వార్డులో పురుషోత్తపురం, సింహాపురి కాలనీ, వేపగుంట, నాయుడు తోట, రవినగర్ తదితర ప్రాంతాలలో సిసి రోడ్లు, కాలువలు, తారు రోడ్లు మరమ్మతులు కొరకు రూ.124.45 లక్షల అంచనా వ్యయంతో అభివృద్ధి పనులకు, 96వ వార్డులో రూ.145.75 లక్షల అంచనా వ్యయంతో శారదా నగర్, ప్రకాష్ నగర్, యాతపేట, సాలిపేట, ఎల్‌ఐసి కాలనీ, పెందుర్తి వివిఎన్ సుందర్ నగర్, ప్రశాంతి నగర్, తదితర ప్రాంతాలలో కమ్యూనిటీ హాలు, తారు రోడ్డు, సిసి రోడ్లు, డ్రైన్లు మొదలైన అభివృద్ధి పనులకు, 97వ వార్డులో రూ.208.70 లక్షల అంచనా వ్యయంతో వెంకట్రాజ నగర్, విరాట్ నగర్, టీచర్స్ కాలనీ, నాగమల్లి లే-అవుట్, ప్రశాంతి నగర్, గోపాలకృష్ణ నగర్, శారదాపీఠం తదితర ప్రాంతాలలో బిటి రోడ్డు నిర్మాణాలకు శంకుస్థాపనలు చేశామని తెలిపారు. రానున్న రోజులలో ఈ వార్డులకు మరిన్ని నిధులు కేటాయించి అభివృద్ధి చేస్తామని హామీ ఇచ్చారు. త్వరలో రాష్ట్ర ముఖ్యమంత్రి విశాఖ నగరాన్ని పరిపాలనా రాజధానిగా ప్రకటిస్తానని త్వరలో ఉత్తరాంధ్ర ఎంతో అభివృద్ధి చెందుతుందని ఎంత మంది ఎన్ని కుయుక్తులు పన్నినను విశాఖపట్నమే పరిపాలనా రాజధాని తెలిపారు.

అనంతరం పెందుర్తి శాసన సభ్యులు మాట్లాడుతూ పెందుర్తి పరిధిలో ఉన్న ప్రతి వార్డు నుంచి ప్రత్యేక దృష్టితో అభివృద్ధి చేయడం జరుగుతుందని, ఇక్కడ ప్రజలకు కావాల్సిన మౌలిక వసతులు కల్పించడంలో ఎప్పుడూ ముందే ఉంటామని జివిఎంసి నిధులతో పాటు, నియోజవర్గ నిధులను కేటాయించి మరింత అభివృద్ధికి తోడ్పాటు అందిస్తామని రానున్న రోజులలో ప్రతి వార్డు ఒక మోడల్ వార్డుగా తయారు చేస్తామని హామీ ఇచ్చారు. అనంతరం 96వ వార్డులో పార్వతి నగర్లో సుమారు రూ.20 లక్షల అంచనా వ్యయంతో పార్కు, ఆధునీకరణ, ఆదిత్య నగర్లో సుమారు రూ.32 లక్షల అంచనా వ్యయంతో మరో పార్కును ఆధునీకరించి మౌలిక వసతులు కల్పించడం కొరకు శంకుస్థాపన చేశారు.

ఈ కార్యక్రమంలో జోనల్ కమిషనర్ మల్లయ్య నాయుడు, కార్యనిర్వాహక ఇంజనీర్ సంతోష్ కుమారి, ఉప కార్యనిర్వాహక ఇంజనీర్ ప్రసాద్, సహాయక ఇంజనీర్ సురేష్, భాగ్యలక్ష్మి, సచివాలయం సెక్రటరీలు, వైఎస్ఆర్ సిపి వార్డు ఇంచార్జు ఆదిరెడ్డి మురళి, ఎల్ల నాయుడు, మహేష్, గ్రామ పెద్దలు, రెసిడెన్షియల్ వెల్ఫేర్ అసోసియేషన్ కార్యవర్గ సభ్యులు, వైఎస్ఆర్ సిపి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

52వ వార్డులో జివిఎంసి కమిషనర్ పర్యటన

విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్): మహా విశాఖపట్నం నగరపాలక సంస్థ కమిషనర్ పి. రాజాబాబు, డిప్యుటీ మేయర్ జియ్యాని శ్రీధర్ శనివారం క్షేత్రస్థాయి పర్యటనలో భాగంగా 5వ జోన్, 52వ వార్డు పరిధిలోని గణేష్ నగర్, గౌరీ నగర్, గాంధీ నగర్, శివాజి నగర్, గురజాడ నగర్, కరాసా, మర్రిపాలెం తదితర ప్రాంతాలలో పర్యటించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ గౌరీ నగర్లో ఉన్న టిడ్కో ఇళ్లలో మౌలిక వసతులు కల్పించి లబ్ధిదారులకు అందించేందుకు సిద్ధంగా వుంచాలని "టిడ్కో" ఇళ్ళ వద్ద వున్న ఖాళీ పై, రైల్వే వారితో వివాదం ఉన్నందున వారితో మాట్లాడి సమస్య పరిష్కరిస్తామని తెలిపారు. వార్డులు పరిశుభ్రతకు ప్రాధాన్యత ఇవ్వాలని, వ్యర్థాలు పడే ప్రదేశాలను గుర్తించి, వ్యర్థాలు పడకుండా చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. కరాసా ప్రధాన రహదారిలో కొంత భాగం భూగర్భ డ్రైనేజ లైనులు వెయలేదని, దానిని పూర్తి చేయాలని, కాలువలు, డ్రైనేజ మరమ్మత్తులు చేపట్టాలని, గురజాడ నగర్లో ప్రధాన రహదారి ప్రక్కన ఉన్న ప్రజా మరుగుదొడ్డు 24x7 రోజులు పనిచేసే విధంగా ఆధునీకరించాలని, గురజాడ నగర్ నుండి ప్రధాన రహదారి వరకు రహదారి నిర్మించాలని, గురజాడ నగర్లో వున్న అంబేద్కర్ విగ్రహాన్ని ఎన్‌ఏడి ఫ్లై-ఓవర్ మధ్యకు మార్పు చేయాలని, మర్రిపాలెం రైతు బజార్ వద్ద ఉన్న వాకింగ్ ట్రాక్ పార్కు ను ఆధునీకరించి, విద్యుత్, వాచ్ మెన్ షెడ్ ఏర్పాటుచేయాలని, కరాసాలో ఉన్న హిందూ, ముస్లిం, క్రైస్తవ స్మశాన వాటికలకు త్రాగు నీరు, విద్యుత్, వాచ్ మెన్ షెడ్ లాంటి పనులు చేపట్టాలని, దానికి అనుకొని ఉన్న గెడ్డకు, వార్డులో ఉన్న అన్ని గెడ్డలకు, ప్రజలు నివసించే చోట్ల ఇరువైపుల రక్షణ గోడలు నిర్మించాలని, డిప్యుటీ మేయర్ కమిషనర్ కు వివరించగా కమిషనర్ స్పందిస్తూ తెలిపిన ప్రతి సమస్య వార్డు అభివృద్ధి ప్రణాళికలో చేర్చి, అంచెలంచెలుగా అభివృద్ధి చేస్తామని, అలాగే ప్రజలు జివిఎంసి కి చెల్లించవలసిన ఆస్తి పన్ను, నీటి చార్జీలు, యూజర్ చార్జీలు విధిగా ప్రజలకు అవగాహన కల్పించి మీరు కట్టడంతో పాటూ మీ చుట్టూ వున్నా వారితో కట్టించాలని తెలిపారు.

ఈ పర్యటనలో జోనల్ కమిషనర్ ఆర్.జి.వి. కృష్ణ, కార్యనిర్వాహక ఇంజనీరు తారా ప్రసన్న, ఎఎంఓహెచ్ డాక్టర్ రాజేష్, ఉప కార్యనిర్వాహక ఇంజనీరు, అసిస్టెంట్ ఇంజనీర్, అసిస్టెంట్ ప్రాజెక్ట్ డైరెక్టర్, శానిటరీ సూపర్వైజర్, శానిటరీ ఇన్స్పెక్టర్, వార్డు సచివాలయ కార్యదర్శులు, వాలంటీర్లు తదితరులు పాల్గొన్నారు.

ఆనందపురం మండలంలో చేయూత నిధుల పంపిణీ

విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్): వైయస్సార్ చేయూత పథకం ద్వారా మహిళలు ఆర్థిక స్వావలంబన దిశగా సాగాలని భీమిలి ఎమ్మెల్యే ముత్తంశెట్టి శ్రీనివాసరావు అన్నారు. శనివారం ఉదయం భీమిలి నియోజకవర్గం, ఆనందపురం మండలం, పాలవలస గ్రామంలో జరిగిన మండల స్థాయి చేయూత నిధులు పంపిణీ కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు . ఈ సందర్భంగా ఎమ్మెల్యే ముత్తంశెట్టి శ్రీనివాసరావు మాట్లాడుతూ పాదయాత్రలో ప్రజల కష్టాలను స్వయంగా చూసిన ముఖ్యమంత్రి మహిళల సమగ్రాభివృద్ధి కోసం నవరత్నాల పేరుతో సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నారన్నారు. వైఎస్సార్ చేయూత పథకం ద్వారా మహిళలు ఆర్థిక స్వావలంబన దిశగా సాగాలని, పాడి పరిశ్రమ, కుటీర పరిశ్రమ, కిరాణా , పువ్వులు వ్యాపారం మొదలైన వాటికి చేయూత నిధులు వినియోగించుకోవాలని అన్నారు. బ్యాంక్ ద్వారా తీసుకున్న ఋణాలు కలిపి చిరు వ్యాపారాలు చేసుకుంటే నెలకు 10 నుండి 15 వేలు వరకు ఆదాయం సంపాదించు కోవాలని సూచించారు. ముఖ్యమంత్రి ఆశయం మేరకు ప్రతి మహిళ లక్ష్యాధికారి కావాలని అన్నారు. అనంతరం ఆనందపురం మండలంలో అర్హులైన 4657 మంది చేయూత లబ్ధిదారులకు రూ. 8,73,18,750 /-మొగా చెక్కును స్థానిక ప్రజా ప్రతినిధులతో కలిసి అందజేశారు. స్త్రీ నిధి నుండి 8 మంది సభ్యులకు మంజూరైన రూ. 4 లక్షల రుణం మొగా చెక్కును అందించారు. కార్యక్రమానికి మండలం లో వివిధ గ్రామాల నుండి మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

ఈ కార్యక్రమంలో ఎంపీపీ మజ్జి శారద, జడ్పిటిసి కోరాడ వెంకటరావు, (మిగతా 2లో)

కడుపులో రూ. 13 కోట్ల డ్రగ్స్

బెంగళూరు: బెంగళూరులో కోట్ల రూపాయల విలువైన డ్రగ్స్ పట్టుకుని చాలా మందిని అరెస్టు చేశారు. డ్రగ్స్ విక్రయించే వారిని పోలీసులు అరెస్టు చేస్తున్నా కొత్తగా డ్రగ్స్ డీలర్లు మాత్రం పుట్టుకు వస్తున్నారు. అయితే ఈసారి ఎయిర్ పోర్టులోని కస్టమ్స్ అధికారుల దెబ్బతో డ్రగ్స్ డీలర్స్ ఉలిక్కిపడ్డారు. ఎయిర్ పోర్ట్ లో ఓ ప్రయాణికుడి బ్యాగ్ లు, అతను వేసుకున్న దుస్తులు, మూలు మొత్తం పరిశీలించినా కస్టమ్స్ అధికారులకు ఒక్కగ్రాము కూడా డ్రగ్స్ చిక్కలేదు. ఎక్కడో డౌట్ రావడంతో అతన్ని ఆసుపత్రి తరలించారు. ఎంతో శ్రమించిన డాక్టర్లు అతని కడుపులో ఉన్న 13 కోట్ల రూపాయల విలువైన డ్రగ్స్ క్యాప్సిల్స్ బయటకు తియ్యడం కలకలం రేపింది.

విదేశాల నుంచి వచ్చిన పాటుగాడు అడిస్ అబాబ దేశం నుంచి ఇథోపియా ఎయిర్ లైన్స్ ఇటి 690 విమానంలో బెంగళూరు అంతర్జాతీయ విమానాశ్రయం (కెంపేగౌడ అంతర్జాతీయ విమానాశ్రయం)కు ఘనా దేశంలో నివసం ఉంటున్న బాహ అంపాడు క్వాడ్వో (53) అనే వ్యక్తి వచ్చాడు. బెంగళూరు ఎయిర్ పోర్టులో దిగిన బాహ అంపాడు ఎలాంటి టెన్షన్ లేకుండా బయటకు వెళ్లడానికి ప్రయత్నించాడు.

ఎక్కడో అనుమానం ఎయిర్ పోర్ట్ లో విదేశాల నుంచి వచ్చిన ప్రయాణికుడు బాహ అంపాడు బ్యాగ్ లు, అతను వేసుకున్న దుస్తులు, మూలు మొత్తం పరిశీలించినా కస్టమ్స్ అధికారులకు ఒక్కగ్రాము కూడా డ్రగ్స్ చిక్కలేదు. ఎక్కడో డౌట్ రావడంతో బాహ అంపాడును ఎయిర్ పోర్టు నుంచి నేరుగా ఆసుపత్రికి తరలించి వైద్యపరీక్షలు చేయించారు.

కడుపులో 104 కొవైన్ క్యాప్సిల్స్ విదేశాల నుంచి విమానంలో బెంగళూరు వచ్చిన బహ అంపాడుకు స్కానింగ్ తీసిన వైద్యులు షాక్ అయ్యారు అతని కడుపులో 104 క్యాప్సిల్స్ ఉన్నాయని డాక్టర్లు గుర్తించారు. మూడు రోజుల పాటు శ్రమించిన వైద్యులు అతని కడుపులో ఉన్న 104 క్యాప్సిల్స్ బయటకు తీశారు. ఒక్క క్యాప్సిల్ పగిలిపోయినా బహ అంపాడో ప్రాణం పోయి ఉండేదని వైద్యులు అంటున్నారు.

కడుపులో రూ. 13. 60 కోట్ల డ్రగ్స్ క్యాప్సిల్స్ బహ అంపాడు కడుపులో ఉన్న 1.2 కేజీల డ్రగ్స్ విలువ రూ. 13. 60 కోట్ల విలువ ఉంటుందని, అతను ప్రాణాలకు తెలించి కడుపులో డ్రగ్స్ పెట్టుకుని బెంగళూరు వచ్చాడని, బెంగళూరులో ఎవరికి ఇవ్వడానికి ప్రయత్నించాడు అని ఆరా తీస్తున్నామని బెంగళూరు అంతర్జాతీయ విమానాశ్రయంలోని కస్టమ్స్ అధికారులు అంటున్నారు.

బీజేపీ తోనే అభివృద్ధి సాధ్యం

పాడేరు, (విశాఖ సమాచారమ్): బీజేపీతోనే ఆంధ్రప్రదేశ్ అభివృద్ధి అని టీడీపీ వైసీపీ పార్టీలు కుటుంబ పార్టీలు అని బీజేపీ జాతీయ కార్యదర్శి ఆంధ్రప్రదేశ్ కో ఇంచార్జి సునీల్ థియోదర్ అన్నారు .శనివారం అయన అల్లూరి సీతా రామరాజు జిల్లా, హుకుంపేట : లో రాష్ట్ర వ్యాప్తంగా బీజేపీ అధ్వర్యంలో నిర్వహిస్తున్న ప్రజా పోరు యాత్ర లో భాగంగా హుకుంపేట మండల కేంద్రం లో ప్రజా పోరు యాత్ర నిర్వహించడం జరిగింది, ఈ కార్యక్రమం లో ముఖ్య అతిధిగా బీజేపీ జాతీయ కార్యదర్శి, రాష్ట్ర కో ఇంచార్జి సునీల్ దియోధర్ గారు పాల్గొవడం జరిగింది ముందు గా మోద కొండమ్మ తల్లిని దర్శించు కున్నారు , కస్తూరి భా పాఠశాల నుంచి బైక్ ర్యాలీ నిర్వహించడం జరిగింది, ఈ కార్యక్రమం లో వారు మాట్లాడుతూ టీడీపీ, వైసీపీ రెండు పార్టీలు కుటుంబ, రాజకీయ పార్టీ లని అన్నారు, బీజేపీ ఒక్కటే దేశం కోసం, ప్రజల కోసం పనిచేసే పార్టీ అన్నారు,గిరిజన ప్రాంత అభివృద్ధికి నిరంతరం కృషి చేస్తున్నా పార్టీ కేవలం బీజేపీ పార్టీ అని తెలిపారు,అన్నిస్తున్నారు అంత మంచి జరుగుతుంది అని అధికారం లోకి వచ్చిన జగన్ మోహన్ రెడ్డి గారు, గతం పాలించిన టీడీపీ పార్టీ స్థానిక గిరిజన యువత కు అన్యాయం చేసింది అని, ఉపాధి కల్పించటం లో తీవ్ర నిర్లక్ష్యం వహించింది అన్నారు, ఎస్.ఎస్ ఎస్.టీ సబ్ ప్లాన్ నిధులను, గ్రామాల అభివృద్ధికి కేంద్రం ఇచ్చిన 14,15 వ ఆర్థిక సంఘం నిధులను పక్క పక్కదారి పట్టించింది అన్నారు, రాబోయే ఎన్నికల్లో బీజేపీ, జనసేన పార్టీ లు కలిసి రాష్ట్ర ప్రభుత్వాన్ని ఏర్పాటు చేస్తామని అన్నారు, బీజేపీ పార్టీ కేంద్రం లో రాష్ట్రం లో ఉండే గిరిజన గ్రామాల అభివృద్ధి ఇంకా బాగా జరుగుతుంది అన్నారు, అనంతరం స్థానిక ఏం. పి. డీ. ఓ కార్యాలయం వద్ద సర్పంచ్ లు చేస్తున్న దీక్ష శిబిరాన్ని సందర్శించారు, వీరి సందర్శంగా పలువురు సర్పంచ్ లు బీజేపీ జాతీయ కార్యదర్శి కి వినత పత్రం అందించారు, తప్పనిసరిగా సర్పంచ్ ల సమస్యలు కేంద్ర ప్రభుత్వం, సంబంధిత అధికారుల దృష్టికి తీసుకు వెళతామని అన్నారు,ఈ కార్యక్రమం లో బీజేపీ జిల్లా అధ్యక్షులు పాంగి రాజారావు, కేంద్ర కాపీ బోర్డు సభ్యులు కె ఉమా మహేశ్వర రావు, (మిగతా 2లో)

(మొదటి పేజీ తరువాయిలు)

ఉచిత వినికిడి పరీక్షల శిబిరం ప్రారంభించిన బొత్స

తల్లితండ్రులు గుర్తించాల్సి ఉందన్నారు. వినికిడి లోపాలకు ఉచితంగా శస్త్రచికిత్సలను చేసే ప్రక్రియను దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖరరెడ్డి ప్రారంభించారని, దానికి ఆయన తనయుడు జగన్ మోహనరెడ్డి మరింత ముందుకు తీసుకువెళ్లారని అన్నారు. ప్రభుత్వం కల్పిస్తున్న ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

కార్యక్రమంలో మేయర్ వెంపడాపు విజయలక్ష్మి, డిప్యుటీ మేయర్ ఇసరపు రేవతీదేవి, జిల్లా వికలాంగులు, వయోవృద్ధుల సంక్షేమశాఖాధికారి జగదీష్, సమగ్ర శిక్ష ఎపిసి విఏ స్వామినాయుడు, డాక్టర్ యార్లగడ్డ సుబ్బారాయుడు, డాక్టర్ కృష్ణ ప్రకాష్, పలువురు డాక్టర్లు, సిబ్బంది పాల్గొన్నారు.

ఆనందపురం మండలంలో చేయూత నిధుల పంపిణీ

స్థానిక సర్పంచ్ ఎన్.అప్పయ్యమ్మ , ఏఎంసీ చైర్మన్ ఎలమంచిలి సూర్యనారాయణ , డిఆర్డిఏ పి.డి శోభారాణి, ఎంపీడీవో లోవరాజు, మండల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

బీజేపీతోనే అభివృద్ధి సాధ్యం

రాష్ట్ర కార్యదర్శి ఏం శాంత కుమారి, కార్యక్రమ అసెంబ్లీ ఇంచార్జి పాంగి మత్స్య కొండ బాబు, బీజేవైఎం నాయకులు లకే భాస్కర్, మినుముల గోపాల పాత్రుడు,ఎస్సి మోర్చా కోనసీమ జోనల్ ఇంచార్జీ రవికుమార్ పెనుమాక, మండల అధ్యక్షులు గాసన్న, మండల నాయకులు కొండ బాబు, సుధాకర్, శోభన్, అన్ని మండలాల అధ్యక్షులు, జిల్లా, రాష్ట్ర నాయకులు అధిక సంఖ్యలో ప్రజలు పాల్గొన్నారు

కులవ్యవస్థకు వ్యతిరేకంగా స్థాపించిన సత్యశోధక్ సమాజ్

కాకినాడ, (విశాఖ సమాచారమ్): మహాత్మా జ్యోతిరావు పూలే, సావిత్రీ బాయి పూలే కులవ్యవస్థ కు వ్యతిరేకంగా స్థాపించిన సత్యశోధక్ సమాజ్ అనేది మహాత్మా పూలే మహారాష్ట్ర పూణే లో, 1873సెప్టెంబర్24లో స్థాపించారని నియోజకవర్గం బీసీ సేన అధ్యక్షుడు యాట్ల నాగేశ్వరరావు తెలిపారు.ద్రాక్షారామ లో పూలే దంపతుల విగ్రహాలుకు వక్తలు పూలమాలలు వేసి నివాళు లర్పించారు.అనంతరం యాట్ల మాట్లాడుతూ సాంఘిక సంస్కరణ సమాజము.అణగారిన వర్గాల వారికి శూద్రులకు దళితులకు,ముఖ్యంగా మహిళలకు విద్య, సాంఘిక హక్కులు,రాజకీయ చైతన్యం కలిగించడమే ఈ సమాజము యొక్క ముఖ్య ఉద్దేశం. మత పుస్తకాలలోని అసమానత,సనాతన స్వాభావం, అసమానతలకు, దురాచారాలకు వ్యతిరేకంగా రచనలు చేసారని తెలిపారు. హిందూ మతంలో మానవ శ్రేయస్సు, ఆనందం, ఐక్యత, సమానత్వం,ఆచారాలు,శూద్రులను మత బానిసత్వం నుండి, విగ్రహ ఆరాధన ఖండించడం, అందరూ ఒకే దేవుడు పిల్లలు, ఆ పిల్లలు దేవునికి అర్పించడానికి పూజారి లేదా మత గురువుల వంటి మధ్యవర్తులు అవసరంలేదు. అని తెలిపేందుకే జ్యోతిరావుపూలే సత్యశోదక్ సమాజ్ స్థాపించారని తెలిపారు.సత్యశోధక్ సమాజ్ స్థాపించి నేటికి 150సంవత్సరాలు పూర్తయిందని తెలిపారు. కావున సమాజంలో కులమతాలకు అతీతంగా అందరూ ఒకే తాటిపై ఉండాలన్నదే అందరి సంకల్పంగా ప్రతీ ఒక్కరూ భావించాలని తెలిపారు.అనంతరం అందరూ చేతులు పైకి లేపి నినాదం చేశారు.అనంతరం మిఠాయిలు, పులిహోర పంపిణీ చేశారు.

జిల్లా అభివృద్ధి, ప్రజా సంక్షేమానికి క్రియాశీల భాగస్వామ్యం అందించాలి

కాకినాడ, (విశాఖ సమాచారమ్): జిల్లా అభివృద్ధి, ప్రజా సంక్షేమానికి కార్పొరేట్, ఇతర సంస్థలు కార్పొరేట్ సామాజిక బాధ్యత (సీఎస్ఆర్) ద్వారా క్రియాశీల భాగస్వామ్యం అందించాలని కలెక్టర్ డా. కృతికా శుక్లా పిలుపునిచ్చారు. శనివారం కాకినాడ కలెక్టరేట్ కోర్టుహాల్‌లో సీఎస్ఆర్‌పై కలెక్టర్ కృతికా శుక్లా.. జాయింట్ కలెక్టర్ ఎస్.ఇలక్కియ, వివిధ శాఖల అధికారులతో కలిసి కార్పొరేట్, ఇతర సంస్థల ప్రతినిధులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో ప్రధానంగా చమురు, ఎరువుల తయారీ, పోర్టులు తదితర సంస్థలు కార్యకలాపాలు నిర్వహిస్తున్నాయని.. ఈ సంస్థలు జిల్లాలోని వివిధ ప్రాంతాలు ప్రధానంగా సబ్ ప్లాన్, గిరిజన ప్రాంతాలపై ప్రత్యేకంగా దృష్టిసారించాలన్నారు. విస్తృత ప్రజా ప్రయోజనాలతో ముడిపడిన విద్య, వైద్యం తదితర రంగాల్లో సంస్థలు సీఎస్ఆర్ ద్వారా మంచి సేవలు అందించాయని.. ఇదే స్ఫూర్తిని ముమ్ముందు కొనసాగించాలని సూచించారు. జిల్లా అభివృద్ధి, ప్రజా సంక్షేమానికి సంబంధించి ఏ కార్యక్రమానికైనా ఊతమివ్వొచ్చని ఉదాహరణకు జిల్లాలో ప్రతిభావంతులైన క్రీడాకారులున్నారని.. అంతర్జాతీయ పోటీల్లో సైతం పాల్గొని ప్రతిభచూపుతున్నారని.. అలాంటి వారిని మరింత ప్రోత్సహించేందుకు అవసరమైన క్రీడా మౌలిక వసతుల అభివృద్ధిలోనూ సంస్థలు పాలుపంచుకోవచ్చన్నారు. అదే విధంగా ఇప్పటికే రాష్ట్ర ప్రభుత్వం పాఠశాలలు, జూనియర్ కళాశాలలు, ఆసుపత్రులు తదితరాల్లో నాడు-నేడు ద్వారా పెద్ద ఎత్తున మౌలిక వసతులు కల్పిస్తోందని.. ఈ నేపథ్యంలో బీసీ, ఎస్‌సీ, ఎస్‌టీ తదితర సంక్షేమ హాస్టళ్ల అభివృద్ధికీ సీఎస్ఆర్ కింద చేయూతనివ్వొచ్చని కలెక్టర్ పేర్కొన్నారు. సమావేశంలో భాగంగా వివిధ శాఖలు సీఎస్ఆర్ కింద చేపట్టేందుకు అవకాశమున్న పనులకు సంబంధించి ప్రతిపాదనలు పంపాలని కలెక్టర్ అధికారులకు సూచించారు. సమావేశంలో ఓఎన్‌జీసీ, గెయిల్, ఎన్ఎఫ్‌సీఎల్, పవర్ గ్రిడ్ కార్పొరేషన్, కాకినాడ సీపోర్ట్స్ ప్రైవేట్ లిమిటెడ్, రిలయెన్స్, ఎస్ఆర్ఎంటీ, కోరమాండల్ తదితర 26 సంస్థల ప్రతినిధులు హాజరయ్యారు. అదే విధంగా సీపీవో పి.త్రినాథ్, ఎస్‌సీ కార్పొరేషన్ ఈడీ డి.సునీత, సోషల్ వెల్ఫేర్ జేడీ జె.రంగలక్ష్మీదేవి, డిప్యూటీ చీఫ్ ఇన్‌స్పెక్టర్ ఆఫ్ ఫ్యాక్టరీస్ డి.రాధాకృష్ణ, పొల్యూషన్ కంట్రోల్‌బోర్డు ఈఈ ఎన్.అశోక్, డీఐసీ జీఎం టి.మురళి తదితరులు పాల్గొన్నారు.

పట్టాల పంపిణీకి చర్యలు తీసుకోవాలి

కాకినాడ, (విశాఖ సమాచారమ్): నవరత్నాలు-పేదలందరికీ ఇళ్ల లేఅవుట్లలో మిగిలియున్న ప్లాట్లను లబ్ధిదారులకు అందించేందుకు, పట్టాల పంపిణీకి చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ డా. కృతికా శుక్లా అధికారులను ఆదేశించారు. శనివారం కాకినాడ కలెక్టరేట్ కోర్టుహాల్‌లో లేఅవుట్లలో ఇంకా అందుబాటులో ఉన్న ప్లాట్లు, లబ్ధిదారుల వివరాలు, అవసరమైన భూ సేకరణ తదితరాలపై కలెక్టర్ డా. కృతికా శుక్లా.. జాయింట్ కలెక్టర్ ఎస్.ఇలక్కియతో కలిసి కాకినాడ, పెద్దాపురం ఆర్‌డీవోలు, కాకినాడ నగరపాలక సంస్థ అదనపు కమిషనర్, కాకినాడ అర్బన్, కాకినాడ రూరల్, తొండంగి, కోటనందూరు, రౌతులపూడి తదితర మండలాల తహసీల్దార్లతో సమావేశం నిర్వహించారు. లబ్ధిదారులకు పట్టాలు ఇచ్చేందుకు సన్నద్ధంగా ప్లాట్లను, లబ్ధిదారులతో సరిగా మ్యాపింగ్ చేయాలని ఆదేశించారు. అవసరం మేరకు చేపట్టిన భూ సేకరణ ప్రక్రియను వేగవంతం చేయాలని కలెక్టర్ అధికారులకు సూచించారు. సమావేశంలో కాకినాడ, పెద్దాపురం ఆర్‌డీవోలు బీవీ రమణ, జె.సీతారామారావు, కాకినాడ నగరపాలక సంస్థ అదనపు కమిషనర్ సీహెచ్ నాగనరసింహారావు తదితరులు పాల్గొన్నారు.

కాకినాడ ప్రత్యేక ఆర్థిక మండలి (కెఎస్ఈజెడ్) భూములకు సంబంధించి రెవెన్యూ, సర్వేబీ రోడ్లు, భవనాలు ఇరిగేషన్ శాఖల అధికారులు సమన్వయంతో పనిచేసి రిజిస్ట్రేషన్‌తో రైతులకు వేగంగా భూములు అప్పగించే ప్రక్రియను పూర్తిచేయాలని కాకినాడ జిల్లా కలెక్టరు డా. కృతికా శుక్లా అధికారులను ఆదేశించారు. శనివారం మధ్యాహ్నం కాకినాడ కలెక్టరు కార్యాలయంలో కలెక్టరు కృతికా శుక్లా.. జాయింట్ కలెక్టర్ ఎస్.ఇలక్కియ, ఎస్ఈజెడ్, రెవెన్యూబీ రోడ్లు, భవనాలుబీ ఇరిగేషన్, ప్రైవేట్ సంస్థల ప్రతినిధులతో కెఎస్ఈజెడ్ భూముల సర్వే, రిజిస్ట్రేషన్, అన్నవరం నుంచి కోనా రైల్వే లైన్ పనులు తదితర అంశాలపై సమీక్షించారు. జిల్లాలో కెఎస్ఈజెడ్ పనులపై రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేకంగా దృష్టిసారించినందున వారం వారీగా లక్ష్యాన్ని నిర్దేశించుకుని రిజిస్ట్రేషన్లు పూర్తయ్యే విధంగా చర్యలు చేపట్టాలని కలెక్టరు అధికారులను ఆదేశించారు. సమావేశంలో కెఎస్ఈజెడ్ ప్రత్యేక డిప్యూటీ కలెక్టర్ కె.మనోరమ, కాకినాడ, పెద్దాపురం ఆర్డీవోలు బీవీ రమణ, జె.సీతారామారావుబీ రోడ్లు, భవనాలుబీ ఇరిగేషన్ శాఖల ఇంజనీరింగ్ అధికారులు, అరబిందో గ్రూప్ వైస్ ప్రెసిడెంట్ సీఆర్ఎం నాయుడు తదితరులు పాల్గొన్నారు.

జగనన్న కాలనీలో మౌలిక సదుపాయాల కల్పనపై అధికారులు దృష్టి సారించాలి

కాకినాడ, (విశాఖ సమాచారమ్): ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లాలో నవరత్నాలు- పేదలందరికీ ఇళ్లు పథకం కింద చేపట్టిన గృహ నిర్మాణాలు, జగనన్న కాలనీల్లో మౌలిక సదుపాయాల కల్పనపై అధికారులు ప్రత్యేకంగా దృష్టిసారించాలని ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా ప్రజా పరిషత్ చైర్మన్ విప్పర్తి వేణుగోపాలరావు అధికారులకు సూచించారు. శనివారం కాకినాడ జిల్లా ప్రజా పరిషత్ కార్యాలయ సమావేశ మందిరంలో స్థాయీ సంఘాల సమావేశంలో జిల్లా పరిషత్ ఛైర్మన్ విప్పర్తి వేణుగోపాలరావు.. వైస్ ఛైర్మన్లు బుర్రా అనుబాబు, మెరుగు పద్మలత వివిధ స్థాయీ సంఘాల ఛైర్మన్లు, సభ్యులు, సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు. వ్యవసాయం, ఉద్యానవన, పశుసంవర్ధక, బీసీ కార్పొరేషన్, వికలాంగుల సంక్షేమం, హౌసింగ్, రోడ్లు-భవనాలు తదితర అంశాలలో ఇప్పటివరకు జరిగిన పురోగతి, కొత్తగా ప్రతిపాదించిన పనుల వివరాలు, గౌరవ సభ్యులు లేవనేత్తిన అంశాలపై సంబంధిత అధికారులతో చర్చించారు. అనంతరం చైర్మన్ వేణుగోపాలరావు మీడియాతో మాట్లాడుతూ స్థాయి సంఘాల సమావేశంలో ప్రాధాన్యత అంశాలపై అధికారులతో చర్చించడం జరిగిందన్నారు. ప్రధానంగా గౌరవ రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి జిల్లాలో ప్రతిష్టాత్మకంగా ప్రారంభించిన నవరత్నాలు పేదలందరికీ ఇళ్ళు పథకానికి సంబంధించి అన్ని లేఅవుట్లలో విద్యుత్తు, నీరు, అంతర్గత రహదారులు ఇతర మౌలిక వసతులు కల్పించే విధంగా అధికారులు కృషి చేయాలన్నారు. అదేవిధంగా గృహ నిర్మాణాలను వేగవంతం చేసి త్వరితగతిన పూర్తిచేసే విధంగా చూడాలన్నారు. జిల్లాలో ఆర్ అండ్ బి రహదారుల నిర్మాణాలపై ఇంజనీరింగ్ అధికారులు ప్రత్యేక దృష్టిపెట్టాలన్నారు. అదేవిధంగా గిరిజన సమీకృత అభివృద్ధి సంస్థ పరిధిలో ఉన్న సమస్యల పరిష్కారానికి అధికారులు కృషి చేయాలని చైర్మన్ విప్పర్తి వేణుగోపాలరావు అధికారులకు సూచించారు. జిల్లా పరిషత్తు సభ్యులుగా ఎన్నికై ఒక సంవత్సరం పూర్తి అయిన సందర్భంగా చైర్మన్ విప్పర్తి వేణుగోపాలరావు సభ్యులను శాలువ, జ్ఞాపిక, గుర్తింపు కార్డుతో ప్రత్యేకంగా సత్కరించారు. గౌరవ సభ్యులు అంతా చైర్మన్ దంపతులతో కేక్ కట్ చేయించి గజమాలతో సత్కరించారు.

వారాలను మొదట తయారు చేసిందెవరో తెలుసా?

"మందా మరేడ్య భూపుత్ర సూర్య శుక్ర బుధేందవః" అంటే అర్థం తెలుసా?

SUN'DAY, MO(O)N'DAY, TUESDAY, WEDNESDAY, THURSDAY, FRIDAY, SATUR(N)DAY

అంటే ఏమిటో తెలుసా? అసలు ఈ వారాలను మొదట తయారు చేసిందెవరో తెలుసా? వీటిని కాపీ కొట్టి, ఇవి మావే అని డబ్బా కొట్టుకుంటున్నది ఎవరో తెలుసా?

సూర్యహోర, చంద్రహోర, కుజహోర, బుధహోర, గురుహోర, శుక్రహోర, శనిహోర - అంటే తెలుసా? ఇవి సంస్కృత గ్రంథాలలో మన ఋషులు చేసిన వారాల విభాగమని తెలుసా?

ఇవి ఎంతో శాస్త్రీయమైనవి కాబట్టే, బ్రిటిష్ వాళ్లు వీటిని తమ క్యాలెండర్ లో పేర్లు మార్చి, వాటిని వారి విజ్ఞానంగానే ప్రపంచాన్ని నమ్మిస్తున్నారని తెలుసా? తెలియదా!?

సరే! ఇప్పుడైనా తెలుసుకుందాం! రండి!

ముందుగా ఈ వారాల పేర్లు సంస్కృతం నుండి గ్రీకుకు

అక్కడి నుంచి లాటిన్ దేశాలకు ప్రయాణం చేశాయి.

వారము అంటే 'సారి' అని అర్థము, 1వ సారి, 2వ సారి, అంటాము కదా

దాన్నే సంస్కృతంలో ప్రథమ వారము, ద్వితీయ వారము అని అంటారు!

కాస్త విపులంగా.... భూగోళము బొంగరం మాదిరి తన చుట్టూ తాను తిరుగుతూ, సూర్యుని చుట్టూ కూడా తిరుగుతోందని మన ఋషులు కనుగొన్నారు. భూగోళము తన చుట్టూ తాను ఒకసారి తిరగడాన్ని "ఒక వారం" అని పిలిచారు.

ఒకసారి అన్నా - ఒక వారం అన్నా ఒకటే.

ఆకాశంలో గ్రహాల వరస ఎలా ఉందో, సూర్య సిద్ధాంత గ్రంథంలో రికార్డు చేయబడి ఉంది.

మందా, మరేడ్య, భూపుత్ర, సూర్య, శుక్ర, బుధేందవః

అనగా పై నుండి క్రిందికి వరుసగా

శని, గురు, కుజ, రవి, శుక్ర, బుధ, చంద్ర గ్రహాలున్నాయి.

ఆకాశంలో గ్రహాలు ఈ వరసలో ఉంటే, వారాల్లో సూర్య, చంద్ర, కుజ, బుధ, గురు, శుక్ర, శని అనే వరసలో ఎందుకున్నాయి?

ఆ గ్రహాల వరసకి,ఈ వారాలకీ అసలు సంబంధం ఏమిటి?

దీంట్లో ఏం లాజిక్ ఉంది? ఇది కేవలం మూఢ విశ్వాసమా?

ఈ విషయాలు తెలియాలంటే, భారతీయ ఋషుల విజ్ఞానాన్ని లోతుగా పరిశీలించాలి.

భూమి తనచుట్టూ తాను తిరగడానికి 60 ఘడియలు పడుతుంది. ఈ 60 గడియలలో ఈ 7 గ్రహాల ప్రభావాలు ఎలా పడుతున్నాయో మన మహర్షులు గమనించారు.

ఆ ప్రభావాల ప్రకారం లెక్క వేసుకుంటూ వస్తే ఒక "అహః" ప్రమాణంలో 24 భాగాలు కనిపించాయి.

ఆ భాగాలను వారు "హోర" అన్నారు.

"అహః ప్రమాణం" అన్నా, "అహోరాత్ర ప్రమాణం" అన్నా ఒక్కటే. అహోరాత్ర అనే పదంలో మధ్య రెండక్షరాలు కలిపితే "హోర" అయింది.

దీన్నే సాంకేతిక పదంగా తీసుకొని రోజుకి 24 హోరలు అన్నారు. ఈ హోర పదాన్ని అవర్‌గా మార్చి పాశ్చాత్యులు 24 అవర్స్ అన్నారు.

హోర శబ్దానికి అవర్ శబ్దానికి ఉన్న భాషాశాస్త్రపరమైన సామ్యాన్ని(పోలిక) పరిశీలించినప్పుడు కూడా మనం ఆశ్చర్యపోక తప్పదు.

ఒక్కొక్క గ్రహాల ప్రభావం అదే వరుసలో భూమిమీద ప్రసరిస్తూ చక్రభ్రమణం చేస్తూ ఉంటుంది. ఈ భ్రమణంలో చిత్రమేమిటంటే, ఇవాళ ఆదివారం అయితే ఈరోజు మొదటి హోర, సూర్యహోర వస్తుంది.

ఇందాక చెప్పుకున్న "మందా మరేడ్య భూపుత్ర సూర్య శుక్ర బుధేందవః" అనే వరుసలో ఒక్కొక్క హోరనూ పంచుకుంటూ వస్తే మర్నాడు ఉదయానికి సరిగ్గా చంద్ర హోర ఉంటుంది.

కనుక ఆ రోజు చంద్రవారం లేక సోమవారం.

మళ్లీ వరుసగా హోరలు పంచుకుంటూ వెళితే ఆ మర్నాడు ఉదయానికి మంగళహోర వస్తుంది.

కనుక ఆ రోజు - మంగళవారం,

ఆ మరునాడు ఉదయానికి బుధహోర - బుధవారం

ఆ మరునాడు ఉదయానికి గురుహోర అది -గురువారం

ఆ మర్నాడు ఉదయానికి ఈ శుక్రహోర - శుక్రవారం

ఆ తరువాత ఉదయానికి శని హోర - అది శనివారం

ఇలా సూర్యోదయ సమయానికి ఉండే హోర మీద ఏ గ్రహం ప్రభావం ఉంటుందో ఆ గ్రహమే ఆ రోజుకు పేరు అవుతుంది.

అయితే ఈ విధానం వినడం కొత్త అయిన హేతువాద, నాస్తిక, పచ్చ బాబులకు...

మొదటి రోజు సూర్యోదయ సమయానికి సూర్యహోర అవుతుందనుకుంటే కదా ఈ లెక్కలన్నీ ఇలా వచ్చేది!

అసలు అలా ఎందుకు అనుకోవాలి అనే ప్రశ్న సహజం.

వస్తున్నా... అక్కడికే వస్తున్నా...

ఎందుకనుకోవాలంటే - సూర్యుడి (ఆనాటి నిరక్షరాస్యునికి కూడా విపులంగా అర్థం కావడం కోసం మన ఋషులు సూర్యున్ని గ్రహం గా తీసుకున్నారని గమనించాలి) ఆధిపత్యంలో సూర్యుడి ప్రభావం పరిపూర్ణంగా ఉన్న ఘడియలో సృష్టి ప్రారంభం జరిగిందని మన పురాణాలు నిర్ణయించాయి. దీన్నే మరోరకంగా చెప్పుకుంటే సృష్టి ప్రారంభంలో ఏ గ్రహం ప్రభావం అమలులో ఉందో ఆగ్రహం పేరే ఆదిత్యుడు అంటే మొదటివాడు, అదే మొదటిరోజు.

అందువల్ల ఆ రోజు ఆదివారం అవుతుంది, ఆదివారం అన్నా, ఆదిత్యవారం అన్నా ఒకటే. అక్కడినుంచి ఒక హోరకు ఒక గ్రహంగా ఇప్పుడు చెప్పుకున్న

"మందా మరేడ్య భూపుత్ర సూర్య శుక్ర బుధేందవః"

అనే వరుసలో గ్రహాలను పంచుకుంటూ వస్తే, మర్నాడు సూర్యోదయానికి మొదటి గ్రహం నుంచి నాలుగో గ్రహం యొక్క హోర వస్తుంది. ఈ లెక్క ప్రతిరోజు ఇలాగే సాగుతుంది.

ఈ లెక్క ప్రకారం, హోరాధిపతుల వరస

ఆదిత్య, చంద్ర, కుజ, బుధ, గురు, శుక్ర, శని ఈ విధంగా వస్తుంది. అందుకే వారాల పేర్లు ఈ వరసలోనే వచ్చాయి. ఈ విధంగా ఆకాశంలో ఉండే గ్రహాల వరస వేరుగా, వారాల వరస వేరుగా అయింది. ఈ సత్యాన్ని అన్ని దేశాల్లో ఇలాగే పాటిస్తున్నా, ఇవాల్టి వైజ్ఞానిక లోకానికి కూడా " ఫలానా ఈ వారానికి ఈ పేరే ఎందుకు రావాలి?" అనే విషయం తెలియదు.

అది భారతీయులైన మహర్షులకే తెలిసిన సత్యం! కాబట్టి హేతువాదులని చెప్పుకునే కుహనా మేధావులారా! అన్యమత సంస్కృతులను మూఢాచారాలని నమ్మే కమ్మే వారాల పేర్లు ఇతరమత గ్రంథాల్లో ఇమడవు కదా! మరి ఆ మాక్స్ ముల్లరూ, విలియం జోన్సూ, రిస్లే బాస్టెడూ ఎందుకు వీటిని తీసెయ్యలేకపోయారూ? పేర్లు మార్చి, కాపీ కొట్టి ఇవి మావేనని ఎందుకు జబ్బలు చరుచుకుంటున్నారు

ఆ ఎందుకంటే ఇవి బైబిల్ చట్రంలో ఇమడలేదు, తీసెయ్యడానికి కుదరలేద!

అదీ...భారతీయ ఋషుల గొప్పదనం!

నేటికైనా తెలుసుకోండి.. తెలియకపోయినా పాటించండి! సనాతన ధర్మ సంస్కృతిలో ప్రతీదీ మనిషికి పనికొచ్చే సైన్సే తప్ప వేరే కాదు...

పంచాంగం

ఆదివారం 25-9-2022
శుభకృత్ నామ సంవత్సరము
దక్షిణాయణం వర్ష రుతువు
భాద్రపద మాసం

తిథి : బ. అమావాస్య రా. 03.20
నక్షత్రం : ఉత్తర పూర్తి
వర్జ్యం : మ. 12.33 ల 02.12 వ

సమస్యలతో సతమతమవడం కంటే సాధకుల సహాయం కోరుట మేలు.

బ్రహ్మశ్రీ హనుమద్దాస్ స్వామీజీ గారు ప్రస్తుతం చెన్నై నగరంలో ఉన్నారు.

సెల్ : 9440537607

త్రాగునీరు, రహదారి నిర్మాణ పనులను ప్రారంభించిన ప్రజాప్రతినిధులు

పాడేరు. చింతపల్లి. విశాఖసమాచారామ్- సెప్టెంబర్ :- గొందిపాకలు పంచాయతీ లో త్రాగునీరు, రహదారి నిర్మాణ పనులను శనివారం లాంఛనంగా ప్రారంభించారు. స్థానిక సర్పంచ్ సాగిన వరలక్ష్మి ఎంపీటీసీ సభ్యుడు టీ మోహనరావు లు ముఖ్య అతిథులుగా విచ్చేసి ఈ పనులను ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పంచాయితీలోని ప్రజల సౌకర్యార్థం త్రాగునీటి సౌకర్య కల్పనకు శ్రీకారం చుట్టడం జరిగిందన్నారు. ఇందులో భాగంగా బోరు వేయించడం జరుగుతుందన్నారు. అదే క్రమంలో పంచాయతీ కేంద్రం నుండి వెనము గ్రామం వరకు గ్రావెల్ రహదారి పనులను వేగవంతంగా పూర్తి చేయాలని గుత్తేదారునికి సూచించడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమాలలో పంచాయతీ వార్డు సభ్యులు పావని, ఎస్ సోమరాజు, పంచాయతీ కార్యదర్శి పూర్ణచంద్రరావు, వీఆర్వో కృష్ణారావు, సచివాలయ సిబ్బంది, వాలంటీర్లు, గ్రామస్తులు హాజరయ్యారు.

ఎలక్ట్రానిక్ ఓటింగ్ మిషన్ల భద్రతకు పటిష్ట చర్యలు తీసుకోవాలి

కాకినాడ, (విశాఖ సమాచారమ్): ఎలక్ట్రానిక్ ఓటింగ్ మెషీన్ల (ఈవీఎం) భద్రతకు పటిష్ట చర్యలు తీసుకోవాలని కాకినాడ జిల్లా కలెక్టర్ డా. కృతికా శుక్లా ఎన్నికలు, రెవెన్యూ తదితర శాఖల అధికారులను ఆదేశించారు. శనివారం సాయంత్రం కాకినాడ కలెక్టరేట్ వద్ద ఉన్న ఈవీఎం, వీవీప్యాట్ గోదామును కలెక్టరు కృతికా శుక్లా..రెవెన్యూ, ఎన్నికలు, పోలీసు, అగ్నిమాపక, వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులతో కలిసి పరిశీలించారు. ఈవీఎం, వీవీప్యాట్ రక్షణ, భద్రతకు సంబంధించి చేపడుతున్న ఏర్పాట్లను పరిశీలించి, అధికారులను వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ కృతికా శుక్లా మాట్లాడుతూ భారత ఎన్నికల సంఘం మార్గనిర్దేశాల మేరకు ఎప్పటికప్పుడు ఈవీఎం, వీవీ ప్యాట్ గోదామును క్షుణ్ణంగా తనిఖీ చేసి, సమగ్ర నివేదికను పంపిస్తున్నట్లు వెల్లడించారు. అదేవిధంగా ప్రతి మూడు నెలకు ఒకసారి జిల్లాలో గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల ప్రతినిధుల సమక్షంలో ఈవీఎం గోదామును క్షుణ్ణంగా పరిశీలించడం జరుగుతుందని కలెక్టర్ వివరించారు. కార్యక్రమంలో కాకినాడ ఆర్‌డీవో బీవీ రమణ, రాజకీయ పార్టీల ప్రతినిధులు జి.సాయిబాబు (టీడీపీ), ఆర్.వెంకటేశ్వరరావు(వైసీపీ), సుబ్బారావు అప్పారావు (బీఎస్‌పీ), సీహెచ్ రమేష్ బాబు (భాజపా), టి.మధు (సీపీఎం), జిల్లా అగ్నిమాపక అధికారి ఎన్.సురేంద్ర ఆనంద్, కాకినాడ పట్టణ తహసీల్దార్ వైహెచ్ఎస్ సతీష్, కలెక్టరేట్ ఎన్నికల డిప్యూటీ తహసీల్దార్ ఎం.జగన్నాథం తదితరులు పాల్గొన్నారు.

విశాఖ సమాచారమ్

ఆదివారం 25-9-2022

శాంతాన్ని మించిన సుగుణం లేదు

మనం అనుకున్నట్లుగా లోకం నడవదు. దానితీరు వేరు. మన ఆలోచనలతో అందరూ ఏకీభవించకపోవచ్చు. ఓర్పు లేనివారికి, ఈర్ష్యాసూయలు గలవారికి మనసు వెంటనే చీకాకు పడుతుంది. అది కోపం రూపంలో వ్యక్తమవుతుంది. కోపావేశం ఆలోచనాశక్తిని క్షీణింపజేస్తుంది. నోటివెంట పరుషపదాలు వెలువడతాయి. చినికి చినికి గాలివాన అయినట్లు- అది తగాదాలకు తుదకు తన్నులాటకు దారితీస్తుంది.

క్రమ మంచిదా, లేక బలప్రయోగం మంచిదా? అని బలిచక్రవర్తి తన తాత అయిన ప్రహ్లాదుణ్ణి ప్రశ్నించాడు. సదా ప్రతాపం ప్రదర్శించడం గాని, లేక ఎల్లప్పుడూ ఓర్పుతో ఉండటం అనేది గాని మంచిది కాదు. శాంతి శాంతి అంటూ జనం చేస్తూ కూర్చునేవాళ్ళు తుదకు అందరికీ లోకువైపోతారు. ఆ పరిస్థితిలో కొందరికి మరణమే మేలనిపించవచ్చు.' అని ప్రహ్లాదుడు పలికాడు. బలం ఉంది కదా అని ప్రతాపం ఎక్కువగా ప్రదర్శిస్తే ప్రాణాపాయం సంభవించవచ్చు. సమయానుకూలంగా మనసులోని మృదుత్వాన్ని, కాఠిన్యాన్ని కూడా ప్రదర్శించడం నేర్చుకుంటే ఇహ పరాల్లో సుఖం పొందుతారు!

అని వనపర్వం చెబుతోంది.

మనకు ఎవరైనా ఉపకారం చేసి ఉంటే, ఇప్పుడు వారు మన విషయంలో అపరాధం. చేసినా వారిని క్షమించాలి. తక్కువ జ్ఞానం ఉన్నవాళ్ళు మనకు అపకారం చేసినా పట్టించుకోకూడదు. అయితే, కపటబుద్ధితో అపకారం తలపెట్టి, తరవాత 'నాకు తెలియక చేశాను' అనేవాళ్లను విడిచిపెట్టకూడదు. ఒకే తప్పు రెండో పర్యాయం చేస్తే కఠినంగా శిక్షించాలని ప్రహ్లాదుడి ఉపదేశం.

ద్రౌపది తనకు కౌరవులు చేసిన అవమానానికి మండిపడింది. ఆ మంట శాంతివచనాలతో చల్లారేది కాదు. ధర్మరాజు ఆమె కోపాన్ని పోగొట్టడానికి ప్రయత్నించాడు. 'ద్రౌపదీ! కోపం విచక్షణాజ్ఞానాన్ని నాశనం చేస్తుంది. కోపిష్టులకు 'ఇలా అనవచ్చు. ఇలా అనకూడదు' అనే తేడా ఉండదు. కాబట్టి ఓర్పు పుణ్యహేతువు అని గ్రహించు!'' అన్నాడు..

వ్యాసుడు, భీష్ముడు, శ్రీకృష్ణుడు, ద్రోణాచార్యుడు, కృపాచార్యుడు, విదురుడు, సంజయుడు మొదలైన పెద్దలందరూ శాంతినే కోరతారు. పెద్దల మాటను పెడచెవిన పెట్టేవారికి శాంతివచనాలు ఎక్కవుగదా! రాజ్యాధికారానికి అర్హత లేకపోయినా సింహాసనం కోరిన సుయోధనుడికి ఓర్పు తక్కువ, అర్హతగల ధర్మరాజుకు ఓర్పు అధికం!

ద్రౌపది తాను పొందిన అవమానాల వల్ల పట్టరాని కోపంతో బుసలు కొడుతున్నది. "జీవులకు కష్టసుఖాలు బ్రహ్మదేవుడి వల్లనే కలుగుతున్నాయి. పెద్దలు మాటిమాటికీ ధర్మో రక్షతి రక్షితః (ధర్మాన్ని మనం రక్షిస్తే, ధర్మం మనల్ని రక్షిస్తుంది) అంటూ ఉంటారు గదా! మరి ఆ ధర్మం మిమ్మల్ని రక్షించిందా? మంచివాళ్లు కూడు లేక అల్లాడుతూ ఉంటే, దుర్మార్గులు సుఖంగా ఉంటున్నారు. ఆ దుర్మార్గుడైన దుర్యోధనుడు సంపదతో విలాసంగా జీవిస్తున్నాడు. అలాంటి పాపికి సంపద లభించడానికి కారణం ఏమిటి?" అని ధర్మరాజును నిలదీసింది. ధర్మరాజు సమాధానం వినండి.

పాంచాలీ! ధర్మ వ్యతిరేక బుద్ధి పదిలిపెట్టు. ధర్మానికి అధర్మానికి తగిన ఫలితం ఉంటుంది. ధర్మదృష్టి లేని వాళ్లు పశువుల్లా జీవిస్తారు. ఈశ్వరుడిని, బ్రహ్మాను నిందించకూడదు అన్నాడు.

కావున మనిషి దేవతల్లాగానే అమరత్వాన్ని పొందుతాడు... శాంతాన్ని మించిన సుగుణం లేదుగాక లేదు.

బీసీలకు అన్యాయం చేస్తున్న ముఖ్యమంత్రి జగన్

అనకాపల్లి, (విశాఖ సమాచారమ్): ముఖ్యమంత్రిజగన్ మోహన్ రెడ్డి అధికారం అహంకార మదంతో వ్యవహరిస్తున్నారని బీసీలు అంటే బ్యాక్ బోన్ క్లాస్ కాదు రాష్ట్రానికి బ్యాక్ బోన్ అన్న జగన్ నేడు నయవంచన మాటలు మాట్లాడుతున్నారని మాజీ శాసన మండల సభ్యులు అనకాపల్లి జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు బుద్ధ నాగ జగదీశ్వరరావు జగన పై విరుచుకుపడ్డారు. శనివారం ఇక్కడ విలేకరుల సమావేశంలో మాట్లాడారు. మంత్రి వర్గంలో బీసీలకు అధిక ప్రాధాన్యత ఇచ్చామని చెప్పుకుంటున్న జగన్ఎంతమందికి ఇచ్చారు. అధికార పదవులు కార్పొరేషన్ పదవులు, నలభాదారు పదవులు 730 మంది రెడ్డ సామాజిక వర్గానికి ఇచ్చి అక్కడక్కడ అర కొరగా బీసీలకు పదవులు ఇచ్చారు.ఇదేనా బీసీ లకు అధికారం కల్పించడమంటే, న్యాయం చేయడం అంటే అని జగదీష్ నిలదీశారు. సీఎం రాష్ట్రాన్ని నాలుగు ముక్కలు చేసి నాలుగు ప్రాంతాలను నలుగురు రెడ్డకు అప్పచెప్పారు. ఉత్తరాంధ్ర జిల్లాలకు ఒక రెడ్డిని తూర్పు పశ్చిమగోదావరి జిల్లాలకు మిధున రెడ్డిని కాదని ఏమైనా చేయగలరా జగన్ రెడ్డి మీరు మాటలకు తప్ప చేతలకు పనికిరారు. రాష్ట్రంలో బీసీలకు చంద్రబాబు నాయుడు 34 శాతం రిజర్వేషన్ కల్పించారు. ఉద్యోగ ఉపాధి అవకాశాలు కల్పించారు. కల్పించిన చంద్రబాబు గొప్పవారా లేక రిజర్వేషన్లు 10% తగ్గించి 6,800 రాజకీయ పదవులను బీసీలకు దూరం చేసిన జగన్ రెడ్డి గొప్పవారా? చంద్రబాబు నాయుడు గారు 16 లక్షల 40 వేల మందికి ఫీజు రియంబర్స్మెంట్ సౌకర్యం కల్పించారు. వైసిపి ప్రభుత్వంలో ఎంతమందికి ఫీజు రీయింబర్స్మెంట్ సౌకర్యం కల్పించారు. సుమారు పది లక్షల మందికి కల్పించి 6 లక్షల 40 వేల మందికి ఫీజు రియంబర్స్మెంట్ ఎగ్గొట్టారు. బీసీల అభ్యున్నత కోసం వాళ్ల చదువుల కోసం ఉపాధి ఉద్యోగాల కోసం పొరాడిన వ్యక్తి చంద్రబాబు. దీన్ని రాష్ట్రంలో ఉన్న బీసీలు దళితులు గమనించాలి. తెలుగుదేశం ప్రభుత్వం అధికారంలో ఉన్నప్పుడు కాపు భవనానికి 20 కోట్లు పెడితే వైసీపీ ప్రభుత్వం పైసా కూడా ఖర్చు పెట్టలేదని జగదీష్ అన్నారు. ఈరోజు ఉదయం పార్లమెంటు కమిటీ కార్యాలయంలో జరిగిన విలేకరుల సమావేశంలో బీసీ సెల్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి భీమరశెట్టి శ్రీనివాసరావు బీసీ సెల్ పార్లమెంట్ అధికార ప్రతినిధులు మల్ల లోవ కృష్ణ విల్లూరి రమణబాబు అండిబోయిన శేషతదితరులు పాల్గొన్నారు.

ఈ-పంట నమోదు వారం రోజులలో పూర్తవ్వాలి

అనకాపల్లి, (విశాఖ సమాచారమ్): జిల్లాలో ఈ-పంట, పీఎం కిసాన్ నమోదు వారం రోజుల్లోగా పూర్తిచేయాలని జిల్లా కలెక్టర్ రవి పట్టన్ శెట్టి అధికారులను ఆదేశించారు. శుక్రవారం కలెక్టర్ కార్యాలయ సమావేశ మందిరంలో నర్వహించిన వ్యవసాయ సలహా మండలి సమావేశంలో ఆయన మాట్లాడుతూ పంట కొనుగోలు సమయాన్ని మే నెలాఖరు వరకు పొడిగించేందుకు ప్రతిపాదనలు తయారు చేసినట్లు తెలిపారు. బ్యాంకు కరస్పాండెంట్ ల పేర్లు, ఫోన్ నెంబర్లు రైతు భరోసా కేంద్రాల్లో ప్రదర్శించాలని లీడ్ బ్యాంక్ మేనేజర్ ను ఆదేశించారు. తీర ప్రాంత మెరువులలో సముద్ర జలాలు కలసి ఉన్నది లేనిది పరీక్ష చేసి తెలియజేయాలన్నారు. వ్యవసాయ కాలువల్లో మైనర్ మరమ్మతు ఉన్నట్లైతే వెంటనే కలెక్టర్ దృష్టికి తీసుకురావాలని నీటిపారుదల శాఖ అధికారిని ఆదేశించారు.

వ్యవసాయ సహకార మండలి చైర్మన్ చిక్కాల రామారావు మాట్లాడుతూ జిల్లాలో ఎక్కువగా చిన్నకారు రైతులే ఉన్నారని, ప్రభుత్వం కల్పిస్తున్న రాయితీల పై అధికారులు వారికి మరింత అవగాహన కల్పించవలసిందిగా కోరారు. జిల్లా వ్యవసాయ అధికారి జి లీలావతి మాట్లాడుతూ గత సమావేశంలో చర్చించిన అంశాల పై శాఖల నుండి తీసుకోవడం జరిగిందని చెప్పారు. వ్యవసాయ యాంత్రీకరణ లో వ్యక్తిగత వ్యవసాయ పనిముట్లు ఇవ్వడంపై ప్రభుత్వానికి సిఫార్సు చేస్తున్నట్లు తెలిపారు. అనంతరం సభ్యులు అడిగిన ప్రశ్నలకు అధికారులు సమాధానం స్పందించారు. మామిడి పంటలో నల్ల మచ్చల నివారణకు ప్రత్యేక శిక్షణలు ఇచ్చి తగు సూచనలు చేశామని జిల్లా ఉద్యాన శాఖ అధికారి చెప్పారు. అన్ని రైతు భరోసా కేంద్రాల్లో లిక్విడ్ నైట్రోజన్ యాంటీబయాటిక్స్ అందుబాటులో ఉన్నాయని పశుసంవర్ధక శాఖ అధికారి తెలిపారు. సోలార్ పంపులు అవసరమైన వారు 1912 నెంబర్ కి కాల్ చేయవలసిందిగా విద్యుత్తు శాఖ అధికారి తెలియజేశారు.

శరన్నవరాత్రి ఉత్సవాల సందర్భంగా భారీ ఏర్పాట్లు



అనకాపల్లి, (విశాఖ సమాచారమ్): పట్టణంలోని గవరపాలెంశతకం పట్టు లో వెంచేసి ఉన్న శ్రీ కనకదుర్గ అమ్మవారి ఆలయం లో ఈనెల 26వ తేదీ నుండి దశమి ఉత్సవాలు వరకు నిర్వహించనున్నశరన్నవరాత్రుల సందర్భంగా ఆలయం వద్ద భక్తుల సౌకర్యం కోసం ఆలయ కమిటీభార్ ఏర్పాట్లు చేస్తోంది. ఇప్పటికే ఆలయం వద్ద చలువ పందిర్లు ఏర్పాటు చేశారు. ఆలయాన్ని విద్యుత్ దీప కాంతులతో అలంకరించారు. దాంతోపాటు ఆలయాన్ని వచ్చే రోజుల భారీ విద్యుత్ కటౌట్ల అలంకరణ ఇప్పటికే పూర్తిచేశారు. ఆలయ ఉత్సవ కమిటీ చైర్మన్ కరీ నన్యాసినాయుడు మాట్లాడుతూకనకదుర్గమ్మ అమ్మవారి ఆలయాన్ని అందంగా ముస్తాబు చేస్తున్నామని, అమ్మవారిని దర్శించుకునేందుకు వచ్చిన భక్తులకు ఎటువంటి ఆటంకాలు కలగకుండా పగర్బందీగా క్యూలైన్లు ఏర్పాటు చేస్తున్నామన్నారు . 9 రోజులు అమ్మవారు వివిధ అలంకరణలలో భక్తులకు శరన్నవరాత్రి ఉత్సవాల సందర్భంగా గవరపాలెం పరమేశ్వరి పార్కు వద్దనున్న నల్ల జగన్నాథం కళ్యాణ మండపంలో ఈ నెల 26 నుండి ఐదు రోజులపాటు ఉభయ తెలుగు రాష్ట్రాల ఆహ్వానకు నాటిక పాటీలను కూడా నిర్వహిస్తున్నామని , విజయదశమి పర్వదినాన గవరపాలెం లో సాంస్కృతిక కార్యక్రమాలతో పాటు కనకదుర్గ అమ్మవారి ఊరేగింపు కార్యక్రమం దేశంలో పేరుగాంచిన వివిధ రాష్ట్రాల సాంప్రదాయ సాంస్కృతిక జానపద కళారూపాలు పాల్గొంటాయని ఆయన తెలిపారు. ప్రతి సంవత్సరం కార్యక్రమాలను విజయవంతం చేస్తున్నట్లే పట్టణ ప్రజలు ఈ కార్యక్రమాలను విజయవంతం చేయాలని చైర్మన్ సన్యాసినాయుడు, ఆలయ వ్యవస్థాపకులు పి వి రమణ. ఆలయ నిర్వాహకులు కాండ్రేగుల నాయుడుకోరారు.

యువతను సేవలో భాగం చేయాలి

విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్): జాతీయ సేవా పథకం దినోత్సవాన్ని ఆంధ్రవిశ్వవిద్యాలయంలో ఘనంగా నిర్వహించారు. శనివారం ఉదయం ఏయూ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ న్యాయ కళాశాల వద్ద ఎన్ఎస్ఎస్ జెండాను ప్రిన్సిపాల్ ఆచార్య వి.విజయలక్ష్మి ఎగురవేసారు. అనంతరం విద్యార్థుల నుంచి గౌరవ వందనం స్వీకరించారు. అనంతరం విద్యార్థులు సేకరించిన బట్టలను నగరంలోని వివిధ అనాథ ఆశ్రమాలను పితరణ చేశారు. ఈ సందర్భంగా ఆచార్య విజయలక్ష్మి మాట్లాడుతూ యువతను భాగస్వాములను చేస్తూ కార్యక్రమాలను చేపట్టాలన్నారు. సేవ చేయాలని ఆలోచన యువతలో కలిగించడం ఎంతో ప్రధానమన్నారు. ప్రజలకు, సమాజానికి ఉపయుక్తంగా ఇటువంటి కార్యక్రమాలను చేపట్టడం మంచి పరిణామమన్నారు. అనంతరం విద్యార్థులకు రక్త పరీక్షలు నిర్వహించి, బ్లడ్ గ్రూప్ తెలియ జేశారు.

ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం అధికారి డాక్టర్ పల్లవి మాట్లాడుతూ ఆకస్మిక సమయాలలో రక్తదానం చేయడానికి యువత ముందుకు రావాలన్నారు. తమ రక్తగ్రూప్ తెలుసుకుని అవసరమైన సమయంలో రక్తదాతలుగా నిలవాలన్నారు.

కార్యక్రమంలో ఆచార్య ఎస్.నుమిత్ర, డాక్టర్ సీతామాణిక్యం, సిడిసి డీన్ ఆచార్య ఎస్.సత్యనారాయణ, ఆచార్య ఎస్.ఏ.డి పాల్ తదితరులు పాల్గొన్నారు.

సిబ్బందికి యూనిఫారంలు పంపిణీ చేసిన చైర్ పర్సన్ యశోద

అనకాపల్లి, (విశాఖ సమాచారమ్): వ్యవసాయ మార్కెట్ కమిటీ అనకాపల్లి బదవ కార్యవర్గ సమావేశం ఎన్టీఆర్ మార్కెట్ యార్డ్ లోనున్న కార్యాలయంలో శనివారం జరిగింది. కమిటీ చైర్ పర్సన్ పలకా యశోదరవి కార్యక్రమంలో యార్డ్ అసిస్టెంట్లు, అటెండర్లు, వాచ్ మేలు కాకి యూనిపారం రెండు జతలు అందజేశారు. మార్కెట్ యార్డ్ లో పనిచేస్తున్న హమాలీలు, కొలగర్లకు, రెండు జతల యూనిపారం పంపిణీ చేసేందుకు అదనపు బడ్జెట్ మంజూరు కొరకు కమిషనర్ వ్యవసాయ మార్కెట్ అధికారులకు ప్రతిపాదన చేయడం జరిగిందని అమె తెలియ జేశారు. మార్కెట్ యార్డ్ కమిటీ అనకాపల్లి బదవ కార్యవర్గ సమావేశం ఎన్టీఆర్ మార్కెట్ యార్డ్ లోనున్న కార్యాలయంలో శనివారం జరిగింది. కమిటీ చైర్ పర్సన్ పలకా యశోదరవి కార్యక్రమంలో యార్డ్ అసిస్టెంట్లు, అటెండర్లు, వాచ్ మేలు కాకి యూనిపారం రెండు జతలు అందజేశారు. మార్కెట్ యార్డ్ లో పనిచేస్తున్న హమాలీలు, కొలగర్లకు, రెండు జతల యూనిపారం పంపిణీ చేసేందుకు అదనపు బడ్జెట్ మంజూరు కొరకు కమిషనర్ వ్యవసాయ మార్కెట్ అధికారులకు ప్రతిపాదన చేయడం జరిగిందని అమె తెలియ జేశారు. మార్కెట్ యార్డ్ అభివృద్ధి కొరకు, కమర్షియల్ కాంప్లెక్స్ 58 షాపుల మెయింటెనెన్స్, బెల్లం ఆక్షన్ షెల్ట్ ఫారంల మెయింటెనెన్స్, ఎగుమతి షాపుల మెయింటెనెన్స్, నిర్మాణ పనులు చేయుటకు గాను తగు అంచనాల బడ్జెట్ ప్రతిపాదనలు కమిషనర్ వ్యవసాయ మార్కెటింగ్ శాఖ గుంటూరు పంపించడం జరిగిందని అమె తెలియజేశారు. మార్కెట్ కమిటీ చైర్మన్ పలక రవి అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో. యార్డ్ కార్యదర్శి డి శకుంతల,ఉపాధ్యక్షులు కరక సోమినాయుడు, సభ్యులు నిట పల్లి లక్ష్మి, మర్రిపల్లి శోభ, బొల్లి శ్యామల, ఈగల నూక రత్నం, దాడిబంసి ,లక్ష్మి , బొడ్డ అచ్చి రాజు, పీట అప్పలరాజు, తెరపల్లి నాగ సంతోష్ కుమార్, దాడి కుమార్ రాధాకృష్ణ, బమ్మి మోదినాయుడు, విజయ్ కుమారి, గుండా రమేష్ గుప్తా, గొంతిన శివ, వర్తకులు, కొలగర్లుహమాలీలు, తదితరులు పాల్గొన్నారు

తెలుగుదేశం బూత్ కమిటీ సభ్యుల సమావేశం

అనకాపల్లి, (విశాఖ సమాచారమ్): 84వ వార్డు తెలుగుదేశం పార్టీ బూత్ కమిటీ కన్వినర్లతో రాష్ట్ర సాధికారిక BC సెల్ ఉపాధ్యక్షులు మాదంశెట్టి సీబాబు అధ్యక్షతన శనివారం సమావేశం జరిగింది .ఈ సమావేశంలో ఆయన మాట్లాడుతూ 84వ వార్డుకి మొత్తం 17 బూతు కమిటీలు ఉన్నాయని బూత్ కమిటీ కన్వీనర్ ఆ బూత్ పరిధిలో వోటర్ లిస్టు పూర్తిగా అవగాహన చేసుకుని ప్రతి ఓటర్ను వెరిఫికేషన్ చేయాలని చెర్పులు మార్పులు కొత్త ఓట్ల జాబితాను గుర్తించి తద్వారా సంబంధం అధికారులకు తెలియజేయాలని కోరారు .ఈ సమావేశంలో సాలాపు మోహన్ కుప్పిలి జగన్మోహనావు బోయన మురళి సిరనపల్లి నన్యాసిరావు కసిరెడ్డి సత్యనారాయణ దానబోయిన సీలకంఠరావు సూరారపు గిరి తలారి లక్ష్మిప్రసాద్ నమ్మి రామారావు కాండ్రేగుల జగదీష్ సిరసపల్లి సత్తిబాబు వానపల్లి బాబురావు చూసుకుంటా రమణ కసిరెడ్డి వినోద్ కుమార్ శ్రీకాకుళం గణపతి బత్తుల నన్యాసిరావు గ్రంధి వినయ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

నవదుర్గల ఊరేగింపును ప్రారంభించిన రత్నాకర్

అనకాపల్లి, (విశాఖ సమాచారమ్): అనకాపల్లినిదానం దొడ్డి లో వెలసిన శ్రీ కామాక్షి దేవి ఆలయంలో ప్రతిష్టించే నవదుర్గాదేవిల ప్రతిమలను వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అనకాపల్లి పార్లమెంటరీ పరిశీలకులు ఆవిష్కరించారు. ఈ విగ్రహాలను గంగలకుర్తి జగన్నాధ రావు, భాగ్యలక్ష్మి దంపతులు కామాక్షి ఆలయానికి అందజేస్తున్న సందర్భంగా రత్నాకర్ విగ్రహాలను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా రత్నాకర్ అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించి అమ్మవారి నవదుర్గల ప్రతిమల ఊరేగింపును ప్రారంభించారు . స్థానిక కస్పా వీధి నుండి నిదానం దొడ్డి కామాక్ష్మమ్మ ఆలయం వరకు ఊరేగింపు అట్టహాసంగా నిర్వహించారు.ఈ కార్యక్రమంలో 81వ కార్పొరేటర్ పీలా లక్ష్మి రాజన్న రాంబాబు, విశ్వబ్రాహ్మణ కార్పొరేషన్ రాష్ట్ర డైరెక్టర్ కోటిపల్లి శ్రీదేవి జేజి బాబు, ఏస్ నాగు, తమ్ముకు రవి , కోటిపల్లి శ్రీను, పెన్మాడ పెదబాబు, దొసూరి చంద్రశేఖర్, బిసెట్టి వర కుమార్, అమ్మోజి శ్రీను, అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

దసరా నవరాత్రి ఉత్సవాల గోడపత్రికలను ఆవిష్కరించిన మంత్రి అమర్నాథ్

అనకాపల్లి, (విశాఖ సమాచారమ్): ఉత్తరాంధ్ర ప్రజల ఇలవేల్పు అయినా అనకాపల్లి శ్రీ నూకంబిక అమ్మవారి ఆలయంలో దసరా నవరాత్రి ఉత్సవాల గోడ పత్రికలను రాష్ట్ర పరిశ్రమల శాఖ మంత్రి గుడివాడ అమర్నాథ్ శనివారం ఆవిష్కరించారు. కార్యక్రమంలో ఆలయ కార్యనిర్వహణ అధికారి బుద్ద లక్ష్మి నగేష్, ఆలయ అర్చకులు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

రామ తులసి, కృష్ణ తులసి..

రామ తులసి, కృష్ణ తులసిలు రెండు ఉన్నాయి. ఇందులో తులసి ఆకులు తియ్యగా ఉంటాయి. ఇది ముదురు రంగులో ఉంటుంది. ముదురు ఆకుపచ్చ, ఊదా రంగు ఆకులతో, ఊదా కాండం కలిగి ఉంటుంది. ఇందులోని ఔషధ గుణాలు అన్నీ ఇన్ని కావు. ఇతర తులసిలతో పోలిస్తే ఈ ఆకుల్లో చేదు తక్కువగా ఉంటుంది.

తులసి రకాలు.. రామ తులసి, కృష్ణ తులసి.. రెండు రకాలు కూడా అనేక ఆరోగ్య ప్రయోజనాలను అందిస్తాయని నిపుణులు చెబుతున్నారు. జ్వరం, చర్మ వ్యాధి, జీర్ణ క్రియ, జీవక్రియ, రోగనిరోధక శక్తికి రెండూ కూడా సాయపడతాయి. ఇది ఒత్తిడి సమస్యలని కూడా తగ్గిస్తాయి. తులసి నీరు తాగడం వల్ల శరీరంలో కొవ్వు తగ్గుతుందని అధ్యయనాలు చెబుతున్నాయి. నోటి దుర్వాసన ఉన్నవారికి తులసి చక్కని ఔషధం. దగ్గు, జలుబులో బాధపడే వారు క్రమం తప్పకుండా దీనిని తీసుకోవడం వల్ల ఆ సమస్యని దూరం చేసుకోవచ్చని చెబుతున్నారు.

ఉదయాన్నే తులసి తింటే.. రోజు ఉదయం పరగడపున రెండు, మూడు తులసి ఆకులు తింటే ఎన్నో సమస్యలు దూరమవుతాయి. మానవులకి ప్రకృతి ఇచ్చిన వరం ఈ తులసి. రామ తులసి తినడం వల్ల జీర్ణ సమస్యలు దూరమవుతాయి. కృష్ణ తులసి తినడం వల్ల శ్వాస కోశ సమస్యలు, చర్మ వ్యాధులు ఇతర సమస్యలు దూరమవుతాయి. రెండూ కూడా అనేక లక్షణాలను కలిగి మానవ జాతికి సహజ వైద్యం చేసేవిగా ఉంటాయి.

రామ తులసితో లాభాలు.. రామతులసి తీసుకోవడం వల్ల ఇమ్యూనిటీ పెరుగుతుంది. దీనిని తీసుకోవడం వల్ల అనేక సమస్యలు తగ్గుతాయి. ఒత్తిడి, అధిక రక్తపోటు, క్యాన్సర్ నిరోధక గుణాలను కలిగి మంచి ఆరోగ్యం, జీర్ణక్రియను ప్రోత్సహిస్తుందని ఆయన చెప్పారు. పీటిని తినడం వల్ల చాలా లాభాలు ఉంటాయి. కచ్చితంగా రెగ్యులర్‌గా తీసుకోవడం చాలా మంచిని అయితే ఉదయాన్నే తీసుకోవడం మంచిది.

కృష్ణ తులసితో లాభాలు: మరోవైపు, జలుబు, దగ్గు సమస్యలతో బాధపడే పిల్లలకు కృష్ణ తులసిని తినిపించడం చాలా మంచిది. దీని వల్ల జ్వరం కూడా తగ్గుతుంది. ఇందులోని యాంటీ ఆక్సిడెంట్ లక్షణాలు గుండె ఆరోగ్యానికి, షుగర్ సేషెంట్స్‌కి కూడా మేలు చేస్తాయి. చర్మాన్ని ప్రకాశవంతంగా మెరిసేలా చేసి, జుట్టుని పొడవుగా, మందంగా చేస్తుంది. కాబట్టి దీనిని తీసుకోవడం వల్ల అలాంటి సైడ్ ఎఫెక్ట్ ఉండవు.

ఎలా తీసుకోవాలంటే.. రోజూ ఉదయాన్నే తులసి ఆకులని ఖాళీ కడుపుతో తీసుకోవడం చాలా మంచిది. అదే విధంగా ఈ ఆకులతో టీ చేసుకోవడం కూడా మంచి పద్ధతే. రక్త శుద్ధికరణకు ఇది చాలా మంచిది. అయితే ఈ ఆకులను నమలడం కంటే అలా మింగితే ఎక్కువ ప్రయోజనాలని చెబుతున్నారు.

ఉదయం బ్రేక్ ఫాస్ట్‌లో ఇవి తింటే.. బరువు తగ్గుతారు..!

ఉదయం మనం తీసుకునే బ్రేక్‌ఫాస్ట్ చాలా ముఖ్యమైన ఆహారం, దానిలో ఏమి తీసుకున్నామనేది చాలా ఇంపార్టెంట్. మనం ఉదయం తీసుకునే ఆహారం ఆ రోజంతా పని చేయడానికి కావాల్సిన శక్తిని, ఉత్సాహాన్ని అందిస్తుంది. అందుకే, బ్రేక్‌ఫాస్ట్ స్కిప్ చేయవద్దని నిపుణులు సూచిస్తూ ఉంటారు. చాలా మందికి ఉదయాన్నే.. టీ, కాఫీ తాగితేనే గానీ మనసు ప్రశాంతంగా ఉండదు. కానీ, ఈ అలవాటు ఆరోగ్యానికి ఎంతగానో హాని చేస్తుంది. మన బ్రేక్‌ఫాస్ట్ రెసిపీస్‌లో ఎక్కువగా చాయ్- పరాటా, పూరీ-వెజిటబుల్, జామ్ - బ్రెడ్, ఇడ్లీ- చట్నీ ఎక్కువగా ఉంటాయి. ఇవి మన కడుపును నింపుతాయి కానీ, మన శరీరానికి అవసరమైన పోషకాలు అందించవు. మెరుగైన ఆరోగ్యం కోసం.. ఉదయం బ్రేక్‌ఫాస్ట్‌లో హెల్తీ ఫ్యాట్ అధికంగా ఉండే ఆహారం చేర్చుకోవాలని ప్రముఖ పోషకాహార నిపుణులు లవ్‌నీత్ బాత్రా అన్నారు. ఉదయం నానబెట్టిన బాదం తీసుకోమని పెద్దలు చెబుతారని, దీని వెనుక చాలా కారణాలు ఉన్నాయని లవ్‌నీత్ బాత్రా అన్నారు. ఉదయం పూట ఆరోగ్యకరమైన కొవ్వులు తీసుకుంటే.. అనేక ఆరోగ్య ప్రయోజనాలు ఉన్నాయని పరిశోధనలు చెబుతున్నాయి.

షుగర్ కంట్రోల్‌లో ఉంటుంది.. ఉదయం పూట హెల్తీ ఫ్యాట్స్ తీసుకుంటే.. రక్తంలో చక్కెర స్థాయిలు కంట్రోల్‌లో ఉంటాయని పోషకాహార నిపుణురాలు లవ్‌నీత్ బాత్రా అన్నారు. ఆరోగ్యకరమైన కొవ్వులు.. బ్రెడ్ షుగర్ లెవల్స్‌ను నియం త్రించడంలో సహాయ పడతాయి. పీటిలో కార్బోహైడ్రేట్లు లేనందున, రక్తంలో షుగర్ లెవల్స్ పెరగవు. హెల్తీ ఫ్యాట్స్ ఇన్సులిన్ రెసిస్టెన్సును మెరుగుపరుస్తుంది.

బరువు తగ్గుతారు.. హెల్తీ ఫ్యాట్స్ మీకు ఎనర్జినిస్తాయి. ఉదయం పూట ఇవి తీసుకుంటే.. మీ కడుపు ఫుల్‌గా ఉన్న ఫీలింగ్ ఉంటుంది. దీని కారణంగా, ఆకలి తక్కువగా వేస్తుంది. మీరు ఎక్కువగా ఆహారం తీసుకోకుండా, హెల్తీ ఫ్యాట్స్ నియంత్రిస్తాయి. మీరు బరువు తగ్గడానికి హెల్తీ ఫ్యాట్స్ సహాయపడతాయి.

హార్మోన్ల ఆరోగ్యం మెరుగుపడుతుంది..

హెల్తీ ఫ్యాట్స్ హార్మోన్ల ఆరోగ్యాన్ని మెరుగుపరుస్తాయి, మన శరీరం పోషకాలను ఈజీగా గ్రహించుకునేలా చేస్తాయి. ఉదయం బ్రేక్‌ఫాస్ట్‌లో హెల్తీ ఫ్యాట్స్ తింటే.. గట్ లైనింగ్ మెరుగుపడుతుంది. దీనివల్ల జీర్ణక్రియ మెరుగుపడుతుంది.

మానసిక ఆరోగ్యానికి మంచిది.. ఉదయం హెల్తీ ఫ్యాట్ తీసుకుంటే.. మానసిక ఆరోగ్యం మెరుగుపడుతుంది. ఒత్తిడి, ఆందోళన తగ్గుతుంది. హెల్తీ ఫ్యాట్స్ శరీర ఉష్ణోగ్రతను నిర్వహించడానికి సహాయపడుతుంది. ఇది మంబడ్డకాన్ని దూరం చేయడానికి సహాయపడుతుంది.

ఏమి తినాలి.. మీ బ్రేక్‌ఫాస్ట్‌లో హెల్తీ ఫ్యాట్స్ చేర్చుకోవడానికి.. మీరు రాత్రిపూట నానబెట్టిన బాదం, వాల్‌నట్స్, జీడిపప్పు తీసుకోండి. కొబ్బరి నూనె, ఆవు నెయ్యి, కొబ్బరి, అవకాడో తీసుకున్నా మీ శరీరానికి హెల్తీ ఫ్యాట్స్ అందుతాయి.

వెనిగర్‌తో క్లీన్ చేస్తే.. ఏ మరక మాయం

వైట్ వెనిగర్ అందరి వంటగదిలో సాధారణంగా ఉంటుంది. దీన్ని చాలా వంటల్లో వాడుతూ ఉంటాం. వెనిగర్ వంటల టేస్ట్ పెంచడానికే కాదు, క్లీనింగ్ ఏజెంట్‌లా కూడా పనిచేస్తుంది. చాలా మంది ఇంటిని, వస్త్రాలపై మరకలను శుభ్రం చేయడానికి వెనిగర్‌ను ఎక్కువగా వాడుతూ ఉంటారు. వెనిగర్‌లో కెమికల్స్ ఉండవు, ఇది ఆరోగ్యానికి హానికరం కాదు, మనకు చాలా చీప్‌గా దొరుకుతుంది. వెనిగర్ పవర్ మొత్తం దాని ఎసిడిక్ గుణంలోనే ఉంది. దీనిలో ఉండే ఎసిటిక్ యాసిడ్‌కు 2.4 pH ఉంటుంది. ఇది మీ కిచెన్ ఫ్లాట్‌ఫామ్, మీ ఇంట ఫ్లోర్, బట్టలపై ఉండే మరకలను క్లీన్ చేయడానికి ఎఫెక్టివ్‌గా పనిచేస్తుంది. వెనిగర్ మన ఇళ్ల క్లీనింగ్ ప్రాసెస్‌ను ఈజీ చేస్తుంది. మరకలు పొగొట్టడానికి వెనిగర్ ఎలా వాడాలి,

కాఫీ/ టీ మరకలు.. కాఫీ/ టీ మన బట్టల మీద పడటం, కొన్ని సార్లు అనుకోకుండా చేతి నుంచి జారి నేల మీద పడటం సాధారణంగా జరుగుతూనే ఉంటుంది. నేల మీద కాఫీ/టీ మరకలు పడితే వెనిగర్‌తో ఈజీగా మరకలు పొగొట్టొచ్చు. దీనికోసం, నీళ్లలో కొద్దిగా వెనిగర్ వేయండి. ఆ నీళ్లలో క్లాత్ ముంచి ఆక్కడ తుడవండి. మరకలు ఈజీ వదులుతాయి.

ఒకవేళ బట్టల మీద కాఫీ/టీ మరకలు పడితే.. దాన్ని వెనిగర్ సొల్యూషన్‌లో కొంత సేపు నానబెట్టండి. మరక మొండిగా ఉంటే.. 15 నుంచి 30 నిమిషాల వరకు సోక్ చేయండి. ఆ తర్వాత బయటకు తీసి, సబ్బుతో ఉతకండి. ఇలా చేస్తే బట్టల మీద మరకలు ఈజీగా వదులుతాయి

గడ్డి మరకలు మాయం.. కొన్ని సార్లు పార్కుకు వెళ్లినప్పుడు, తోట పని చేస్తున్నప్పుడు బట్టలకు గడ్డి మరకలు అవుతూ ఉంటాయి. ఈ మరకలను ఈజీగా వదిలించడానికి వెనిగర్ హెల్ప్ అవుతుంది. అర బకెట్ నీళ్లలో ఒక కప్పు వెనిగర్ వేసి, మీ దుస్తులను అరగంటపాటు దానిలో నానబెట్టండి. ఆ తర్వాత సబ్బుతో బట్టలు ఉతకండి. ఇలా వాష్ చేస్తే.. మరకలు పూర్తిగా మాయం అవుతాయి.

పరుపు మీద మరకలు ఉంటే.. కేవలం బట్టల మీదనే కాదు పరుపు మీద మరకలు, మచ్చలు ఉంటే.. వెనిగర్‌తో సులభంగా తొలగించవచ్చుఒక స్ప్రే బాటిల్ తీసుకొని అందులో వెనిగర్ వేయండి. ఆ తర్వాత మచ్చల మీద స్ప్రే చేయండి. బేకింగ్ సోడా తీసుకుని మరక మీద డైరక్ట్‌గా అప్లై చేయండి దీనిని ఇలా ఒక ఎనిమిది గంటల పాటు వదిలేస్తే మరకలు పొవడమే కాకుండా బ్యాక్టీరియా కూడా తొలగి పోతుంది. పరుపు నుంచి వచ్చే దుర్వాసన కూడా పోతుంది.

జ్యూస్ మరకలు.. మీ బట్టలపై జ్యూస్ మరకలు పడితే.. పావు బకెట్ నీళ్లలో కప్ వెనిగర్ వేసి మీ బట్టలు నానబెట్టండి. ఇలా చేస్తే మరకలు తురంత పోతాయి. బట్టల మీద వాంతుల మరకలు కూడా ఈ విధంగా తొలగించవచ్చు. అలానే టమాట మరకలు, రక్తం మరకలు, తుప్పు మచ్చలు కూడా వదిలిపోతాయి.

చిన్న పిల్లలు, పెట్స్ ఉన్న ఇంట్లో నేల మీద యూరిన్ మరకలు అవుతూ ఉంటాయి. యూరిన్ మరకలు తొలగించడానికి, ముందు పేపర్ టవల్‌తో తుడవండి. ఆ తర్వాత వైట్ వెనిగర్, బేకింగ్ సోడాను బౌల్‌లో వేసి, స్ప్రాంజ్‌తో మరక మీద పదిసార్లు నిమిషాల పాటు ఉంచండి. ఈ విధంగా చేస్తే.. యూరిన్ మరకలు ఈజీగా తొలగిపోతాయి.

రోజూ బీట్‌రూట్‌ను తీసుకోవడం వల్ల స్టామినా పెంచుకోవచ్చు

వెయిట్ లాస్‌కు ప్రయత్నిస్తున్నవాళ్లకు రన్నింగ్ చాలా ముఖ్యమైన వ్యాయామం. చాలా మంది వేరే వర్కవుట్స్ కంటే.. రన్నింకే ఎక్కువ ప్రాధాన్యత ఇస్తారు. ఎందుకంటే.. దీనికో పెద్ద క్యిరిక్యులేషన్, పెద్ద పెద్ద ఎక్విప్‌మెంట్ అవసరం లేదు. చక్కగా ఏ పార్కులోనే, ఖాళీగా ఉండే రోడ్డు పక్కన హాయిగా రన్నింగ్ చేయవచ్చు. కానీ చాలా మందికి, కొంతదూరం పరిగెట్టిన వెంటనే ఆయాసం వస్తుంది, పరిగెట్టలేక ఒక చోట కూర్చుండి పోతారు. వాళ్ల స్టామినా కొంతసేపటికే పూర్తైపోతుంది. పరిగెత్తడానికే కాదు, మనం ఏపని పూర్తి చేయడానికైనా స్టామినా అవసరం. మనకు స్టామినా సరిగ్గా లేకపోతే.. అనుకున్న ఏ ఒక్క పని సంతృప్తిగా, సంపూర్తిగా అవ్వదు. మనకు స్టామినా ఎక్కువగా ఉండాలంటే మన డైట్‌లో పాడుకాపూర తీసుకుంటూ, క్రమం తప్పకుండా వ్యాయామం చేస్తూ ఉండాలి.

స్టామినా అంటే ఏమిటి..? ఎక్కువ సమయంపాటు శారీరక, మానసిక పనులు చేయడానికి మనకు సహకరించే బలం, శక్తిని స్టామినా అంటారు. మీకు పనిలో ఎదురయ్యే ఒత్తిడి, అసౌకర్యాన్ని ఎదుర్కోవడానికి, శక్తిని పెంచుకోవడానికి స్టామినా సహాయపడుతుంది. ఇది అలసట, నిస్సత్తువను దూరం చేస్తుంది.

బీట్‌రూట్ అథ్లెట్‌కు సూపర్ ఫుడ్‌లా సహాయపడుతుంది. ఇందులో ఉండే నైట్రేట్లు గుండె ఆరోగ్యాన్ని రక్షిస్తాయి, రక్త ప్రసరణను మెరుగుపరుస్తాయి. మీరు స్టామినా పెంచుకోవాలంటే.. మీ డైట్‌లో తరచుగా బీట్ రూట్ చేర్చుకుంటే మంచిది. దీనిలో శరీరానికి మేలు చేసే పోషకాలు పుష్కలంగా ఉన్నాయి. ఇది మీరు వేగంగా, ఎక్కువ సేపు పరిగెత్తడానికి, ఏదైనా పని చేయడానికి సహాయపడతాయి. బీట్‌రూట్ మన శరీరంలో నైట్రిక్ ఆక్సైడ్‌ను ఎక్కువగా ఉత్పత్తి చేస్తుంది. బీట్ రూట్ వ్యక్తి పనితీరును మెరుగుపరుస్తుందని నిపుణులు చెబుతున్నారు. మీరు ప్రతి రోజూ బీట్ జ్యూస్ చేసుకుని తాగితే మంచిది.

ఓట్స్.. మీరు ఉదయం పూట లాంగ్ రన్‌కు వెళ్తుంటే.. మంచి కార్బ్ ఉన్న ఓట్స్‌ను మీ డైట్‌లో చేర్చుకోండి. బరువు తగ్గాలనుకునేవారికి కార్బోహైడ్రేట్లు మంచివి కావని అందరూ అనుకుంటారు, కాని ఇది అన్ని సందర్భాల్లోనూ నిజం కాదు. అన్ని పిండి పదార్థాలు చెడ్డవి కావని మీరు గుర్తుంచుకోవాలి. మీరు బరువు తగ్గడానికి, స్టామినా పెంచుకోవడానికి సరైన కార్బ్ ఉన్న ఆహార పదార్థాలను ఎంచుకోవాలి. ఓట్స్‌లో గ్లైసెమిక్ ఇండెక్స్ తక్కువగా ఉంటుంది. బరువు తగ్గడానికి బెస్ట్ ఛాయిస్. ఓట్స్ రక్తంలోని చక్కెర స్థాయిలను కంట్రోల్‌లో ఉంచుతాయి. ఓట్స్ మిమ్మల్ని చాలా సమయం పాటు ఎనర్జిటిక్‌గా, ఫిల్లింగ్‌గా ఉంచుతాయి. మీరు తరచూ ఓట్స్ తీసుకుంటే, మీ స్టామినా పెరుగుతుంది.

అరటిపండు.. వ్యాయామానికి ముందు అరటిపండు తీసుకుంటే శక్తి లభిస్తుంది. అరటిలో ఫైబర్, కార్బోహైడ్రేట్లు పుష్కలంగా ఉంటాయి. మీరు ఏదైనా రేస్‌లో, స్పోర్ట్స్ కాంపిటిషన్‌లో పాల్గొనే ముందు స్మూత్తీ డ్రింక్ తీసుకోవడం కంటే అరటిపండు తీసుకోవడం మంచిదని నిపుణులు చెబుతున్నారు. అరటి శక్తిని పెంచడమే కాదు, శరీరానికి ఎన్నో పోషకాలు అందిస్తుంది. దీనిలో కొవ్వులు, కార్బ్స్, ఫైబర్, పొటాషియం, ఫాస్పరస్, పెక్టిన్, సుక్రోజ్, ఫ్రక్టోజ్, గ్లూకోజ్, విటమిన్-సి, విటమిన్-బి6 పుష్కలంగా ఉంటాయి. దీనిలో పొటాషియం పుష్కలంగా ఉంటుంది, డీహైడ్రేషన్, నొప్పుల నుంచి మిమ్మల్ని రక్షిస్తుంది.

బ్రౌన్ రైస్.. బ్రౌన్ రైస్‌లో స్టార్చ్ తక్కువగా ఉంటుంది, ఫైబర్ అధికంగా ఉంటుంది. ఇది జీర్ణం కావడానికి వైట్ రైస్ కంటే ఎక్కువ సమయం తీసుకుంటుంది. ఇది మీ కడుపుని చాలా కాలం పాటు నిండుగా ఉంచుతుంది. బ్రౌన్ రైస్ తీసుకుంటే.. మన బాడీ స్టామినా కూడా పెరుగుతుంది.

పాలకూర.. నీరసం, అలసట, నిస్సత్తువకు ప్రధాన కారణం పోషకాల లోపం. వేగంగా పరిగెత్తడానికి, పనులు చేయడానికి, దూర ప్రయాణాలు చేయడానికి పోషక ఆహారం తీసుకోవడం చాలా ముఖ్యం. మీ స్టామినా పెంచడానికి పాలకూర అద్భుతంగా సహాయపడుతుంది. పాల కూరలో విటమిన్ ఎ, సి, ఇ, కె, ఐరన్ పుష్కలంగా ఉన్నాయి. ఇవి మిమ్మల్ని ఫిట్‌గా ఉంచడంలో తోడ్పడతాయి.

కామెర్లు... ఎల్లో ఫీవర్ గురించి తెలుసా?

ఎల్లో ఫీవర్(పసుపు జ్వరం) అంటే? ఇదేదో కొత్త వ్యాధి అని మీరు ఆశ్చర్యపోవచ్చు. అయితే ఈ ఎల్లో ఫీవరని కూడా మామూలు ఫీవరగా భావించి నిర్లక్ష్యం చేస్తున్నాం. ఈ ఎల్లో ఫీవర్ అంటే ఏమిటి, అది ఎలా వ్యాపిస్తుంది, ఎలాంటి లక్షణాలు మరియు ప్రభావాలను కలిగిస్తుందో ఇక్కడ వివరించబడింది.

ఎల్లో ఫీవర్ అనేది వైరల్ ఇన్ఫెక్షన్ వల్ల వచ్చే జ్వరం. ఎల్లో ఫీవర్ డెంగ్యూని వ్యాపింపజేసే ఏడిస్ దోమ జాతికి చెందిన ఏడిస్ జాసిప్టి వల్ల వస్తుంది. వర్షాకాలంలో, ముఖ్యంగా వర్షాలు మరియు చలి కాలంలో పసుపు జ్వరం ఎక్కువగా వ్యాపిస్తుంది. దీనిని పసుపు జ్వరం అని కూడా అంటారు. ఎల్లో ఫ్లూ సోకిన ఏడిస్ దోమ కాటు ద్వారా వ్యాపిస్తుంది.

లక్షణాలు పసుపు జ్వరం సాధారణంగా మన చర్మం మరియు కళ్ళపై కొన్ని లక్షణాల ద్వారా గుర్తించబడుతుంది. చర్మం మరియు కళ్ళు పసుపు రంగులో ఉంటాయి. ఇది ప్రాథమిక లక్షణం. అనోరెక్సియా, జ్వరం, వణుకు, తలనొప్పి, ఆర్థ్రాల్జియా, కండరాల నొప్పి వాంతులు, వికారం ఉత్పన్నమవుతాయి. కొందరికి సరైన మందులతో రోజుల్లో కోలుకుంటారు. కొందరు వ్యక్తులు ఒకటి లేదా రెండు రోజుల తర్వాత మళ్లీ లక్షణాలను అనుభవించవచ్చు. వారు వెంటనే వైద్యుడిని సంప్రదించాలి. లేకపోతే వ్యాధి తదుపరి దశకు వెళ్లడం ప్రారంభమవుతుంది.

వెంటనే చికిత్స చేయకపోతే తీవ్రమైన పరిణామాలు ఈ జ్వరం చికిత్స చేయకుండా వదిలేస్తే కొన్ని తీవ్రమైన సమస్యలను కూడా కలిగిస్తుంది. కళ్ళు, ముక్కు మొదలైన ప్రాంతాల్లో రక్తస్రావం. కాలేయ సమస్యలు, గుండె లోపాలు, మూత్రపిండాల సమస్యలు, జుట్టు కారణంగా మలవిసర్జనలో ఇబ్బంది, మలంలో రక్తస్రావం ఏర్పడుతుంది ఇది వంటి తీవ్రమైన వ్యాధి పరిస్థితులకు కూడా కారణం కావచ్చు

ఎలా గుర్తించాలి? దీని కోసం ప్రత్యేకమైన గుర్తింపు పద్ధతి లేదు. వైద్యులు సాధారణంగా మన చర్మం యొక్క లక్షణాలు మరియు రంగు మారడం ఆధారంగా ఈ పసుపు జ్వరాన్ని గుర్తిస్తారు. ఎల్లో ఫీవర్‌గా అనుమానించినట్లయితే, వారు రక్త పరీక్ష చేయడం ద్వారా ఈ విషయాన్ని నిర్ధారిస్తారు.

చికిత్స పద్ధతులు పసుపు జ్వరం కోసం నిర్దిష్ట చికిత్స లేదు. కరోనా మరియు డెంగ్యూ వంటి వైరల్ ఇన్ఫెక్షన్ల చికిత్స మాదిరిగానే, ఈ పసుపు జ్వరం కూడా దాని లక్షణాల ఆధారంగా చికిత్స చేయబడుతుంది. తీవ్రంగా డీహైడ్రేషన్‌కు గురైన వారికి రీహైడ్రేషన్ మందులు మరియు ద్రవ ఆహారాలు సిఫార్సు చేయబడతాయి. మలంలో రక్తం కారుతున్న వారికి జ్వరాన్ని తగ్గించేందుకు మందులు ఇస్తారు. ఒక్కో వ్యక్తికి వచ్చే లక్షణాలను బట్టి దీనికి చికిత్సా పద్ధతులు ఉన్నాయి. తరచుగా జ్వరాలు మరియు రోగనిరోధక శక్తి లేని వ్యక్తులు చలికాలం ప్రారంభంలో ఫ్లూ మరియు పసుపు జ్వరం వ్యాక్సిన్‌ను పొందడం ద్వారా ఈ ఫ్లూని నివారించవచ్చు.

ఎలాంటి ఆహారాలు తీసుకోవచ్చు? ఈ ఎల్లో ఫీవరను త్వరగా నయం చేయాలి మరియు ఆహారంపై దృష్టి పెట్టాలి. శరీరంలో వేడిని పెంచే ఆహారాలకు పూర్తిగా దూరంగా ఉండాలి. ముఖ్యంగా చికెన్ వంటకాలకు దూరంగా ఉండటం మంచిది. బదులుగా చేపల వంటకాలు తీసుకోవచ్చు. ప్రాసెస్ చేసిన ఆహారాలు మరియు ఆయిల్ ఫుడ్స్ మానుకోండి. ఎక్కువ నీళ్లు త్రాగుము. మంచినీళ్లు, పండ్లు ఎక్కువగా తీసుకోవచ్చు. ఆకుకూరలు, పండ్లు, ఆకుకూరలు మరియు బీన్స్ చాలా చేర్చండి. ఈ పసుపు జ్వరం వచ్చిన కొంతమందికి ఆకలి మందగిస్తుంది. అందుకోసం తినకుండా ఆకలికి దూరంగా ఉండాలి. సూప్, ఇడ్లీ వంటి తేలికగా జీర్ణమయ్యే ఆహారాన్ని తీసుకోవచ్చు.

ఉపవాసం ఉండగా కాఫీ తాగవచ్చా? అలా తాగితే ఏమవుతుందో తెలుసా?



చాలా మంది ఉదయం లేవగానే చేసే మొదటి పని ఒక కప్పు కాఫీ తాగడం. మన రోజువారీ జీవితంలో టీ మరియు కాఫీ ముఖ్యమైన పాత్ర పోషిస్తాయి. తమ ఇష్టానుసారం టీ, కాఫీలు తాగుతారు. కెఫిన్ కూడా రోజు మధ్యలో చాలా శక్తినిస్తుంది. కానీ అడపాదడపా ఉపవాసం పాటించే వారికి, కాఫీ తాగడం అనేది తెలివైన ఆలోచన కాదు. ఖచ్చితంగా చెప్పాలంటే, బ్లాక్ కాఫీ తాగడం అడపాదడపా ఉపవాసంతో అనుమతించబడుతుంది.

తక్కువ కేలరీల పానీయాలు ఉపవాస స్థితి నుండి మీ శరీరాన్ని విచ్ఛిన్నం చేయవు. అందువల్ల, వారు ఉపవాసం మరియు తినే సమయంలో సురక్షితంగా ఉండవచ్చు లేదా మీ పురోగతిని గణనీయంగా ప్రభావితం చేయకపోవచ్చు.

బ్లాక్ కాఫీ అనేది చాలా మంది డైటర్లు ఇష్టపడే పానీయం. బ్లాక్ కాఫీ అనేది చాలా మంది డైటర్లు ఇష్టపడే పానీయం. బ్లాక్ కాఫీలో దాదాపు 2-3 కేలరీలు (మీ పద్ధ ఉన్నదానిపై ఆధారపడి), కొన్ని బ్రాండ్ ఖనిజాలు మరియు చాలా తక్కువ ప్రోటీన్లు ఉంటాయి. మీరు రోజుకు 2-3 కప్పులు మాత్రమే తింటుంది, బరువు తగ్గడానికి ఆటంకం కలిగించే జీవక్రియ మార్పును ప్రారంభించడానికి కేలరీలు మరియు పోషక విలువలు సరిపోవు. కాబట్టి, బ్లాక్ కాఫీని సురక్షితంగా తీసుకోవాలి.

మీ ప్రధాన లక్ష్యం బరువు తగ్గడం అయితే కాఫీకి అదనపు ఆరోగ్య ప్రయోజనాలు కూడా ఉన్నాయి. కాఫీ తక్కువ కేలరీల పానీయం మాత్రమే కాదు, ఇది మీ ఆకలిని అణచివేయడంలో మరియు మీకు అసినిండే కోరికలను తగ్గించడంలో ఆశ్చర్యకరంగా బాగా పనిచేస్తుంది. మీ రోజువారీ జీవనశైలితో అడపాదడపా ఉపవాసం సమతుల్యం చేయడానికి ఇది ఒక గొప్ప మార్గం.

కాఫీ తాగడం వల్ల కలిగే ప్రయోజనాలు ఒక వ్యక్తి కాఫీ మరియు అడపాదడపా ఉపవాసం కలిపితే కొన్ని ప్రయోజనాలు ఉండవచ్చు. మెదడు పనితీరు మెరుగుపడడం, మంట తగ్గడం, రక్తంలో గ్లూకోజ్ స్థాయిలు తగ్గడం మరియు కాఫీ తాగడం వల్ల మెటబాలిక్ సిండ్రోమ్ వచ్చే ప్రమాదం తక్కువగా ఉంటుంది. కొన్ని క్లినికల్ ట్రయల్స్ మరియు జంతు అధ్యయనాలు కాఫీ తాగడం వల్ల డైటర్లు ఆటోఫాగిని వేగంగా సాధించడంలో సహాయపడతాయని కనుగొన్నారు. కాబట్టి, మీ ఉపవాసం / ఉపవాసం లేని విండోలో ఓ కప్ కప్పును జోడించడం సహాయకరంగా ఉంటుంది.

రోజుకు 2-3 కప్పుల కాఫీ మంచిది. అయితే, అతిగా తీసుకోవడం వల్ల మీకు కొన్ని దుష్ప్రభావాలు రావచ్చు. ఇది మీ క్యాలరీల గణనను చాక్లుల నుండి తొలగించి, మీ డైట్‌ని హిట్ చేస్తుంది. చాలా కప్పుల కాఫీని తీసుకోవడం వల్ల తలనొప్పి, జీర్ణకోశ సమస్యలు, పెరిగిన హృదయ స్పందన రేటు, ఆందోళన మరియు నిద్ర ఆటంకాలు వంటి ఇతర దుష్ప్రభావాలతో ముడిపడి ఉంది.

ఇతర పరిమితులు కూడా ఉన్నాయి ఇలా చెప్పుకుంటూ పోతే, మీరు అడపాదడపా ఉపవాసంలో ఉన్నప్పుడు అన్ని రకాల కాఫీలను సులభంగా తీసుకోలేరు. గుర్తుంచుకోండి, కెఫిన్ ఒక చెడ్డ పదార్థం కానప్పటికీ, దానిని మీ కాఫీకి జోడించడం వలన అది అవాంగ్యకరమైనది కావచ్చు. ఎక్కువ చక్కెర, విప్పింగ్ క్రీమ్, టాపింగ్స్ (మీరు స్టోర్ కొనుగోలు చేసిన కాఫీని కలిగి ఉంటే) జోడించడం వల్ల మీ కేలరీల సంఖ్య పెరుగుతుంది. చెల్లం మరియు తేనె వంటి చక్కెర ప్రత్యామ్నాయాలు, కేలరీలు తక్కువగా ఉన్నప్పటికీ, మీ సిస్టమ్‌ను కలవరపరుస్తాయి.

ఎవరు కాఫీకి దూరంగా ఉండాలి? దీనిపై చాలా అధ్యయనాలు ఉన్నాయి. అధిక లేదా అధిక రక్తపోటు స్థాయిలు ఉన్నవారు అడపాదడపా ఉపవాసం సమయంలో కెఫిన్ నుండి ప్రయోజనం పొందలేరు. కెఫిన్ రక్తపోటు స్థాయిలను పెంచుతుంది,

దుర్గాదేవి నవరాత్రుల గోడపత్రిక ఆవిష్కరణ

పరవాడ, (విశాఖ సమాచారమ్): పరవాడ గ్రామంలో బొంకుల దిబ్బ యూత్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న శ్రీ దుర్గాదేవి శరన్నవరాత్రుల సందర్భంగా గోడ పత్రికను పరవాడ ఎంపిపి పైల వెంకట పద్మ లక్ష్మీ శ్రీనివాసరావు ఆవిష్కరించారు. ఈ నెల 26న విగ్రహ ప్రతిష్ట చేసి నవరాత్రులు ఉత్సవాలను ఘనంగా నిర్వహిస్తున్నట్లు నిర్వాహకులు తెలిపారు.

ఈ కార్యక్రమంలో వైస్ ఎంపిపి బంధం నాగేశ్వరరావు , సర్పంచ్ సీరపురపు అప్పలనాయుడు ముత్యాలమ్మపాలెం సర్పంచ్ చింతకాయల సుజాత ముత్యాలు, జిల్లా ప్రధాన కార్యదర్శి చుక్క రామునాయుడు , ఉప సర్పంచ్ బండారు రామారావు , పెందుర్తి మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ పైల అప్పలనాయుడు , పెందుర్తి నియోజకవర్గ అగ్రిగోల్డ్ బాధితుల బాసట కమిటీ కన్వీనర్ పైల హరీష్ , మాజీ ఆర్ ఐ ఎస్ చైర్మన్ చల్లా కనకారావు, పంచాయతీ వార్డు మెంబర్లు వరి లక్ష్మి , పైల వెంకట్రావు

వైసిపి నాయకులు పైల అప్పలనాయుడు , ,ఇల్లపు ప్రవీణ్ గంగాధర్, బొంకుల దిబ్బ యూత్ ప్రతినిధులు పైల పైడింనాయుడు , చీపురుపల్లి శ్రీనివాసరావు , పైల ప్రసాద్ , గండి మహేష్ , పైల ఆశోక్ యూత్ సభ్యులు , తదితరులు పాల్గొన్నారు.

చైతు సంకల్పఫల తృతీయ వార్షికోత్సవం

పరవాడ, (విశాఖ సమాచారమ్): పరవాడ మండలం, పెదముసిడివాడ గ్రామంలో జాగృతి సంస్థ సభ్యులు వారి అధ్వర్యంలో ,నాబార్డ్ సహకారంతో సంకల్పఫల చైతు ఉత్పత్తి దారుల కంపెనీ లిమిటెడ్, తృతీయ వార్షికోత్సవం ఘనంగా నిర్వహించారు. ముఖ్య అతిధిగా పెదముసిడివాడ పంచాయితీ సర్పంచ్ కుమారుడు పల్ల అప్పారావు పాల్గొని జ్యోతి వెలిగించి సమావేశాన్ని ప్రారంభించారు వార్షిక నివేదికను కంపెనీ చైర్మన్ సీతిని అప్పారావు ఆవిష్కరించారు, సంకల్పఫల చైతుఉత్పత్తిదారుల కంపెనీ స్థాపించిన జాగృతి సంస్థ వ్యవస్థాపకులు స్వర్గీయ కందర్ప రామకృష్ణ గురించి తెలియజేస్తూ, స్థాపించిన నాటి నుండి ఈ మూడు సంవత్సరాలలో జరిగిన ప్రగతి గురించి సభలో సభ్యులకు సి. ఇ. ఓ యం. వెంకటేశ్వర్లు తెలిపారు,

ఈ కార్యక్రమంలో పెదముసీ డివాడ పంచాయితీ సర్పంచ్ , చైర్మన్ సీతిని అప్పారావు , బోర్డ్‌ఆఫ్ డైరెక్టర్స్ పాతల నూకరత్నం , మటూరి రమణమ్మ , కొరుకోట దేముడుగారు,దుల్లా చల్లారావు , మడక చిలకమ్మ విజయ , రైతులు, తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వం మహిళల పక్షపాతి

పార్వతీపురం మన్యం, (విశాఖ సమాచారమ్): వై.ఎస్.ఆర్ చేయూత పథకం ద్వారా మూడో విడత వచ్చిన డబ్బులను పెట్టుబడిగా పెట్టి మహిళలు స్వయంఉపాధి పొందించాలని శాసన సభ్యులు అలజంగి జోగారావు తెలిపారు. సీతానగరం మండల పరిషత్ కార్యాలయం వద్ద సీతానగరం మండల వై.ఎస్.ఆర్ చేయూత పథకం కార్యక్రమంను ఘనంగా నిర్వహించారు. శాసనసభ్యులు అలజంగి జోగారావు మండల ప్రజాప్రతినిధులు, అధికారులతో కలిసి మండలంలోని 5వేల180మంది లబ్ధిదారులకు 9.7కోట్ల రూపాయల చెక్కును అందజేసారు. ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన బహిరంగసభలో ఎమ్మెల్యే మాట్లాడుతూ మహిళల సంక్షేమానికి ప్రభుత్వం ఎక్కువ పథకాలను అమలు చేస్తూ మహిళా పక్షపాతిగా వైఎస్ జగన్ గుర్తింపు పొందారన్నారు.మహిళ సమగ్ర అభివృద్ధి ఎజెండా, ఆర్థిక సాధికారతలో భాగంగా నవరత్నాలలో "వై.ఎస్.ఆర్ చేయూత" పథకాన్ని ముఖ్యమంత్రి వై.ఎస్. జగన్ ప్రవేశపెట్టారన్నారు. 45 నుండి 60 సంవత్సరాల వయస్సు గల బి.సి, యస్.సి, యస్.టి, మైనారిటీ వర్గాలకు చెందిన మహిళలకు వాలుగు దఫాలలో రూ.75000/- ఆర్థిక సహాయం అందించే సంక్షేమ కార్యక్రమమే వై.ఎస్.ఆర్ చేయూత అని అన్నారు.వై.ఎస్.ఆర్ చేయూత పథకం క్రింద ప్రభుత్వం రిటైల్, వస్త్ర వ్యాపారంలో గుర్తించిన లబ్ధిదారులకు అమూల్, హిందుస్థాన్ యూనిలీవర్ లిమిటెడ్, ఐటిసి లిమిటెడ్, ప్రాక్టర్ అండ్ గాంబుల్, రిలయన్స్ రిటైల్, అజియో బిజినెస్ వంటి బహుళ జాతి కంపెనీలతో భాగస్వామ్యాన్ని ఒప్పందాలు కుదుర్చుకుందన్నారు. ప్రతి మహిళా ఆర్థికంగా అభివృద్ధి చెందాలనే తపనతో ముఖ్యమంత్రి వైఎస్ జగన్ కార్యక్రమాలు చేస్తున్నారని చెప్పారు.పెద్ద ఎత్తున మహిళలు రావడంతో కార్యక్రమం విజయవంతం చేసిన నాయకులకు,అధికారులను అభినందించారు. ఈకార్యక్రమంలో ఎంపిపి బలగ రవనమ్మ, జెడ్పీటీసీ బాబ్జి, వెలుగు మండల సమైక్య అధ్యక్షురాలు ప్రమీల,నాయకులు వాడాడ నాగేశ్వరరావు, బొంగు చిట్టిరాజు, శ్రీరాములు నాయుడు, పోలఈశ్వర నారాయణ, వెంకట అప్పలనాయుడు, ఆర్వీరత్నాకర్, సూర్యనారాయణ, రామకృష్ణ, మహేష్,ధనంజయ, గొరికరణ్, సూర్యనారాయణ, కూర్మారావు, శ్రీనివాస రావు,సురేష్, ఎంపిడిఓ విశ్వేష్మమహేష్ రెడ్డి, తహశీల్దార్ ఎస్వి రమణ, వెలుగు ఏపిఎం శ్రీరాములు నాయుడు, పరిపాలనాధికారి ప్రసాద్,ఈఓపిఆర్ డి వర్క్ఏపిఓ నాగలక్ష్మి, గృహనిర్మాణశాఖ జేఈ జానకీరాం, ఆర్ డబ్ల్యు ఎస్ జేఈ పవన్ కుమార్, ఎంఈఓ సూరిదేముడు, మండలవ్యవసాయాధికారి అవినాష్,మహిళా సంఘాలనాయకులు పాల్గొన్నారు.



మిలటరీ చేతుల్లోకి చైనా!?

జిన్ పింగ్ హౌస్ అరెస్ట్?
చైనాలో ఏదో జరుగుతోంది..?

న్యూఢిల్లీ: ఉక్కు సంకెళ్ల చైనాలో ఏదో జరుగుతోంది..? ఏం జరిగినా.. ఆఖరికి కొవిడ్ వంటి మహమ్మారి పుట్టుకొచ్చినా ఏమీ కాని చైనాలో ఇప్పుడు పెద్ద కలకలమే రేగుతోంది. అది మామూలు కలకలం కూడా అన్నట్లు తెలుస్తోంది. కమ్యూనిస్ట్ కురుడుగట్టిన పాలనలో కనివినీ ఎరుగనంత కల్లోలం రేగుతున్నట్లు తెలుస్తోంది. ప్రపంచ వింత మహా గోడను మించిన పటిష్టమైన వ్యవస్థ ఉన్న చైనాలో ఏం ఎన్నడూ లేనివిధంగా పాలకుడిపై తిరుగుబాటు జరిగినట్లు వార్తలు వస్తున్నాయి.

రాజధాని బీజింగ్ దిశగా కదులుతున్న సైన్యం

చైనా సైన్యం ప్రపంచంలోనే అతిపెద్దది. వాస్తవానికి దాని నత్త ఏమిటో కానీ.. అత్యంత బలమైనది అని చెబుతుంటారు. దానిని చూసుకునే చైనా పొరుగు దేశాలపై కాలుదువ్వుతుంటుంది. ఆఖరికి భారత్‌ను కయ్యానికి కాలుదువ్వేలా చేస్తుంది. సరిగ్గా రెండేళ్ల కిందట లద్దాఖ్ లోని గాల్వాన్ లోయలో ఇలాగే దుస్సాహసానికి తెగబడింది. మన సైనికుల అసమాన ప్రతిఘటనతో తోకముడించింది.వదుల సంఖ్యలో చైనా సైనికులు నాడు చనిపోయినట్లు కథనాలు వచ్చాయి. కాగా అరుణాచల్ ప్రదేశ్ లోనూ చైనా చేలుపెట్టి వివాదం రేపిన సంగతి తెలిసిందే. ఢిల్లాలోనూ ఇదే తరహాలో డ్రాగన్ భంగపడింది. అయితే ఏ సైన్యాన్ని చూసుకుని చైనా విరపీగుతుంది.. అదే సైన్యం ఇప్పుడు చైనా పాలకులను కిందకు దించేలా కనిపిస్తున్నట్లు వార్తలు వస్తున్నాయి. పీపుల్స్ లిబరేషన్ ఆర్మీ (పీఎల్‌ఏ)గా చైనా సైన్యాన్ని పిలుస్తుంటారు. ఇప్పుడీ సైన్యం రాజధాని బీజింగ్ దిశగా కదులుతున్నట్లు కథనాలు వెలువడుతున్నాయి.బీజింగ్ వైపు వెళ్తున్న చైనా సైన్యం 50 వేల పైనే ఉంటుందని చెబుతున్నారు. వీరంతా ఇలా ఎందుకు వెళ్తున్నారో తెలియదు కానీ.. కిలోమీటర్ల కొద్దీ బారులు తీరిన వాహనాలను చూస్తే చైనాలో ఏమైనా తిరుగుబాటు జరుగుతున్నదా? అనే సందేహాలు వస్తున్నాయి. అది కూడా బీజింగ్ దిశగా వెళ్తుండడంతో అనుమానాలు మరింత బలపడుతున్నాయి.

జిన్ పింగ్ బెటా?

చైనాకు జీవిత కాల అధ్యక్షుడిగా జిన్ పింగ్ ప్రకటించుకున్నారు. అయితే ఆయన నియంత పోకడలు పొకుతున్నారని కమ్యూనిస్ట్ పార్టీ అభిప్రాయపడుతోంది. దీనికితగ్గట్లే జిన్ పింగ్ వ్యవహార సరళి ఉండేది. ఆయన సైకె నవ్వుతూ కనిపించినా.. మనను నిండా నియంత ధోరణి అనే అభిప్రాయం ఉంది. కాగా జిన్ పింగ్ ఈ నెల 16న షాంఘై కో ఆపరేషన్ సదస్సు లో పాల్గొని వచ్చారు.ఆ సదస్సు నుంచి రాగానే విమానాశ్రయంలో జిన్ పింగ్ ను అదుపులోకి తీసుకున్నట్లు సమాచారం. తాజాగా బీజింగ్ దిశగా 80 కిలోమీటర్ల మీర చైనా సైన్యం ర్యాలీ.. సంక్షోభంలో జిన్ పింగ్ హౌస్ అరెస్ట్ చేశారనే వార్తల నేపథ్యంలో మిలటరీ చేతుల్లోకి చైనా వెళ్లిందా? అనే కథనాలు వస్తున్నాయి.

పార్టీ నేతలకు చంద్రబాబు మరోసారి వార్నింగ్

అమరావతి: పార్టీ నేతలకు టీడీపీ అధినేత చంద్రబాబు మరోసారి వార్నింగ్ ఇచ్చారు. సార్వత్రిక ఎన్నికలకు సిద్ధంగా ఉన్నారా లేక ప్రత్యామ్నాయాలు చూసుకోవాలా అంటూ నియోజకవర్గ ఇంఛార్జ్‌లను.. ఆయన కలినంగా ప్రశ్నించారు. ఇంఛార్జిలతో పరుస సమీక్షలు నిర్వహిస్తున్న చంద్రబాబుపార్టీ చేపడుతున్న కార్యక్రమాల పై ఆరా తీశారు. నాయకుల పనితీరుపై సమగ్ర సమాచారంతో వివిధ అంశాలపై లోతుగా సమీక్షించారు. పార్టీ కార్యక్రమాల్లో ఉత్సాహంగా పాల్గొనని వారు పనితీరు మార్చుకోవాలని చంద్రబాబు హెచ్చరించారు.నియోజకవర్గ ఇంచార్జ్ నాయకులందరినీ కలుపుకొని వెళ్లాలని సీనియర్ నేతలకు చంద్రబాబు దిశానిర్దేశం చేశారు. ఏకపక్షంగా వ్యవహరిస్తే ఉపేక్షించేది లేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. మొత్తం 59 మంది ఇంచార్జ్‌లతో చంద్రబాబు ముఖాముఖి భేటీ నిర్వహించి వివిధ అంశాలపై చర్చించారు. సార్వత్రిక ఎన్ని కలకు సిద్ధంగా ఉన్నారా లేక ప్రత్యామ్నాయాలు చూసుకోవాలా అంటూ నియోజకవర్గ ఇంచార్జ్‌లను.. చంద్రబాబు ప్రశ్నించారు.ఇంచార్జిలతో పరుస సమీక్షలు నిర్వహిస్తున్న చంద్రబాబు పార్టీ చేపడుతున్న కార్యక్రమాల పై ఆరా తీశారు. నాయకుల పనితీరుపై సమగ్ర సమాచారంతో వివిధ అంశాలపై లోతుగా సమీక్షించారు. పార్టీ కార్యక్రమాల్లో ఉత్సాహంగా పాల్గొనని వారు పనితీరు మార్చుకోవాలని చంద్రబాబు హెచ్చరించారు.నియోజకవర్గ ఇంచార్జ్ నాయకులందరినీ కలుపుకొని వెళ్లాలని సీనియర్ నేతలకు చంద్రబాబు దిశానిర్దేశం చేశారు. ఏకపక్షంగా వ్యవహరిస్తే ఉపేక్షించేది లేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. మొత్తం 59 మంది ఇంచార్జ్‌లతో చంద్రబాబు ముఖాముఖి భేటీ నిర్వహించి వివిధ అంశాలపై చర్చించారు. సార్వత్రిక ఎన్ని కలకు సిద్ధంగా ఉన్నారా లేక ప్రత్యామ్నాయాలు చూసుకోవాలా అంటూ నియోజకవర్గ ఇంచార్జ్‌లను.. చంద్రబాబు ప్రశ్నించారు.ఇంచార్జిలతో పరుస సమీక్షలు నిర్వహిస్తున్న చంద్రబాబు పార్టీ చేపడుతున్న కార్యక్రమాల పై ఆరా తీశారు. నాయకుల పనితీరుపై సమగ్ర సమాచారంతో వివిధ అంశాలపై లోతుగా సమీక్షించారు. పార్టీ కార్యక్రమాల్లో ఉత్సాహంగా పాల్గొనని వారు పనితీరు మార్చుకోవాలని చంద్రబాబు హెచ్చరించారు. అంతర్గత నివేదికల ఆధారంగా నేతల పనితీరును విశ్లేషించి.. బాగా పనిచేస్తున్న వారిని అభినందించారు.పార్టీ సభ్యత్వ నమోదు కార్యక్రమం బాదుడే బాదుడు వరకూ.. అన్ని అంశాలపై సమీక్షించారు. గతంలో ఏ ప్రభుత్వంపై లేనంత వ్యతిరేకత జగన్ ప్రభుత్వంపై ఉందన్న ఆయన.. అలా అని ఇంట్లో కూర్చుంటామంటే కుదరదని ఘాటుగా హెచ్చరించారు. సమీక్షలను నేతలు సీరియస్గా తీసుకుని పనితీరు మెరుగుపరుచుకోవాలని తేల్చిచెప్పారు. అంతిమంగా పనితీరే ప్రామాణికంగా ఉంటుందని స్పష్టం చేశారు. మరి ఇప్పటికైనా నాయకులు మారతారో లేదో చూడాలి.

జిల్లా ఏర్పడి ఆరు నెలలు కావస్తున్న కార్యాలయాల్లో మౌలిక సదుపాయాలు శూన్యం

అనకాపల్లి, (విశాఖ సమాచారమ్): అనకాపల్లి జిల్లా ఏర్పడి ఆరు మాసాలు కావస్తున్న ప్రభుత్వ కార్యాలయంలకు వచ్చేవారికి కనీస మౌలిక సదుపాయాలు కల్పించలేని పరిస్థితి నెలకొంది అని అనకాపల్లి పార్లమెంటు తెలుగుదేశం పార్టీ మీడియా కోఆర్డినేటర్ కొణతాల వెంకటరావు వైసీపీ ప్రభుత్వం పై విమర్శలు చేశారు. స్థానిక శాసనమండలి సభ్యుడు క్యాంపు కార్యాలయంలో వెంకట్రావు విలేకరులు సమావేశంలో మాట్లాడారు. అనకాపల్లి జిల్లా కలెక్టర్ కార్యాలయంకు 24 మండలాల నుండి తమ సమస్యల పరిష్కారం కోసం అధికారులకు దరభాస్తులు ఇచ్చేందుకు సుమారు 500 మంది వరకు ఫిర్యాదుదారులు వస్తున్నారని ప్రతి సోమవారం స్పందన కార్యక్రమానికి వచ్చేవారికి నిలువు నీడ లేక ఎండలోనే గంటల తరబడి చేచి ఉంటున్నారని కనీసం మంచినీరు సౌకర్యం కూడా ఏర్పాటు చేయడం లేదని, అలాగే అల్పాహారం చేయడానికి హోటల్ సౌకర్యాలు లేకపోవడంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులతో అల్లాడిపోతున్నారని వెంకటరావు ఆవేదన వ్యక్తపరిచారు. వృద్ధులు వయోభారంతో ఉన్నవారు అనారోగ్యంతో ఉన్నవారు తమ సమస్యలను కలెక్టర్ దృష్టికి తీసుకురావడానికి ప్రయత్నంలో అనారోగ్యానికి గురైతే ప్రాథమిక చికిత్స కేంద్రం లేకపోవడంతో పడదెబ్బకు చాలామంది ఇబ్బందులు పడ్డారని ఆ ప్రాంతంలో ప్రాథమిక చికిత్స కేంద్రాన్ని ఏర్పాటు చేయాలని అలాగే సులబ్ కాంప్లెక్స్ ఏర్పాటు చేయాలని ప్రభుత్వాన్ని వెంకటరావు డిమాండ్ చేశారు. 76 శాఖలతో జిల్లా ఏర్పడిన అనకాపల్లిలో ప్రభుత్వ కార్యాలయాలు చిరునామాతో కూడిన వివరాలు లేకపోవడంతో పలు ప్రాంతాల నుంచి వచ్చే ఆర్జిదారులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని అలాగే కలెక్టర్ కార్యాలయం పట్టణానికిసుమారు నాలుగు కిలోమీటర్ల దూరంలో ఉన్నందున బస్సు సౌకర్యం ఏర్పాటు చేయాలని ఆర్జీస్ యాజమాన్యం చర్యలు తీసుకోవాలని వెంకటరావు కోరారు. కొత్త జిల్లా ఏర్పాటు అయ్యి ఆరు మాసాల గడుస్తున్న జిల్లా అభివృద్ధి ప్రణాళికలు తయారుచేసిన దాఖలాలు లేవని ఈ జిల్లాకి ఇద్దరు మంత్రులు ఉన్నప్పటికీ ఒకరు బూడి ముత్యాల నాయుడు మాడుగుల కే పరిమితం అవుతున్నారని మరొకరు గుడివాడ అమర్నాథ్ ఆదాయం వచ్చే పరిశ్రమల వైపు చూస్తున్నారని జిల్లా అభివృద్ధికి కావలసిన ప్రతిపాదన చేయడంలో ఇద్దరు మంత్రులు విఫలమయ్యారని వెంకటరావు మాటుగా విమర్శించారు. జిల్లా భౌగోళిక సామాజిక ఆర్థిక పరిస్థితులు వెనుకబాటు వనరులు వంటి అంశాల ప్రాతిపదికన ప్రణాళికల రూపొందించే ప్రయత్నాలు చేయకుండా ప్రతిపక్ష పార్టీలపై విమర్శలు చేయడానికి జగన్ ని మెప్పించడానికి సమయం వెచ్చిస్తున్నారని జిల్లాకు మేలు చేసే పనులు గాలికి వదిలేసారని వెంకటరావు వ్యాఖ్యానించారు. సాగునీటి వనరులు పెద్దగా లేని జిల్లాలో పాలవరం ఎడమ కాలువ ఉత్తరాంధ్ర సుజల ప్రవంతి పనులపై ప్రభుత్వం నిర్లక్ష్య ధోరణితో వ్యవహరిస్తుందని జిల్లాలో ఉన్న షుగర్ ఫ్యాక్టరీలు తుమ్మపాల ఏటుకొప్పాక తాండవ ఆధునీకరణ చేయకపోగా పూర్తిగా మూసివేసే అమృకానికి పెట్టారని అనకాపల్లి కాననసభ్యుడిగా మంత్రిగా ఉన్న గుడివాడ అమర్నాథ్ కనీస ప్రయత్నం చేయకపోవడం విచారకరమని రైతులు ఉసురు పోసుకుంటున్నారని తగిన సమయంలో తగిన రీతిలో ప్రజలు బుద్ధి చెప్పే సమయం ఆసన్నమైందని వెంకటరావు అన్నారు. సమావేశంలో రాష్ట్ర వాణిజ్య అధికార ప్రతినిధి సురే సతీష్, పార్లమెంటు బిసి అధికార ప్రతినిధి ఏలూరి రమణ బాబు ,అనకాపల్లి పార్లమెంట్ వాణిజ్య విభాగ అధికార ప్రతినిధి కర్రి మల్లేశ్వరరావు, పార్లమెంట్ కార్యదర్శి మల్ల గణేష్, పట్టణ శాఖ ఉపాధ్యక్షులు కుప్పిలి జగన్ తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వ జూనియర్ కళాశాలలో తరగతి గదుల నిర్మాణానికి శంఖుస్థాపన

పార్వతీపురం మన్యం, (విశాఖ సమాచారమ్): ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం విద్య కొరకు అధిక ప్రాధాన్యతే ఇవ్వడమే కాకుండా పాఠశాల స్థాయి నుంచి కళాశాల ఉన్నత విద్యా వ్యవస్థ వరకు విద్యార్థులకు అవసరం అయిన మెరుగైన వసతుల కల్పన, మౌలిక సౌకర్యాలు సమకూర్చడంలో భాగంగా సీతానగరం మండలం కేంద్రంలో గల ప్రభుత్వ జూనియర్ కళాశాలకు నాడు - నేడు కార్యక్రమం ద్వారా 70 లక్షల రూపాయల నిధులతో అదనపు తరగతి గదులు భవనంను ఇటీవల ప్రభుత్వం మంజూరు చేయడం జరిగినది అని అందులో భాగంగానే ఈరోజు భవన నిర్మాణానికి స్థానిక ప్రజా ప్రతినిదులు, విద్యా శాఖ అధికారులు, కళాశాల సిబ్బంది, నాయకుల సమక్షంలో ఘనంగా శంఖుస్థాపన నిర్వహించుకోవడం జరిగినది అనిఎమ్మెల్యే అలజంగి జోగారావు తెలియచేశారు.ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ ఈ ప్రాంత విద్యార్థులు విద్యను అభ్యసిస్తున్న మన ప్రభుత్వ జూనియర్ కళాశాలలో అవసరం అయిన వసతులు కల్పించాలనే సంకల్పంతో రాష్ట్ర ప్రభుత్వం ఈ అదనపు తరగతుల భవన నముదాయాన్ని మంజూరు చేయడం జరిగినది అని ఈరోజు తన చేతులు మీదుగా నిర్మాణం పనులు ప్రారంభం చేసుకోడం చాలా సంతోషకరం అని అనుకున్న సమయంలో ఈ నిర్మాణం పూర్తి చేసుకుని విద్యార్థులకు అందుబాటులోకి వచ్చేలా చర్యలు తీసుకోవాలని ఎమ్మెల్యే అధికారులకు ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి బలగ రవనమ్మ, జెడ్పీటీసీ సభ్యురాలు మామిడి బాబ్జి, మండల పార్టీ అధ్యక్షులు బి చిట్టి రాజు, బలగ శ్రీరాములు నాయుడు, కళాశాల ప్రిన్సిపాల్, అధ్యాపకులు, వైసీపీ సీనియర్ నాయకులు, స్థానిక సర్పంచ్, ఎంపీటీసీ సభ్యులు, ఇతర మండల నాయకులు, సర్పంచ్లు, ఎంపీటీసీ సభ్యులు తదితరులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

గోవు మరియు గేదె పాలల్లోని అంతర్యం

గేదె కు బురద అంటే చాలా ఇష్టం.

గోవు తన పేద లో కూడా తను కూర్చోదు. గోవుకు స్వచ్ఛత అంటే చాలా ఇష్టం.

గేదెను 2kms దూరం తీసుకు వెళ్లి వదిలేస్తే.. ఇంటికి తిరిగి రాలేదు. దానికి జ్ఞాపక శక్తి జీరో.

ఆవు ను 5kms దూరం తీసుకు వెళ్లి వదిలేసినా, ఇంటి దారి మర్చిపోకుండా తిరిగి వచ్చేస్తుంది.

గోవు పాలల్లో స్మరణ శక్తి ఉంటుంది.

పది గేదెలను కట్టి, వాటి పిల్లలను విడిచిపెడితే ఒక్క పిల్ల కూడా దాని తల్లిని గుర్తించలేదు.

గాని ఆవు దూడ అలా కాదు, తన తల్లి కొన్ని వందల అవుల మధ్య లో ఉన్నా గుర్తించగలదు.

పాలను తీసేటప్పుడు గేదె తన పాలను మొత్తం ఇచ్చేస్తుంది.

గోవు తన పిల్ల కోసం పొదుగు లో కొంచం పాలను దాచిపెడుతుంది. అది పిల్ల త్రాగేటప్పుడు మాత్రమే వదులుతుంది. నాటు ఆవు పాల్లో వాత్సల్య గుణం ఉంటుంది.

గేదె ఎండ లేదా వేడిమి ని తట్టుకోలేదు.

ఆవు మే- జూన్ ఎండలను సైతం తట్టుకోగలదు.

గేదె పాలు భారీ గా ఉండి తొందరగా అరగవు. దాని వల్ల చలాకీ తనం ఉండదు. పాలను తీసే సమయం లో దూడను యజమాని దానిని లేపుతాడు.

ఆవు దూడ తాడు ఇప్పడం చాలా కష్టం గా ఉంటుంది. పాలు తీసాక కూడ దూడను మనం కంట్రోల్ చేయలేము.

ఆవు పీపు పైన ఉండే "సూర్య కేతు నాడి" ఎండ లో ఉన్నప్పుడు జాగృతమై ఆవు లో బంగారు లవణాలు తయ్యారవుతాయి. ఈ నాడి సూర్యుడు, నక్షత్రాలు, చంద్రుడు మరియు విశ్వం నుండి "కాస్మిక్ ఎనర్జీ" ని గ్రహించుకుంటుంది. అందుకే ఆవు పాలకు రోగాలను హరించే శక్తి వస్తుంది. ఈ విశ్వం లో ఏ జీవికి ఇటువంటి శక్తి లేదు.

గేదె పాలల్లో మూడో నాలుగో ఉండే పొషక తత్వాలు మనం పొయ్యి మీద పెట్టి కొంచం వేడి చెయ్యగానే ఆవిరైపోతాయి.

ఆవు పాలు ఎంత వేడి చేసి మరిగించి- మరిగించి కోవా లా చేసినా అందులో ఉండే పొషక తత్వాలు నశించవు.

ఆవు పాలు అనేక ఆయుర్వేద చికిత్సలలో వాడతారు కానీ బర్రెపాలు ఆయుర్వేదంలో వాడరు

ఇంకా బజ్జె పాలు తాగేవాడుకి బుద్ధి కూడా బజ్జె మాదిరిగా తయారవుతుంది

ఆవు పాలు తాగేవాడికి జ్ఞాపక శక్తి, మేధస్సు పెరుగుతుంది

బజ్జె పాలు తాగే బ్రాహ్మణులు మంత్రోచ్చారణలో స్పష్టత ఉండదు

ఆవు పాలు తాగే బ్రాహ్మణులు మంత్రోచ్చారణలో వాక్ పటిమ ఉంటుంది.

అందుకే గోవు సనాతన ధర్మానికి మూలం, అత్యంత ప్రధానం గొ సంరక్షణ, గొ సేవ ప్రతీ యొక్క హిందువు పరమధర్మం

పిల్లల్లో ఆటిజం, బాద్యం, మందబుద్ధి లాంటి సమస్యలు పొయి, పిల్లలు చురుగ్గా, విజ్ఞానవంతులుగా ఎదగాలి అనుకుంటే ... పిల్లలతో బజ్జె పాలు తాగడం మాన్పించి, ఆవుపాలు అలవాటు చేయండి!!

దేశ రక్షణ బేరి బహిరంగ సభను జయప్రదం చేయండి

పరవాడ, (విశాఖ సమాచారమ్): బిజెపి ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలకు నిరసనగా సెప్టెంబర్ 26న మధ్యాహ్నం మూడు గంటలకు అనకాపల్లి ఎన్టిఆర్ గ్రౌండ్ వద్ద దేశ రక్షణ భేరి బహిరంగ సభ జరుగుతుందని ఈ సభను జయప్రదం చేయాలని పరవాడలో సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు వివి శ్రీనివాసరావు గోడ పత్రిక విడుదల చేశారు ఈ సందర్భంగా శ్రీనివాసరావు మాట్లాడుతూ మోదీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత వంట గ్యాస్ పెట్రోల్ డీజల్ నిత్యవసర వస్తువులు ధరలు విద్యుత్ ప్రైవేటీకరణ వంటి చర్యలకు పాల్పడడం దానికి రాష్ట్రంలో జగన్ ప్రభుత్వం మద్దతు ప్రకటించడం వంటి చర్యలు ప్రజలను అతలాకుతలం చేస్తున్నాయని అన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం నాయకులు ఖండపల్లి. అప్పలరాజు పి శేషు. ఎం ముసలి నాయుడు. పి. పెంటారావు గొల్లవెల్లి చిట్టిబాబు తదితరులు పాల్గొన్నారు.

వాటర్ ట్యాంకర్ ను ప్రారంభించిన మంత్రి అమర్నాథ్

అనకాపల్లి, (విశాఖ సమాచారమ్): స్థానిక జీవీఎంసీ అనకాపల్లి జోనల్ కార్యాలయంలో అనకాపల్లి ఎంపీ బిశెట్టి వెంకట సత్యవతమ్మ ఎంపీలాడ్స్ నుంచి సుమారు ఇరవై రెండున్నర లక్షల రూపాయలతో కొనుగోలు చేసిన వాటర్ ట్యాంకర్ ను మంత్రి అమర్నాథ్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అనకాపల్లి పట్టణంలోని వివిధ ప్రాంతాలకు సురక్షితమైన తాగునీరు అందించడానికి ఎంపీ సత్యవతమ్మ తీసుకున్న చొరవ అభినందనీయమని అన్నారు .ఆ తర్వాత జీవీఎంసీ పరిధిలో మంత్రి అమర్నాథ్, ఎంపీ సత్యవతమ్మ మొక్కలు నాటారు..

ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు స్థాండింగ్ కమిటీ మెంబర్ జాజుల ప్రసన్న లక్ష్మి, 82 వ వార్డు కార్పొరేటర్ మందపాటి సునీత,జిల్లా పరిషత్ వైస్ చైర్మన్ బిశెట్టి వరాహ సత్యవతి, అనకాపల్లి మండల ప్రజాపరిషత్ అధ్యక్షుడు గొర్లి నూకాబాబు, డాక్టర్ విష్ణుమూర్తి,అనకాపల్లి జీవీఎంసీ కమిషనర్ కనకమహాలక్ష్మి , వైకాపా నాయకులు పట్టణ పార్టీ అధ్యక్షుడు మందపాటి జానకిరామరాజు, రాష్ట్ర గవర కార్పొరేషన్ డైరెక్టర్ బొడ్డేడ శివ, రాష్ట్ర యువజన విభాగ కార్యదర్శి పలక రవి, 83వ వార్డు ఇంచార్జ్ జాజుల రమేష్, నూరిశెట్టి రమణ అప్పారావు, కొణతాల మురళీకృష్ణ, పాలమరిశెట్ల మురళి, సకల గోవింద్, ఆళ్ల నాగేశ్వరరావు పెతకంశెట్టి జగన్మోహనరావు, దాడి నారాయణరావు గైపురి రాజు అనకాపల్లి మాక్కెట్ కమిటీ డైరెక్టర్ రమేష్ గుప్తా, పలకా వాసు, కేఎం నాయుడు, కొండూరు రవి, ఉగ్గిన అప్పారావు, బుద్ద రాజా, ఉమా, కళ్యాణ్, సంతోష్ ,సత్య పార్టీ నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

జగన్ చిత్రపటానికి పాలాభిషేకం చేసిన మహిళలు

అనకాపల్లి, (విశాఖ సమాచారమ్): జీవీఎంసీ 84వ వార్డు కొప్పు వీధి సచివాలయం వద్ద వైయస్సార్ జగన్ అన్న మూడో విడత చేయూత పథకం ద్వారా మహిళలు ఖాతాలో డబ్బులు జమ చేసిన సందర్భంగా పట్టణ వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ కార్యదర్శి కొరుకొండ రాఘవ ఆధ్వర్యంలో ముఖ్యమంత్రి, వైయస్ జగన్మోహన్ రెడ్డికి మహిళలు పాలాభిషేకం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో. రాజా, ఈశ్వరరావు, వికాస్, కొప్పు వీధి మహిళలు, తదితరులు పాల్గొన్నారు.

యోగాసనా పోటీలు

భీమునిపట్నం, (విశాఖ సమాచారమ్): జిల్లాస్థాయిలో యోగాసన స్పోర్ట్స్ ఆధ్వర్యంలో ఈనెల 25వ తేదీన స్వర్ణ భారతి స్టేడియంలో జరిగే జిల్లా స్థాయి పోటీలకు ప్రభుత్వ పాఠశాలల నుండి పిల్లలని పోటీలకు పంపించవలసిందిగా జిల్లా విద్యాశాఖ అధికారి ఎల్ చంద్రకళ ని కోరగా ఆమె పాజిటివ్గా స్పందించి వెంటనే సర్కులర్ విడుదల చేసి జిల్లాలో ఉన్నటువంటి అన్ని మేనేజ్మెంట్ పాఠశాలలోని యోగాకు సంబంధించిన పిల్లలను తయారుచేసి పోటీలకి పంపించవలసిందిగా డిప్యూటీ డీవోల ద్వారా ఎంఈఓ ల ద్వారా, మరియు అర్బన్ డీఐల ద్వారా, జిల్లాలో ఉన్నటువంటి ప్రభుత్వ, లోకల్ బాడీ మేనేజ్మెంట్ ప్రధానోపాధ్యాయులకు సర్కులర్ ఇష్యూ చేసి , అర్హులైన పిల్లలను పోటీలకు పంపించవలసిందిగా కోరారు. జిల్లా విద్యాశాఖ అధికారి వారు వెంటనే స్పందించినందుకు యోగానవ స్పోర్ట్స్ అసోసియేషన్ జిల్లా జనరల్ సెక్రెటరీ టి.ఎస్ .వి. ప్రసాద్ రావు స్పందిస్తూ జిల్లా విద్యాశాఖ అధికారిని వారికి కృతజ్ఞతలు తెలియజేశారు. అదేవిధంగా ఆయన మాట్లాడుతూ ఇది క్రీడల యువజన మంత్రిత్వ శాఖ గుర్తింపు పొందినదని, అలాగే నేషనల్ యోగ స్పోర్ట్స్ ఫెడరేషన్ గుర్తింపు కలిగినదని, అలాగే గవర్నమెంట్ ఆఫ్ ఇండియా గుర్తింపునదని, వరల్డ్ యోగాసన గుర్తింపు కలిగినదని, మరియు ఇండియన్ ఒలంపిక్ అసోసియేషన్ గుర్తింపు పొందినదని , రాబోయే కాలంలో పిల్లలందరూ కూడా ఈ అసోసియేషన్ ద్వారా ఒలంపిక్స్ లో పాల్గొనే అవకాశం ఉన్నదని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జనరల్ సెక్రెటరీ టి.ఎస్ .వి .ప్రసాదరావు, వైస్ ప్రెసిడెంట్ ఎం సత్యనారాయణ, మెంబర్ వినయ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

మూడు ప్రాంతీయ అభివృద్ధి మండళ్ళను ఏర్పాటు చెయ్యాలి

పాడేరు, (విశాఖ సమాచారమ్): భారతీయ జనతాపార్టీ రాష్ట్రశాఖ ఆదేశాల మేరకు జిల్లాల పర్యటనలో భాగంగా గుంటూరు మరియు పల్నాడుజిల్లాల్లో, నర్సరావుపేట, రేమిడిచర్ల, బండ్ల మోటు,ఫిరంగిపురం,నత్తిన పల్లి, తుల్లూరు, మందడం, అమరావతి పలుప్రాంతాలలో పర్యటించిన బిజెపి గిరిజన మోర్చా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి అనుముల వంశికృష్ణ మాట్లాడుతూ మూడు రాజధానుల పేరుతో జగన్ మోహనరెడ్డి ప్రాంతీయతత్వాన్ని రెచ్చగొడుతున్నారు.

ప్రాంతీయత గురించి మాట్లాడే జగన్ మోహన్ రెడ్డి రాయలసీమ వాసిగా ఈ మూడున్నర ఏళ్ళుగా రాయల సీమకు ఏమి చేసారో చెప్పాలి ?

జన్మనిచ్చిన నీ రాయలసీమ గడ్డకు రాష్ట్ర ముఖ్యమంత్రిగా ఏమీ చెయ్యలేనివాడివి ఈ రాష్ట్రానికి ఏమి చేస్తావు ?

గడిచిన మూడున్నర ఏళ్ళుగా ఒక రాజధాని నిర్మించడం చేతకాని వాడివి మూడు రాజధానులను ఎలా నిర్మిస్తావు ?

ఉట్టి మీదకు ఎగరలేనమ్మ ఆకాశానికి ఎగురుతాను అన్నట్లు వుంది జగన్ మూడు రాజధానుల గురించి మాట్లాడటం.

మూడు రాజధానుల పేరుతో మూడు ముక్కల ఆట ఆడటం దుర్మార్గం.

రాజధాని లేని రాష్ట్రంగా ,ఆంధ్ర ప్రదేశ్ ను ఆటబొమ్మగా చేసి ఆడుకోవడం జగన్ రాక్షస పాలనకు పరాకాష్ట.

మూడు రాజధానులు కేవలం అభివృద్ధి వికేంద్రీకరణ, సమ న్యాయం కోసమేనని జగన్ చెప్పిది పచ్చి అబద్ధం. మూడు ప్రాంతాల ప్రజల మధ్య చిచ్చు పెట్టేందుకే కపట ప్రేమను చూపిస్తున్న జగన్ మోహనరెడ్డి.

జగన్ మోహన రెడ్డి విశాఖ రాజధాని అనేది గతంలో విశాఖ,భీమిలి, బోగాపురం ప్రాంతాలలో ఆక్రమంగా కూడ బెట్టిన జగన్ ఆస్తులను ఎక్కువ ధరలకు అమ్ముకోవడం కోసమే.

గతంలో కూడా దొనకొండ రాజధాని అని ప్రచారం చేసి అప్పటికే జగన్ అనుయాయులు కొన్న భూములను ఎక్కువ ధరలకు అమ్ముకున్నారు.

మూడు ప్రాంతాల ప్రజలపై జగన్ మోహన్ రెడ్డికి ప్రేమ చిత్తశుద్ధి వుంటే మూడు రాజధానుల మాట కట్టిపెట్టి మూడు ప్రాంతాల అభివృద్ధి కి మూడు ప్రాంతీయ అభివృద్ధి మండళ్లను ఏర్పాటు చెయ్యాలి.

వెనుక బాటుకు గురైన ఉత్తరాంధ్ర ,రాయలసీమ ప్రాంతాల అభివృద్ధికి ప్రత్యేక చర్యలు చేపట్టాలి.

మూడు ప్రాంతాల ప్రజలు మూడు రాజధానులు కోరుకోవడంలేదు.ది ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రానికి ద్రోహం చేసిన వ్యక్తిగా చరిత్రలో మిగిలిపోకుండా మూడు రాజధానుల మాట వెనక్కు తీసుకోవాలి.

హమాలీలు కూలీ రేట్ల పెంపు పై హర్షం

అనకాపల్లి, (విశాఖ సమాచారమ్): సివిల్ కార్పొరేషన్ హమాలీలు కూలీ రేట్లు పెంపును పొరపి సాధింపుకోవడంపై ఆంధ్రప్రదేశ్ స్టేట్ సివిల్ సప్లయిస్ కార్పొరేషన్ హమాలీ(ముఠా) వర్కర్స్ యూనియన్ ఏఐటీ యూసీ రాష్ట్ర నాయకులు కోన.లక్ష్మణ , ఏఐటీయూసీ అనకాపల్లిజిల్లా కన్వీనర్ వై.ఎన్ భద్రం హర్షం వ్యక్తం చేశారు. కూలీ రేట్లు పెంచడానికి రాష్ట్ర ప్రభుత్వం, కార్పొరేషన్ అధికారులు అంగీకరించడంతో సమ్మె చేయాలనుకున్న నిర్ణయాన్ని విరమింపుకుంటున్నట్లు వెల్లడించారు. స్థానిక ఏఐటీయూసీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ పరిపరిపరాల శాఖలో పనిచేస్తున్న హమాలీ లకు 2022 జనవరి 1 నుంచి కొత్త కూలీ రేట్లు అమలు చేయాల్సి ఉండగా రాష్ట్ర ప్రభుత్వం, కార్పొరేషన్ అధికారులు గత 9 మాసాలుగా కాలయాపన చేశారన్నారు. ఈ నేపథ్యంలో యూనియన్ నాయకత్వం అటు ప్రభుత్వంతో ఇటు అధికారులతో పలు దఫాలుగా చర్చలు జరిపినా ఫలితం లేకుండా పాయిందన్నారు. ఈ దశలో ఈ నెల 28వ తేదినుంచి సమ్మెనన్నాహాలలో భాగంగా

ఈ నెల 15వ తేది నుంచి దశల వారీ నిరసనకార్యక్రమాలను కార్మికులు నిర్వహించారని దాంతో ప్రభుత్వం చర్చలకు దిగి వచ్చిందని అన్నారు. మంత్రి జోక్యం చేసుకోవడంతో పాటు ముఖ్యమంత్రి దృష్టికి కూడా సమస్యను తీసుకువెళ్ళి క్వింటాలుకు రూ.25 చెల్లిస్తామని చెప్పారని తెలిపారు. దీంతో కొంత ఊరట లభించిందని, వాస్తవానికి రూ.4లు పెంచాల్సి ఉన్నప్పటికీ ఆర్థిక పరిస్థితిని దృష్టిలో ఉంచుకుని ప్రభుత్వ ప్రతిపాదనను యూనియన్ అంగీకరించిందన్నారు. దీంతో సమ్మెను విరమించేందుకు నిర్ణయం తీసుకున్నట్లు చెప్పారు. అదేవిధంగా బోనస్ కూడా పెంచుతారని ఆశాభావం వ్యక్తం చేశారు. అగ్రిమెంట్ లో పొందుపరచిన వాటిని పెంచి జీఓ ఇవ్వాలని, ఎటువంటి జాప్యం లేకుండా జీఓను త్వరితగతిన ఇచ్చి కార్మికులకు న్యాయం చేయాలని కోరారు. రాబోయే కాలంలో కార్మి కులకు రావాల్సిన న్యాయమైన సౌకర్యా కోసం పొరాటం చేయడానికి సిద్ధంగా ఉంటామని స్పష్టం చేశారు. కూలీ రేట్ల పెంపుకు సహకరించిన మంత్రి కారుమూరి నాగేశ్వరరావు, కార్పొరేషన్ ఎండీ పీరపాండ్యన్ కు కృతజ్ఞ తలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో యూనియన్ అధ్యక్షులు పి.అప్పారావు, కార్యదర్శి త్రినాద్, నాయకులు సింహాచలం, టి.కృష్ణారావు తదితరులు పాల్గొన్నారు.

శ్రీ ఓం శ్రీ విజయదుర్గాపీఠం



మురమళ్ళ ఓం శ్రీ విజయ దుర్గ అమ్మవారి శరన్నవరాత్రి వేడుకలు సందర్భంగా 9 రోజులు సెప్టెంబర్ 26 నుండి అక్టోబర్ 5వ తేదీ వరకు నవ చండీ పారాయణ మరియు 9 రోజులు చండీ హోమము నిర్వహించుచున్నాము. కావున ఈ నవ చండీ హోమము మరియు నవ చండీ పారాయణ లో పాల్గొన్న దలచిన అమ్మవారి నవరాత్రులలో అభిషేకం, ప్రత్యేక హోమాలలో పాల్గొన్న భక్తులకు దృష్టి శక్తుల పీర, నరదృష్టి, శారీరక మానసిక ఆరోగ్య సమస్యల నివారణకు కాలసర్ప, కుజదోషం, పంద్యాదోషం, మాంగళ్య దోషాలు తొలగిపోతాయి.

వివాహం, సంతానం, అన్యోన్య దాంపత్యం, సంప్రాప్తిస్తుంది. భూ సంబంధిత వివాదాల నివారణకు, భూముల కొనుగోలు, గృహ నిర్మాణం చేయాలనుకునే వారు, రియల్ ఎస్టేట్ వ్యాపారుల వ్యాపారాభివృద్ధికి, విద్య, ఉద్యోగ, వివిధ వ్యాపారాల వృద్ధికి, విదేశీయానం ప్రాప్తిలకులగుతుంది.

సప్తద్రవ్య ప్రాప్తిని, కోర్టు వ్యవహారాల విజయం, శత్రునాశనం ఋణం, సవగ్రహ దోషాల నివారణకు, అష్టలక్ష్ములు అనుగ్రహం పొందడానికి పై పూజ, అన్నప్రసాద వితరణ కార్యక్రమంలో పాల్గొనుటకువారు మీ పేర్లు నమోదు చేసుకోన గలరు..ఆసక్తి గలవారు 9 రోజులు పారాయణ కు హోమము కు కేవలం 1506/- గురు దక్షిణగా సమర్పించవలెను. మీ గోత్రము మరియు కుటుంబ సభ్యులు పేర్లు తెలుగులో. వ్రాస్తూ మీ పోస్టల్ అడ్రస్ ఇంగ్లీషు లో వ్రాస్తూ pincode మరియు cellphone number కూడా తెలిజేయవలెను.

మీ గురుదక్షిణ 1506 /-9908781266

ఓం శ్రీ విజయదుర్గాపీఠం

మురమళ్ళ

84 వార్డు లో మొక్కలు పంపిణీ చేసిన కార్పొరేటర్ చిన్నతల్లి

అనకాపల్లి, (విశాఖ సమాచారమ్): అనకాపల్లి జోన్ 84వ వార్డు కార్పొరేటర్ మాదంశెట్టి చినతల్లి నీలబాబు. సాలాపువానిపాలెం గ్రామంలో స్టీల్ ప్లాంట్ ఎంప్లాయీస్ అసోసియేషన్ వారు అందించిన మొక్కలను గ్రామస్తులకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా చినతల్లి నీలబాబు మాట్లాడుతూ వృక్ష రక్షిత రక్షితః మనం మొక్కను నాటి పెంచితే అది చెట్టుగా ఎదిగి తద్వారా వృక్షంగా మారి మానవాళికి నీడను, మధుర ఫలాలను ప్రాణవాయువును అందించి పర్యావరణాన్ని కాపాడుతూ అన్ని జీవరాశులకు ఎంతో మేలు చేస్తుందని అన్నారు. ప్రతి ఒక్కరు బాధ్యతగా మొక్కలు నాటి వృక్షాలుగా పెంచాలని అన్నారు.ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు సాలాపు మోహన్,దానబోయిన నీలకంఠారావు స్టీల్ ప్లాంట్ ఉద్యోగ ప్రతినిధులు సాలాపువాని పాలెం గ్రామ ప్రజలు పాల్గొన్నారు

డెంగ్యూ వ్యాధి నివారణ కోసం డాక్టర్ రామకృష్ణ వివరణ



కాకినాడ, (విశాఖ సమాచారమ్): డెంగ్యూ వ్యాధి నివారణ కోసం కాకినాడ ట్రస్ట్ హాస్పిటల్ డాక్టర్ యన్ సిహెచ్ వసు రామకృష్ణ వివరించారు.1) డెంగ్యూ జ్వరం అంటే ఏమిటి?

డెంగ్యూ జ్వరం అనేది "డెంగ్యూ వైరస్లు" అని పిలువబడే 4 వైరస్లలో 1 వైరస్ వల్ల కలిగే ఇన్ఫెక్షన్. అవి ఒకదానికొకటి సంబంధం కలిగి ఉంటాయి, కానీ సరిగ్గా ఒకేలా ఉండవు. ఒక డెంగ్యూ వైరస్ నుండి జబ్బుపడిన వ్యక్తిని ఇతరుల నుండి రక్షించలేదు. ఒక వ్యక్తికి ఒకటి కంటే ఎక్కువసార్లు డెంగ్యూ జ్వరం వస్తుంది.

డెంగ్యూ వైరస్‌లను మోసే దోమల ద్వారా డెంగ్యూ జ్వరం వ్యాపిస్తుంది. ఈ దోమలు ఎక్కువగా ఉండే ప్రాంతాల్లో నివసించే వారికి ఇన్ఫెక్షన్ వచ్చే ప్రమాదం ఎక్కువగా ఉంటుంది.

2) డెంగ్యూ జ్వరం యొక్క లక్షణాలు ఏమిటి?

డెంగ్యూ వైరస్‌ను కలిగి ఉన్న దోమ నుండి కుట్టిన 4 నుండి 7 రోజుల తర్వాత లక్షణాలు సాధారణంగా కనిపిస్తాయి. కానీ అవి 2 వారాల తర్వాత సంభవించవచ్చు. లక్షణాలు సాధారణంగా 5 నుండి 7 రోజుల వరకు ఉంటాయి.

డెంగ్యూ జ్వరం లక్షణాలు ఒక్కొక్కరికి ఒక్కో విధంగా ఉంటాయి. అవి తేలికపాటి లేదా తీవ్రంగా ఉండవచ్చు. వారు వీటిని కలిగి ఉండవచ్చు:

జ్వరం, తలనొప్పి, కళ్ల వెనుక నొప్పి, కీళ్ల మరియు కండరాల నొప్పి, అలసిపోయినట్లు అనిపిస్తుంది, కొన్నిసార్లు రోజుల నుండి వారాల వరకు దద్దుర్లు - ఇది ఫ్లాట్‌గా ఉండవచ్చు లేదా చిన్న గడ్డలను కలిగి ఉండవచ్చు. ఇది దురద కావచ్చు. ఇంతకు ముందు డెంగ్యూ వైరస్ సోకిన వ్యక్తులలో దద్దుర్లు ఎక్కువగా కనిపిస్తాయి.

వికారం, వాంతులు మరియు విరేచనాలు వంటి కడుపు సమస్యలు

దగ్గు, గొంతు నొప్పి మరియు ముసుకుపోయిన ముక్కు - గొంతు ఎర్రగా కనిపించవచ్చు.

చర్మంపై చిన్న ఊదా రంగు మచ్చలు లేదా స్క్రేగు కదలికలు నల్లగా కనిపిస్తాయి

ఎరుపు కళ్ళు, ఉబ్బిన గ్రంథులు పిల్లలు మరియు యువకులు తరచుగా తక్కువ తీవ్రమైన లక్షణాలను కలిగి ఉంటారు. గతంలో డెంగ్యూ జ్వరం వచ్చి వేరే డెంగ్యూ వైరస్ బారిన పడిన వ్యక్తులు తీవ్రమైన లక్షణాలకు గురయ్యే ప్రమాదం ఎక్కువగా ఉంటుంది.

తీవ్రమైన డెంగ్యూ జ్వరంతో బాధపడుతున్న వ్యక్తి:

పొత్తికడుపు నొప్పి ఏదైనా కొట్టుకోకుండా గాయాలు పొందండి - వ్యక్తి చర్మంపై చిన్న ఊదా రంగు మచ్చలు కూడా ఉండవచ్చు.

రక్తాన్ని వాంతి చేయండి ముక్కు, రక్తం కారుతుంది.

మూర్ఛలు కలిగి ఉంటారు - మూర్ఛ ఉన్న వ్యక్తి బయటకు వెళ్లవచ్చు లేదా కదలవచ్చు లేదా వింతగా ప్రవర్తించవచ్చు. ఉదాహరణకు, వారు వణుకు లేదా కింద పడవచ్చు.

ప్లేట్‌లెట్ రుతుక్రమం మధ్య రక్తస్రావం కూడా ఉండవచ్చు.

3) నేను డాక్టర్ ను సంప్రదించాలా?

అవును. మీరు డెంగ్యూ జ్వరం ఎక్కువగా ఉన్న దేశంలో నివసిస్తుంటే, మీకు ఏవైనా లక్షణాలు ఉంటే డాక్టర్ ను సంప్రదించండి.

మీరు డెంగ్యూ జ్వరం ఎక్కువగా ఉన్న దేశంలో నివసించి మీకు డెంగ్యూ జ్వరం యొక్క ఏవైనా లక్షణాలు ఉంటే డాక్టర్ సంప్రదించండి. మీరు అక్కడ నివసించినప్పుడు మీకు ఇన్ఫెక్షన్ వచ్చి ఉండవచ్చు మరియు మీ సందర్భంలో మళ్లీ ఇన్ఫెక్షన్ సోకి ఉండవచ్చు. ఈ దేశాలను తరచుగా సందర్శించే వ్యక్తులు లక్షణాలు కలిగి ఉంటే డాక్టర్ ను కూడా సంప్రదించండి.

4) డెంగ్యూ జ్వరానికి పరీక్ష ఉందా?

అవును. ఒక వైద్యుడు మీకు డెంగ్యూ జ్వరం ఉందో లేదో పరీక్ష చేయడం ద్వారా మరియు లక్షణాల గురించి తెలుసుకోవడం ద్వారా చెప్పవచ్చు. వారు రక్త పరీక్షలు కూడా చేయవచ్చు. ఈ పరీక్షలు మీకు డెంగ్యూ జ్వరం లేదా ఇతర వైరస్ ఇన్ఫెక్షన్ వంటి సారూప్య లక్షణాలను కలిగించే ఇతర వ్యాధిని కలిగి ఉందో చూపవచ్చు.

5) డెంగ్యూ జ్వరానికి ఎలా చికిత్స చేస్తారు?

డెంగ్యూ జ్వరానికి కారణమయ్యే వైరస్‌కు చికిత్స లేదు, కానీ వైద్యులు లక్షణాలను చికిత్స చేయవచ్చు. చాలా జబ్బుపడిన వ్యక్తులు ఆసుపత్రిలో చికిత్స పొందవచ్చు. చికిత్సలు ఉన్నాయి:

రక్తమార్పిడి - ఇన్ఫెక్షన్ తీవ్రమైన రక్తస్రావం కలిగిస్తే, వైద్యులు ఆ వ్యక్తికి ఎవరో ఇచ్చిన రక్తాన్ని ఆసుపత్రిలో అందించవచ్చు.

"IV" అనే ట్యూబ్ ద్వారా ద్రవాలను పొందడం.

డెంగ్యూ జ్వరంతో ఇతర వ్యక్తుల కంటే కొంతమందికి ఆనారోగ్యం వచ్చే ప్రమాదం ఉంది. ఇందులో ఇవి ఉన్నాయి:

గర్భిణీ స్త్రీలు, శిశువులు, వృద్ధులు, ఊబకాయం ఉన్నవారు మధుమేహం, మూత్రపిండాల వైఫల్యం లేదా కొన్ని రక్త వ్యాధులు ఉన్న వ్యక్తులు.

ఇలాంటి వారికి డెంగ్యూ జ్వరం వస్తే ఆసుపత్రికి వెళ్లాల్సి ఉంటుంది. వైద్యులు తీవ్రమైన లక్షణాల కోసం చూడవచ్చు మరియు అవి సంభవించినట్లయితే వాటిని చికిత్స చేయవచ్చు. ఒంటరిగా లేదా వైద్యుని కార్యాలయం లేదా ఆసుపత్రికి దూరంగా నివసించే వ్యక్తులు కూడా ఆసుపత్రిలో ఉండవలసి ఉంటుంది. తద్వారా వారు తీవ్ర అనారోగ్యానికి గురైతే వెంటనే చికిత్స పొందవచ్చు.

ఆనారోగ్యం లేని వ్యక్తులు సాధారణంగా ఇంట్లో విశ్రాంతి తీసుకోవచ్చు. మీకు డెంగ్యూ జ్వరం ఉంటే, మీరు కలుకునే వరకు ప్రతిరోజూ డాక్టర్ ను సంప్రదించవలసి ఉంటుంది. డాక్టర్ రక్త పరీక్షలు చేసి మీ రక్తపోటును తనిఖీ చేయవచ్చు. డెంగ్యూ జ్వరం తీవ్రమైన రక్తస్రావం కలిగిస్తుంది కాబట్టి ఈ పరీక్షలు ముఖ్యమైనవి. వైద్యులు ఇది జరుగుతుందో లేదో చూడవచ్చు మరియు అది జరిగితే ముందుగానే చికిత్స చేయవచ్చు

డెంగ్యూ జ్వరం సాధారణంగా ఉన్న దేశాల్లో, మీరు రక్త పరీక్ష చేయించుకోకపోవచ్చు. కానీ వైద్యులు మీకు లక్షణాలను కలిగి ఉన్నట్లు భావిస్తే చికిత్స చేయవచ్చు.

6) నేను స్వంతంగా ఏదైనా చేయగలనా?

అవును. మీరు ఆసుపత్రికి వెళ్లవలసిన అవసరం లేదని డాక్టర్ చెబితే, మీరు ఇంట్లోనే ఉండి, విశ్రాంతి తీసుకోవచ్చు మరియు పుష్కలంగా ద్రవాలు త్రాగవచ్చు. జ్వరం మరియు నొప్పుల నుండి ఉపశమనం పొందడానికి మీరు ఎసిటమైనోఫెన్ (నమూనా బ్రాండ్ పేరు: టైలెనాల్, డొలో) కూడా తీసుకోవచ్చు.

ఐబుప్రోఫెన్ (నమూనా బ్రాండ్ పేర్లు: అడ్విల్, మోట్రిన్) లేదా నప్రోక్సెన్ (నమూనా బ్రాండ్ పేరు: అలీవ్) వంటి ఆస్పిరిన్ లేదా NSAIDలను తీసుకోవద్దు. ఈ మందులు డెంగ్యూ జ్వరం ఉన్నవారిలో రక్తస్రావం ప్రమాదాన్ని పెంచుతాయి. 18 సంవత్సరాల కంటే తక్కువ వయస్సు ఉన్న పిల్లలకు ఆస్పిరిన్ లేదా ఆస్పిరిన్ ఉన్న మందులను ఎప్పుడూ ఇవ్వకండి. పిల్లలలో, ఆస్పిరిన్ రేయ్ సిండ్రోమ్ అనే తీవ్రమైన సమస్యను కలిగిస్తుంది.

7) డెంగ్యూ జ్వరాన్ని నివారించవచ్చా?

అవును. డెంగ్యూ జ్వరాన్ని నిరోధించడానికి ఉత్తమ మార్గం దానిని మోసే దోమలను నివారించడం. డెంగ్యూ జ్వరం సాధారణంగా ఉన్న అన్ని దేశాలు దోమలను బాగా నియంత్రించవు. కానీ మీరు అక్కడ నివసిస్తున్నారు లేదా ప్రయాణం చేస్తే డెంగ్యూ జ్వరం వచ్చే అవకాశాలను తగ్గించవచ్చు. నువ్వు చేయగలిగేవి :

డెంగ్యూ జ్వరాన్ని మోసే దోమలు చాలా మరుకుగా ఉన్నప్పుడు పగటిపూట లోపలే ఉండండి. స్క్రీన్లు మరియు ఎయిర్ కండిషనింగ్ ఉన్న భవనాలు సురక్షితమైనవి.

మీరు బయటికి వెళ్లేటప్పుడు బూట్లు, పొడవాటి చేతుల చొక్కాలు, పొడవాటి ప్యాంటు ధరించండి.

DEET లేదా ఏకారిడిన్ అనే రసాయనాన్ని కలిగి ఉన్న బగ్ స్ప్రే లేదా క్రీమ్ ధరించండి. నిర్దారించుకోవడానికి లేబుల్‌ని తనిఖీ చేయండి. 2 నెలల కంటే తక్కువ వయస్సు ఉన్న పిల్లలకు DEET ఉపయోగించవద్దు.

మీ బట్టలు మరియు గేర్‌లపై, పెర్మెత్రిన్ అనే రసాయనాన్ని కలిగి ఉండే బగ్ రిపెల్లెంట్‌లను ఉపయోగించండి.

వాడింగ్ పూల్స్, బకెట్లు మరియు సాసర్‌లలో కుండీలో ఉండిన మొక్కలు వంటి మీ ఇంటి దగ్గర నిలబడి ఉన్న నీటిని తీసివేయండి. నిలిచిన నీటిలో దోమలు వృద్ధి చెందుతాయి.

ప్రపంచంలోని కొన్ని ప్రాంతాల్లో డెంగ్యూ జ్వరానికి వ్యాక్సిన్ అందుబాటులో ఉంది. గతంలో డెంగ్యూ జ్వరం వచ్చిన వారికి మాత్రమే ఈ వ్యాక్సిన్ వేయాలని డాక్టర్ రామకృష్ణ తెలిపారు.

1998 డీఎస్సీ అభ్యర్థులు ధృవపత్రాలు సమర్పించాలి

విజయనగరం: ఎంటీఎస్ (మినిమమ్ టైం స్కేల్) పద్ధతిలో పని చేయుటకు అంగీకారం తెలిపిన 1998 డీఎస్సీ ద్వారా ఎంపికైన అభ్యర్థులు సంబంధిత ధృవపత్రాలను నిర్ణీత గడువులోగా సమర్పించాలని జిల్లా విద్యాశాఖ అధికారి కె. వెంకటేశ్వరరావు శనివారం ఓ ప్రకటనలో తెలిపారు. https://sims.ap.gov.in/DSCSIMS/ వెబ్ సైట్ ద్వారా అభ్యర్థి విద్య సంబంధిత, జనన ధృవీకరణ, కుల ధృవ పత్రాలను, ఆధార్ కార్డును ఆన్‌లైన్లో ఈ నెల 26 నుంచి అక్టోబర్ 2వ తేదీలోగా అప్లోడ్ చేయాలని సూచించారు.

ఎమ్మెల్యేజోగారావును మర్యాద పురకంగా కలిసిన యంపిపి మజ్జి శోభారాణి

పార్వతీపురం మన్యం, (విశాఖ సమాచారమ్): రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వంలో ఎంపీపీలుగా పదవీ బాధ్యతలు చేపట్టి నేటికి ఏడాది కాలం పూర్తి చేసుకున్న శుభ సందర్భంగా శనివారం ఎమ్మెల్యేలఅంజలి జోగారావు ని మర్యాద పూర్వకంగా కలుసుకుని ఆయన్ను ఘనంగా సన్మానించి తమకి గొప్ప అవకాశం కల్పించినందుకు కృతజ్ఞతలు తెలుపుకోవడం తో పాటుగా ఎమ్మెల్యే వద్ద నుంచి ఆశీర్వాదములు తీసుకున్న పార్వతీపురం, బలిజిపేట మండలాల ఎంపీపీలు మజ్జి శోభారాణి దంపతులు మరియు గుడివాడ నాగమణి దంపతులు.

పర్యావరణ పరిరక్షణ బాధ్యత అందరిపైనే ఉంది

పాడేరు, (విశాఖ సమాచారమ్): అటవీ సంవరక్షణ , పర్యావరణాన్ని పరిరక్షించే బాధ్యత అందరిపైనా ఉందని పర్యావరణానికి హానికలిగిస్తే ఉపేక్షించమని ఐటిడి ఏ పి ఓ రోణంగి గోపాల కృష్ణ అన్నారు . శనివారం మండలంలోని పంజంగి పర్యాటక ప్రాంతాన్ని సందర్శించారు . అనంతరం పంజంగి గ్రామం పంచాయతీ కార్యాయంలో పంజంగి , లగిశపల్లి , కాడెలి సర్పంచులతో సమావేశం నిర్వహించారు . ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కొల్లా పుట్టు , పెదలబడు మాదిరిగా సొసైటీ ఏర్పాటు చేసి దాని ఆధ్వర్యంలో పంజంగి పర్యాటక ప్రాంతానికి పర్యాటకులను అనుమతిస్తామన్నారు . వేకువ జామున నాలుగు గంటల నుండి ప్రవేశం కల్పిస్తామన్నారు . పంజంగి శిఖర ప్రాంతంపై పర్యాటకులకు మంచి సీటి నదుపాయాలుతగడానికి చల్లటినీరు , వేడి నీటిని ఏర్పాటు చేస్తామన్నారు . కొండపైకి ప్లాస్టిక్ , మద్యం వంటివి పూర్తిగా నిషేదిస్తామన్నారు . వాహనాల పార్కు ప్రదేశాన్ని ప్రత్యేకంగా ఏర్పాటు చేస్తామన్నారు . పర్యాటక ప్రాంతంలో యువతకు ఉపాధి అవకాశాలు కల్పిస్తామన్నారు . పర్యాటకుల వలన పంజంగి గ్రామస్తులు పడుతున్న ఇబ్బందులు పై అవగాహన ఉందన్నారు . అడవిని , అటవీ సంపదను గిరిజనుల పరిరక్షిస్తున్నారు . అడవిని కాపాడాలన్నారు . మేఘాల కొండలు పర్యాటకంగా ప్రసిద్ధి చెందడం అదృష్టంగా భావించాలన్నారు . అందరి అభిప్రాయం మేరకు కమిటీ ఏర్పాటు చేస్తామన్నారు . వచ్చిన ఆదాయంలో నిర్వహణ ఖర్చులు పాను మిగులులో మూడు పంచాయతీలకు కేటాయిస్తామని చెప్పారు . కొత్తవల్లి జలపాతాన్ని పూర్తిగా ఐటిడి ఏ ఆధీనంలోకి తీసుకుని జీతాలు చెల్లిస్తున్నామన్నారు . ఈ సమావేశంలో గిరిజన సంక్షేమ శాఖ ఇ ఇ డిని ఆర్ ఎం . రాజు , మ్యూజియం మేనేజర్ మురళి , తాహశీల్దార్ వి . త్రినాదరావు , లగిశపలి ఎల్ . పార్వతమ్మ , వంజంగి సర్పంచ్ వి . బొంజు బాబు , కాడెలి సర్పంచ్ వి.జనవన్న దొర , ఎపిటిసి ఎల్ ఆర్ కె పాత్రుడు , మాజీ జిల్లా పరిషత్ అధ్యక్షురాలు వి.కాంతమ్మ , అటవీ శాఖ , పంచాయతీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

తీరాన్ని శుభ్రం చేసిన "వివియేషన్ ఇన్స్టిట్యూట్"

విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్): విశాఖ తీరాన్ని శనివారం "వివియేషన్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ అడ్వాన్స్ డ్ టెక్నాలజీ(ఎఐఎవి)" సంస్థ విద్యార్థులు శుభ్రం చేశారు. మేము సైతం అంటూ చేతులు కలిపి వ్యర్థాలు ఏరికించారు. ఈ వ్యర్థాల ఏరికరణ కార్యక్రమంలో జివిఎంసి ప్రధాన వైద్యాధికారి డాక్టర్ కె.వివిఎల్ఎన్ కాంతి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ప్రధాన వైద్యాధికారి మాట్లాడుతూ బీచ్ శుభ్రతకు ఈ సంస్థ విద్యార్థులు ముందుకు రావడం అభినందనీయమన్నారు. ఆర్ కె బీచ్‌లోని సబ్ మెరైన్, బీచ్‌వ్యూ లే-అవుట్ ప్రాంతాల వరకు శుభ్రం చేశారని, ఇదే స్ఫూర్తిని ఇక పైనా కొనసాగించాలన్నారు. ప్లాస్టిక్ నిషేధం అమలుకు ప్రజలలో చైతన్యం కల్పించాలని, నార, గుడ్డ సంచులనే అంతా వినియోగించేలా అవగాహన కల్పించాలని కోరారు. సంస్థ ప్రిన్సిపాల్ ఎం. కనకవల్లి మాట్లాడుతూ నగర పరిశుభ్రతకు జివిఎంసి ఎంతో ప్రాధాన్యత నిస్తోందన్నారు. ఆ స్ఫూర్తితోనే తమ విద్యా సంస్థలో పూర్తిగా ప్లాస్టిక్‌ను నిషేధించామన్నారు. ప్లాస్టిక్ అనర్థాలని గూర్చి విద్యార్థుల తల్లిదండ్రులకు తెలియజేశామన్నారు. బీచ్ శుభ్రతలో వ్యర్థాల ఏరికరణకు జివిఎంసిలో సంచులను సమకూర్చిందని కొనియాడారు.

టీటీడీలో వివిపి దర్శన వేళలు మార్పు

ఇక నుండి వీఐపీ బ్రేక్ దర్శనం ఉదయం 10 నుండి 12 వరకు.. గతం.లో దర్శనం సమయం ఉదయం 7 నుండి 11 గా ఉండేది.. దీనిని మార్చారు.

త్వరలో జరగబోవు బ్రహ్మోత్సవాల తరువాత నుండి ఇది అమలులోకి వస్తుంది అని రాత్రంతా సామాన్య భక్తులు క్యూ లైన్లో ఉండి.. వాళ్ళని కాదు అని సిఫార్స్ లేఖ లతో వచ్చిన భక్తులకు ముందు దర్శనం కల్పించడం భావ్యం కాదు అని, అందుకే ఈ మార్పులు చేశామని ఈ రోజు పాలక వర్గం తెలిపింది

బీజేపీ ప్రజా పోరు కార్యక్రమం- మండల అధ్యక్షులు కోసూరి

నక్కపల్లి, (విశాఖ సమాచారమ్): నక్కపల్లి మండలం ఎన్ నరసాపురం గ్రామం లో బిజెపి ప్రతిష్టాత్మకంగా నిర్వహించే ప్రజా పోరు కార్యక్రమంలో భాగంగా పాయకరావుపేట నియోజక వర్గ ఇన్చార్జి మంచ నాగ మల్లేశ్వర గారి అధ్వర్యంలో నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు తోట నగేష్ కూలీలతో సమావేశమై వారి యొక్క సమస్యలను విని కేంద్ర ప్రభుత్వం కూలీలకు పెంచిన వేతనాలను వారికి తెలియజేయడం గతంలో కంటే నరేంద్ర మోడీ ప్రభుత్వం కూలీలకు అండగా ఉంటుందని అందుకోసమే అన్ని గ్రామాలు తిరిగి తెలియ చేయడం జరుగుతుందని వారు అన్నారు. నాగ మల్లేశ్వర మాట్లాడుతూ కూలీలకు అవసరమైన మెడికల్ కిట్లను ప్రభుత్వంతో మాట్లాడి అందేటట్లు చూస్తామని హామీ ఇచ్చారు ప్రతిరోజూ నియోజకవర్గంలో ఉంటూ ప్రజల కు అందుబాటులో ఉంటానని భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు కోసూరి శ్రీనివాస్ ప్రధాన కార్యదర్శులు దాడిశెట్టి ఈశ్వరరావు నున్న జ్యోతి కృష్ణ బను మండలం యువ మోర్చా అధ్యక్షులు పక్కుర్తి అప్పలరాజు తదితరులు పాల్గొన్నారు.

ఈస్ట్ కోస్ట్ రైల్వే

ప్రకటన నెం. eT-SrDME-WAT-234-2022

పని పేరు: RDSO బల్లార్ష్ యార్డులో నెం. WD-15019-S-2 బాలవ్ వద్దకంచర ప్రాంరం BOXNHL వ్యాగన్ పైన మాన్యువల్‌గా పరిధిలోనుంచి పడుతు యాంత్రిక అల్లాయ్ వీల్స్‌కి.

సుమారుగా పని వివరణ: ₹ 20.00,000/-,

బయానా:₹ 40,000/-, పని పూర్తి చేయు కాలం: 12 (పన్నెండు) నెలలు.

టెండరు మొదలయ్యే తేదీ మరియు సమయం: 12.10.20226 1800 గంటలకు

మరింత సమాచారం మరియు టెండరు దస్తావేజుల కొరకు దయచేసి వెబ్‌సైట్ http://www.ireps.gov.in చూడండి లేదా ఆఫీసు వేళలలో డివిజనల్ మెకానికల్ ఇంజనీర్, తూర్పు కోస్తా రైల్వే, వాల్తేరు డివిజన్, విశాఖపట్నం-530004 ను సంప్రదించండి.

PR-532/N/22-23

మహిళల ఆర్థిక వికాసమే లక్ష్యం

పార్వతీపురంమన్యం/పాచిపెంట, (విశాఖ సమాచారమ్): రాష్ట్రంలో మహిళల ఆర్థిక వికాసమే ప్రభుత్వ లక్ష్యం అని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మరియు గిరిజన సంక్షేమ శాఖ మంత్రి పీడిక రాజన్నదొర అన్నారు. వై.ఎస్.ఆర్ చేయూత కార్యక్రమం క్రింద ఆర్థిక సహాయం పంపిణీ పాచిపెంటలో శని వారం జరిగింది. ఈ కార్యక్రమంలో ఉప ముఖ్యమంత్రి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వై.ఎస్.ఆర్ చేయూత క్రింద జిల్లాలో 75,290 మందికి రూ.140.07 కోట్లు ఆర్థిక సహాయం అందించడం జరిగిందన్నారు. మహిళల సమగ్ర అభివృద్ధి ఎజెండా, ఆర్థిక సాధికారతలో భాగంగా నవరత్నాలలో "వై.ఎస్.ఆర్ చేయూత" పథకాన్ని ప్రవేశపెట్టిందన్నారు. 45 నుండి 60 సంవత్సరాల వయస్సు గల ఓ.సి, ఎస్.సి, ఎస్.టి, మైనారిటీ వర్గాలకు చెందిన మహిళలకు నాలుగు దఫాలలో రూ.75000/- ఆర్థిక సహాయం అందించే సంక్షేమ కార్యక్రమమే "వై.ఎస్.ఆర్ చేయూత" అన్నారు. వై.ఎస్.ఆర్ చేయూత పథకం క్రింద ప్రభుత్వం రిటైల్, వస్త్ర వ్యాపారంలో గుర్తించిన లబ్ధిదారులకు అమూల్, హిందుస్థాన్ యూనిలీవర్ లిమిటెడ్, ఐటిసి లిమిటెడ్, ప్రాక్టర్ అండ్ గాంబుల్, రిలయన్స్ రిటైల్, అజియో బిజినెస్ వంటి బహుళ జాతి కంపెనీలతో భాగస్వామ్యాన్ని ఒప్పందాలు కుదుర్చుకుందని ఆయన వివరించారు. పాడి రైతులకు పశువుల పెంపకం, పాల సేకరణ, ఆరోగ్య సేవలు, కిరాణా పాపులు, బట్టల పాపులు ఏర్పాటు, పండ్లు, కూరగాయలు, చిన్న జీవాలు కొనుగోలు కొరకు ఒప్పందాలు, ఆర్థిక సహాయం చేయడం ద్వారా చిన్న మధ్య తరహా వ్యాపారాలు నడుపుకోవడానికి లేదా జీవనోపాధి కార్యక్రమాలకు వినియోగించుకోనేందుకు అవకాశం కల్పించటం జరుగుతుందని ఆయన చెప్పారు. వై.ఎస్.ఆర్ చేయూత క్రింద ఇప్పటి వరకు మూడు విడతల్లో రూ.376.16 కోట్లు ఆర్థిక సహాయం జిల్లాలో అందిందని ఆయన చెప్పారు. వై.ఎస్.ఆర్ ఆసరా, నున్నా వడ్డీ తదితర పథకాల క్రింద అందించే మొత్తాలను సద్వినియోగం చేసుకొని కుటుంబాలను ఆర్థిక అభ్యున్నతి దిశగా అడుగులు వేయించాలని పిలుపు నిచ్చారు. ముఖ్య మంత్రి మహిళలు, పేదల అభ్యున్నతికి అనేక పథకాలు అమలు చేస్తున్నారని ఆయన అన్నారు.ఈ కార్యక్రమంలో మండల అధికారులు, అనధికారికారులు తదితరులు పాల్గొన్నారు.

ఒడిశా, ఆంధ్ర సరిహద్దుల్లో ప్రతి శనివారం క్షునేరు సంతలో భారీగా ట్రాఫిక్ జామ్

పార్వతీపురం మన్యం, (విశాఖ సమాచారమ్): ప్రతి శనివారం ఇ ఒడికాకు ఇటు ఆంధ్రాకు వచ్చిన లారీలు వివిధ వాహనాలు సుమారు నాలుగైదు గంటల వరకు ట్రాఫిక్ జామ్ అయ్యే పరిస్థితి ఏర్పడుతుంది. ప్రతి శనివారం ఇలా గంటలకొద్దీ ట్రాఫిక్ జామ్ అవుతున్నాఅటు ఒడిశా అధికారులు గానీ ఇటు ఆంధ్ర అధికారులు గాని పట్టించుకోకపోవడం

ఆ న్యాయం. ఇలాంటి సందర్భంలో అటు ఒడికా కు వెళ్లే ప్రయాణికులు ఇటు ఆంధ్రాకు వచ్చిన ప్రయాణికులు గంటల కొద్దీ ట్రాఫిక్ ఉండిపోవడంలో చాల ఇబ్బంది పడే పరిస్థితి కనిపిస్తోంది. ఎలాగో సుదీర్ఘ ప్రాంతాల నుండి గిరిజన ప్రజలు తాము నిత్యవసర వస్తువులు కొనుగోలు చేయ డానికి తాము సంచించిన సంబలను న ఠికలో అమ్మకాలు జరిపేందుకు చాలా ఇబ్బంది పడే పరిస్థితి ఉంది. అలాగే ఈరోజు ఒరిస్సా నుండి విశాఖపట్నం వెళ్లే అంబులెన్స్ కూడా గంటల కొద్ది ట్రాఫిక్లో నిలిచిపోయే పరిస్థితి ఉంది కునేరు సంతలో అటు ఒడిశా అధికారులు గానీ ఇటు ఆంధ్ర అధికారులు గాని స్పందించి ట్రాఫిక్ లేకుంటా క్లియర్ చేసి అటు వాహనదారులకు గిరిజన ప్రజలకు సంతకువచ్చిన వివిధ వర్గాల ప్రజలకు భరోసా కల్పించాలని కోరుతూ కునేరు న ఠికలో శనివారం సిపిఎం పార్టీ గిరిజన సంఘంజిల్లా కమిటీ సభ్యుల ఆధ్వర్యంలో పత్రికా విలేకర్ల సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది ఈ పత్రిక విలేకరులతో సిపిఎం పార్టీ జిల్లా కమిటీ సభ్యులు కొల్లి పాంచమూర్తి గిరిజన సంఘం నాయకులు బాబూరావు,చెల్లయ్య,ప్రసాద్,జనార్ధన్ మాట్లాడుతూ కొమరాడ మండలంలో అటు ఒడికా ఇటు ఆంధ్రా సరిహద్దు లొ గల కునేరు న ఠికకు సుమారు నలభ్భై యాభై గిరిజన గ్రామాల ప్రజలు నిత్యావసర వస్తువులు కొనుక్కోవాడికి అలాగే గిరిజనులను తాము పండించిన వివిధ రకాల పంటలు అమ్ముకోవడానికి వచ్చే పరిస్థితి ఉందని పీరితో పాటు అటు ఒడికాకు గానీ ఇటు ఆంధ్ర గాని వస్తొన్న లారీలతోపాటు టూపీలర్ అలాగే ఫోర్ పీలర్ వాహనదారులు కూడా ట్రాఫిక్ జామ్ అవడంతో గంటలకొలదీ వివిధ వర్గాల ప్రజలు ఇబ్బంది పడే పరిస్థితి ఉందని ఇంత జరుగుతున్నా అటు ఒడికా అధికారులు గానీ ఇటు ఆంధ్ర అధికారులు గానీ పట్టించుకోకపోవడంచాలా అన్యాయమని దీనివల్ల ప్రతి శనివారం పడరాని పాట్లు తో వివిధ రకాల వాహనదారులు గిరిజన ప్రజలు ఇబ్బంది పడే పరిస్థితి ఉందని కావున ఏదేమైనా ఇప్పటికైనా ఒరిస్సా అధికారులుగానీ ఆంధ్ర అధికారులు స్పందించి ఈ కునేరు ప్రాంతంలో శనివారం జరిగే న ఠికలొట్రాఫిక్ క్లియర్ చేసి అన్ని రకాల ప్రజలను ఆదుకోవాలని సిపిఎం పార్టీ గిరిజన సంఘం ఆధ్వర్యంలో కోరుతున్నాము ఈ విషయంపైనా పార్వతీపురం మన్యం జిల్లా కలెక్టర్ గారికి త్వరలో ఫిర్యాదు చెద్దామని ఈ సందర్భంగా తెలియజేస్తున్నాం అన్నారు.

భవన నిర్మాణ కార్మికులకు బిజెపి భవన నిర్మాణ సెల్ అండగా ఉంటుంది

అనకాపల్లి, (విశాఖ సమాచారమ్): భారతీయ జనతా పార్టీ రాష్ట్ర పార్టీ సూచనల మేరకు అనకాపల్లి భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న జన పోరు సభలు లో భాగంగా అనకాపల్లి టెలిఫోన్ ఎక్స్చేంజ్ దరి సర్వాంబాల పార్క్ వద్ద భారతీయ జనతా భవన నిర్మాణ సెల్ భవన నిర్మాణ కార్మికులతో జరిగిన సమావేశంలో భారతీయ జనతా పార్టీ ఆంధ్ర ప్రదేశ్ సహాయంచార్జి సునీల్ దియోధర్ ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు .ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈ వైఎస్ జగన్ అనకాపల్లి పాదయాత్రలో ఇచ్చిన హామీలను తుంగలో తొక్కారన్నారు . సహకార రంగంలో ఉన్న చక్కెర కర్మాగారాలు అన్నిటిని అధునికరిస్తానని అనకాపల్లి నాలుగు రోడ్ల జంక్షన్ లో జరిగిన సమావేశంలో హామీలు గుప్పించి తుమ్మపాల, తాండవ, ఏటికొప్పాక చక్కెర కర్మాగారాలని మూసివేసి రైతుల జీవితాలతో ఆటలాడుకుంటున్నారని అన్నారు. అదేవిధంగా ఇక్కడ ఎస్టీఆర్ వైద్యాలయం కు పూర్తిస్థాయి వైద్య సిబ్బందిని పారామెడికల్ సిబ్బంది నియమించకుండా ఈ ఆస్పత్రికి పస్తున్న రోగుల ప్రాణాలతో ఆటలాడుకుంటూ ప్రతి కేసును విశాఖపట్నం కి రిఫర్ చేస్తున్నారని అన్నారు. స్థానిక మంత్రి ఎంపీ ఏమి చేస్తున్నారని అన్నారు శారదా నది పరివాహక ప్రాంతంలో ఉన్న గ్రోయిన్లు అన్ని శిథిలమైపోయిన పరిస్థితులు నెలకొన్న ప్రభుత్వం పట్టించుకోకపోవడం శోచనీయమన్నారు. గత ప్రభుత్వం ఏర్పాటు చేసిన ఉద్యానవన పరిశోధన కేంద్రాన్ని వేరొక ప్రాంతానికి తరలించడం సిగ్గుచేటు అన్నారు .అదేవిధంగా ఈ ప్రభుత్వం మద్యం మాఫియా మట్టి మాఫియా ఇసుక మాఫియాగా తయారయ్యి ప్రజల రక్తాన్ని పీ. భవన నిర్మాణ కార్మికులకు కేంద్ర ప్రభుత్వం ఇస్తున్న సంక్షేమ పథకాలను ఇంకా పూర్తిగా వారికి అందకుండా చేస్తుందన్నారు అదేవిధంగా అయుష్మాన్ భారత్ సేవలను ప్రతి ఒక్కరు వినియోగించుకోవాలని అన్నారు భవనిర్మాణ కార్మికులకు ఏ అవసరం వచ్చినా మా భవన నిర్మాణ కార్మిక సెల్ ద్వారా మీకు అండగా దండగా ఉంటామని ఈ సందర్భంగా హామీ ఇచ్చారు డాక్టర్ గండి వెంకట సత్యనారాయణ రావు అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి, అనకాపల్లి జిల్లా జన పోరు సభల ఇన్చార్జి ఎంపీటీసీ, చదరం నాగేశ్వరరావు ఉత్తరాంధ్ర జనపోర సభల ఇన్చార్జి పరశురామరాజు జిల్లా ప్రధాన కార్యదర్శి లు ద్వారపుర్తి పరమేశ్వరరావు గారు బివిఎస్ వర్మ పట్టాభి ప్రసాద్ అనకాపల్లి కన్వీనర్ కరి రామకృష్ణ కిసాన్ మోర్చా జోనల్ ఇన్చార్జ్ రవిరాజు అనకాపల్లి ఆసెంబ్లీ నియోజకవర్గ జన పోరు సభల ఇంచార్జ్ బొడ్డేటి నాగేశ్వరరావు భవన నిర్మాణ కార్మిక సెల రాష్ట్ర కార్యదర్శి అలమండ క్రిను రాష్ట్ర సైనిక సెల్ కో కన్వీనర్ హగ్గల హనుమంతరావు అనకాపల్లి మండల అధ్యక్షులు కరక సత్యనారాయణ మారిశెట్టి భాస్కరరావు కప్పిరి తారారావు నర్సింగ్ యాదవ్ జిల్లా ఉపాధ్యక్షులు పోలుమరశెట్టి నాగేశ్వరరావు జిల్లా కార్యదర్శి ఉడ రమేష్, భవన నిర్మాణ కార్మిక సెల్ అనకాపల్లి అధ్యక్షులు పీసెట్టి చంటి కసిరెడ్డి క్రిను ఐటీ సెల్ మల్ల కాశీశ్వరరావు నాయకులు కార్యకర్తలు భవన నిర్మాణ కార్మికులు తదితరులు పాల్గొన్నారు

శరన్నవరాత్రులలో అమ్మవారికే చేయూ అలంకారాలు

ఇంద్రకీలాద్రిపై శ్రీ దేవి శరన్నవరాత్రులు లలో అమ్మవారికి చేయు అలంకారాలు, కట్టే చీర రంగు, నైవేద్యం వివరాలు

26-09-22 సోమవారం - పార్వమి - స్వర్ణ కవచాలంకృత దుర్గా దేవి - బంగారు రంగు చీర - కట్టెపొంగలి , చలిమిడి , వడపప్పు , పాయసం

27-09-22 మంగళవారం - విదియ - శ్రీ బాలాత్రిపుర సుందరీ దేవి - లేత గులాబీ రంగు చీర - పులిహోర

28-09-22 బుధవారం - తదియ - శ్రీ గాయత్రీ దేవి - కాషాయ లేదా నారింజ రంగు చీర - కొబ్బరి అన్నం , కొబ్బరి పాయసం.

29-09-22 గురువారం - చవితి - శ్రీ అన్నపూర్ణ దేవి - గంధపురంగు లేదా పసుపు రంగు చీర - దద్దోజనం , క్షీరాన్నం , అల్లం గారెలు

30-09-22 శుక్రవారం - పంచమి - శ్రీ లలితా త్రిపుర సుందరీ దేవి - కుంకుమ ఎరుపు రంగు చీర - దద్దోజనం , క్షీరాన్నం

01-10-22 శనివారం - షష్ఠి - శ్రీ మహాలక్ష్మి దేవి - గులాబీ రంగు చీర - చక్కెర పొంగలి , క్షీరాన్నం.

02-10-22 ఆదివారం - సప్తమి - శ్రీ సరస్వతి దేవి - తెలుపు రంగు చీర - దద్దోజనం , కేసరి , పరమాన్నం.

03-10-22 సోమవారం - అష్టమి - శ్రీ దుర్గా దేవి - ఎరుపు రంగు చీర - కదంబం , శాకాన్నం.

04-10-22 మంగళవారం - నవమి - శ్రీ మహిషాసురమర్ధిని దేవి - ముదురు ఎరుపు రంగు చీర - చక్కెర పొంగలి

05-10-22 బుధవారం - దశమి - శ్రీ రాజరాజేశ్వరి దేవి - ఆకుపచ్చ రంగు చీర - లడ్డూలు , పులిహోర , బూరెలు , గారెలు , అన్నం.

డాక్టర్ లేకుండా పేషెంట్ కీ వైద్యం ? వైద్యం వికటించి రోగి మృతి

పార్వతీపురం మన్యం, (విశాఖ సమాచారమ్): పార్వతీపురం మన్యం జిల్లా పాలకొండ నగర పంచాయతీ పరిధిలోని మెయిన్ రోడ్ లో గల హెల్త్ కేర్ ప్రవేట్ హాస్పిటల్ లో డాక్టర్ లేకుండా స్టాఫ్ వైద్యం కొనసాగించగా వివరాలు లోకి వెళ్లి తే బూర్జ మండలం అల్లిని పంచాయతీ కిల్లంతెర చెందిన చీపురు సూర్యనారాయణ 38 సంవత్సరాలు అనారోగ్యం కారణంగా ఆసుపత్రి లో జాయిన్ అయ్యారు కాసేపటికి వైద్యం వికసింది మృతి చెందాడు దీనికి కారణం డాక్టర్ లేకుండా "పేషెంట్ కీ వైద్యం చేశారని బంధువులు ఆరోపించారు.

రాష్ట్ర ప్రభుత్వం విద్యాభివృద్ధికి అత్యధిక ప్రాధాన్యత ఇస్తోంది

పాడేరు, (విశాఖ సమాచారమ్): రాష్ట్ర ప్రభుత్వం విద్యాభివృద్ధికి అత్యధిక ప్రాధాన్యం ఇస్తోందని ఐటిడి ఏ పి ఓ రోణంగి గోపాల కృష్ణ అన్నారు . శనివారం స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాలను సందర్శించి విద్యార్థులతో సమావేశ మయ్యారు . విద్యార్థుల జివితాల్లో ఖటర్నీడియట్ కీలకమైన వేదిక అన్నారు . విద్యార్థులు లక్ష్యాలమీదే దృష్టి పెట్టాలన్నారు . ఉన్నత శిఖరాలు అధిరోహించాలనే కలలు కనాలని వాటిని సాకారు చేసుకోవాలన్నారు . తాను ఐ ఎ ఎస్ సాధ్యిపడానికి చేసిన కృషిని ఉదాహరణగా వివరించారు . అబ్దుల్ కలాం డా . బి ఆర్ అంబేద్కర్ , మహాత్మాగాధి , ఐన్‌స్టీన్ వారి గురించి వివరించారు . అభ్రూరి టికన్ అమెరికా అధ్యక్షునిగా 27 సార్లు పోటి చేసి వైఫల్యం చెంది చివరికి అమెరికా అధ్యక్షుడై సమూలమైన మార్పులు తీసుకుని వచ్చారని అన్నారు . లక్ష్యాల కోసం నిదురు కృషి చేయాలన్నారు . తృ విశ్వాసం చిన్న పదమే , గిరిజన విద్యార్థుల్లో విశిష్టమైన ప్రతిభ ఉందన్నారు . గిరిజన విద్యార్థులకు ఉచిత సివిల్స్ శిక్షణ అందిస్తున్నామన్నారు . ఇంటర్మీడియట్ మొదటి , ద్వితీయ సురు విద్యార్థులు 650 మందికి పాఠ్యపుస్తకాలను పంపిణీ చేసారు . ఈ సమావేశంలో కళాశాల ప్రిన్సిపాల్ , లెక్చరర్లు తదితరులు పాల్గొన్నారు

నాటు సారాపై ఉక్కు పాదం

పార్వతీపురం మన్యం, (విశాఖ సమాచారమ్): నాటు సారా పై ఉక్కుపాదం మోపినట్లు పార్వతీపురం జిల్లా ఎస్ పి విద్యాసాగర్ నాయుడు అన్నారు. ఎస్ పి క్యాంపు కార్యాలయంలో విలేకరుల తో సమావేశం ఏర్పాటు చేసారు ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ పార్వతీపురంమన్యం జిల్లా ఏర్పడిన దగ్గరినుండి నాటుసారా పై ముఖ్యమంత్రి రాష్ట్ర డిజిపి ఆదేశాల మేరకు జిల్లా ఎస్పి విద్యాసాగర్ నాయుడు ఆధ్వర్యంలో పోలీస్ ఎస్.ఈ.బి. శాఖల సమన్వయంతో నాటుసారా పై ఉక్కుపాదం మోపడం జరిగినదన్నారు.ఈ నియంత్రణ చర్యల్లో భాగంగా 4వ తేదీన న జిల్లా ఏర్పడిన దగ్గరనుండి 1652 మందిని బైండోవర్ చేయడం జరిగినది. భారీ ఎత్తున నాటుసార అమ్మకందారులు, రవాణదారులు నిల్వ కేంద్రాలపై దాడులు ఉధృతంగా చేసి నేటికి 946 కేసులు నమోదు చేయడం జరిగిందన్నారు.ఈ 946 కేసులలో భాగంగా 1136 మందిని అరెస్టు చేసి జైలు కు పంపడం మరియు వారి వద్ద నుండి 43,012 లీటర్ల నాటు సారాయి, 216 వాహనాలు, 1190 Kgs. నల్లబెల్లం, 215 Kgs. ఆమోనియా స్వాధీనం చేసుకోవడమే కాకుండా 1, 82,842 లీటర్ల బెల్లపుపూటను ధ్వంసం చేయడం జరిగిందని తెలియజేసారు.జిల్లా ఏర్పడిన కొత్తలో ఎస్ పి విద్యాసాగర్ నాయుడు నాటు సారా తయారీ, అమ్మకం, నిల్వ చేసే వారిపై పి డి యాక్ట్ . ప్రయోగిస్తామని హెచ్చరిక జారీ చేశారు. దానిలో భాగంగా జిల్లా ఏర్పడిన తర్వాత మొట్టమొదటిసారిగా ఈ పి డి యాక్ట్‌ని ప్రయోగించడం జరిగిందన్నారు.ఈ క్రమంలో సొండి వినోద్, తండ్రి గురువులు, వయస్సు:35 సంవత్సరములు, కులం:చెల్లి, నివాసం: విక్రంపురం గ్రామం కొమరాడ మండలం అను ఆసామిపై పార్వతీపురం మన్యం జిల్లా కలెక్టర్ నిశాంత్ కుమార్, ఐ.ఏ.ఎస్ గారి ఉత్తర్వుల ప్రకారము Ac, 1986 (Act.1/86)" (పి.డి ఏక్ట్) క్రింద అరెస్టుచేసి ఈరోజు విశాఖపట్నం సెంట్రల్ జైలు కుతరలించడమయినదన్నారు. ఇతను పార్వతీపురం స్పెషల్ ఎన్ఫోర్స్మెంట్ బ్యూరో స్టేషన్ నందు నాలుగు కేసులు, కొమరాడ పోలీస్ స్టేషన్ నందు ఒక కేసు మొత్తం ఐదు నాటు సారాయి కేసులలో ముద్దాయి అయివున్నాడు. సదరు ముద్దాయి అయిన సొండి వినోద్ నాటు సారాయి అమ్మకం మరియు రవాణా చేస్తూవుంటాడు. ఇతని వద్ద నుండి సదరు ఐదు కేసులలో మొత్తం 192 లీటర్ల నాటు సారాయి మరియు నాటు సారాయి రవాణాకు ఉపయోగించుచున్న రెండు ద్విచక్ర వాహనాలను స్వాధీనం చేసుకోవడం జరిగినది. సదరు ముద్దాయిని స్పెషల్ ఎన్ఫోర్స్మెంట్ బ్యూరో మరియు పోలీస్ అధికారులు పలుమార్లు నాటు సారాయి అమ్మకం మరియు రవాణాను మానుకోమని అవగాహన కల్పించినవారు, అయినప్పటికీ అతనిలో ఎటువంటి మార్పు రాలేదు అందువలన అతనిపై పి.డీ ఏక్ట్ క్రింద అరెస్టు చేయడం అయినది.ఈ సందర్భంగా ఇక మీదట మరింత కఠినమైన విధంగా నాటుసారా రక్కసి మీద ఉక్కు పాదం మోపుతామని దానికి ప్రజలు సహకరించవలసిందిగా కోరుతూ, ప్రత్యామ్నాయ ఉపాధి అవకాశాలు కల్పించేందుకు ప్రణాళికలు రూపొందించడం కోసం జిల్లాలోని 170 పైగా నాటుసారా ప్రభావిత గ్రామాల్లో నేటి నుంచి ఇంటింటి సర్వే నిర్వహిస్తున్నట్లుపి ఏ విద్యాసాగర్ నాయుడు తెలిపారు.

ఆకట్టుకున్న అరుదైన శిలాజాల ప్రదర్శన

విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్): విద్యార్థులకు శాస్త్రీయ విజ్ఞానాన్ని అందించే విధంగా ప్రదర్శన ఏర్పాటు చేయడం మంచి పరిణామమని ఏయూ రెక్టార్ ఆచార్య కె.సుమత అన్నారు. శనివారం ఉదయం ఏయూ జయాలజీ విభాగంలో ఏయూ, ఇంటాక్ విశాఖ సంయుక్తంగా ఇంటర్నేషనల్ జియో డైవర్సిటీ దినోత్సవంలో భాగంగా ఏర్పాటు చేసిన జియోలాజికల్ ఎగ్జిబిషన్‌ను ఆమె ప్రారంభించారు. విద్యార్థులతో కలసి ప్రదర్శన తిలకించారు. పాఠశాల, కళాశాల విద్యార్థులకు సూతన ఆలోచనలు, సమున్నత ఆశయాలను కలిగించే విధంగా ఇటువంటి ప్రదర్శనలు నిలుస్తాయన్నారు.

సైన్స్ కళాశాల ప్రిన్సిపాల్ ఆచార్య కె.శ్రీనివాస రావు మాట్లాడుతూ అరుదైన మినరల్స్, శిలలు ఇక్కడ ప్రదర్శనకు తిలకించిన వేలాది మంది విద్యార్థులు

ప్రదర్శించడం, వివరించడం జరుగుతోందన్నారు. ప్రపంచ వ్యాప్తంగా లభ్యమైన అరుదైన శిలలు ప్రత్యక్షంగా వీక్షించే అవకాశం విద్యార్థులకు కల్పించడం జరుగుతోందన్నారు.

ఇంటాక్ విశాఖ కన్వీనర్ డాక్టర్ డి.రాజశేఖర రెడ్డి మాట్లాడుతూనెక్కా ప్రతి సంవత్సరం అక్టోబర్ 6ని ఇంటర్నేషనల్ జియో డైవర్సిటీ డేగా ప్రకటించిందన్నారు. ప్రజల్లో దీనిపై అవగాహన కల్పించే విధంగా ఈ ప్రదర్శన నిర్వహించడం జరుగుతోందన్నారు. ప్రజల్లో విస్తృత అవగాహన కల్పించడం ఏటితో సాధ్యపడుతోందన్నారు. కార్యక్రమంలో విభాగాధిపతి ఆచార్య కె.సత్యనారాయణ రెడ్డి, ఆచార్య ఇ.ఎన్ ధనుంజయ రావు తదితరులు పాల్గొన్నారు.

రహదారి, కాలువలకు మోక్షం

అనకాపల్లి, (విశాఖ సమాచారమ్): ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ శాఖ మంత్రి జీవీఎంసీ అనకాపల్లి జోన్ 82వ వార్డు నర్సింగరావుపేట చవితిని వీధిలో ఇటీవల చేపట్టిన గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో స్థానికుల విన్నపం, స్థానిక కార్పొరేటర్ మందపాటి సునీత విజ్ఞప్తి మేరకు సుదీర్ఘకాలంగా పరిష్కారంకు నోచుకోకుండా ఉన్న నర్సింగరావుపేట చవితిని వీధి రహదారి, కాలువల నిర్మాణ పనులను చేపట్టామని రాష్ట్ర పరిశ్రమలు, వాణిజ్యం, ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ శాఖ మంత్రి గుడివాడ అమర్నాథ్ పేర్కొన్నారు. జీవీఎంసీ అనకాపల్లి జోన్ 82 వ వార్డు నరసింగరావుపేట చవితిని వీధిలో 30 లక్షల రూపాయలతో రహదారి, కాలువలు నిర్మాణానికి శనివారం ఉదయం ఆయన శంకుస్థాపన చేసి, శిలాఫలకాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దశల వారీగా మిగిలిన సమస్యలు కూడా పరిష్కరించడానికి కృషి చేస్తున్నామన్నారు. ముఖ్యఅతిథిగా పాల్గొన్న పార్లమెంటు సభ్యురాలు డాక్టర్ బీశెట్టి వెంకట సత్యవతి మాట్లాడుతూ గడపగడపకు మన ప్రభుత్వం ద్వారా స్థానికంగా ఉన్న సమస్యలను గుర్తించి పరిష్కరించడానికి కృషి చేస్తున్నామన్నారు. కార్పొరేటర్ మందపాటి సునీత జానకిరామరాజు మాట్లాడుతూ వార్డ పరిధిలో ఇప్పటికే కోటి రూపాయలతో రహదారులు, కాలువల నిర్మాణ పనులు జరుగుతున్నాయన్నారు. వైస్ఆర్ కాంగ్రెస్ పార్టీ పట్టణ శాఖ అధ్యక్షులు మందపాటి జానకిరామరాజు, జిల్లా అధికార ప్రతినిధి మళ్ళ బుల్లిబాబు, జోనల్ కమిషనర్ శ్రీమతి కనక మహాలక్ష్మి, జీవీఎంసీ ప్రధాన ఇంజనీర్ చిరంజీవి, డిఇ వేణుగోపాల్, ఏఈ సుమిత్ర, పెద్ద ఎత్తున స్థానికులు, పార్టీ నాయకులు, అధికారులు, అర్హీలు, నవివాలయ సిబ్బంది, వాలంటీర్లు పాల్గొన్నారు.

అర్హులందరికీ బిందు, తుంపర్ల సేద్య పరికరాలు

విజయనగరం: అర్హులందరికీ బిందు, తుంపర్ల సేద్య పరికరాలను అందజేయాలని, రాష్ట్ర విద్యాశాఖామంత్రి బొత్స సత్యనారాయణ ఆదేశించారు. ఈ పరికరాలను వినియోగించి చదం ద్వారా సాగు ఖర్చు తగ్గడమే కాకుండా, పంటల అధిక దిగుబడి సాధ్యపడుతుందని, సాగునీటి వినియోగం గణనీయంగా తగ్గుతుందని చెప్పారు. స్థానిక ఘోష ఆసుపత్రి వద్ద, బిందు, తుంపర్ల సేద్య పరికరాల పంపిణీకి సిద్ధం చేసిన వాహనాన్ని ఆయన శనివారం ప్రారంభించారు.

ఈ సందర్భంగా జిల్లా ఎసిఎంఏ పథక సంచాలకులు పిఎస్‌వి లక్ష్మీనారాయణ మాట్లాడుతూ, విజయనగరం జిల్లాలో 2003-04 సంవత్సరంలో సూక్ష్మ నీటి పారుదల పథకం ప్రారంభమయ్యిందని చెప్పారు. అప్పటినుంచి 2019-20 సంవత్సరం వరకు సుమారు రూ.86.88 కోట్లు విలువైన రాయితీపై, దాదాపు 23,210 మంది రైతులకు 28,303 హెక్టార్ల మేర ఈ పరికరాలను ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. బిందు సేద్యం ద్వారా 70 శాతం సాగు నీరు ఆదా అవ్వడమే కాకుండా, 40 శాతం అధిక దిగుబడి వస్తుందని చెప్పారు. సాగు ఖర్చు గణనీయంగా తగ్గుతుంది, ఇసుక నేలలు, ఎగుడుదిగుడు నేలలను కూడా సాగులోకి తీసుకురావచ్చని చెప్పారు. బోరు లేదా బావి తదితర నీటి వనరు, మోటార్ పంపులు, ఆయిల్ ఇంజన్లు ఉన్న రైతులు సూక్ష్మ నీటి పరికరాలను పొందవచ్చునని సూచించారు. చిన్న సన్నకార రైతులకు రూ.2,18,000 విలువైన డ్రిప్ పరికరాలను 90 శాతం రాయితీపై, 5 ఎకరాల వరకు అందజేయడం జరుగుతుందని తెలిపారు. 5నుంచి 12.5 ఎకరాల రైతులకు, 50శాతం రాయితీపై, రూ.3,10,000 వరకు పరికరాలను అందిస్తామని చెప్పారు. తుంపర్ల సేద్య పరికరాలను, 5 ఎకరాలు వరకు 55 శాతం రాయితీపై, 5-12.5 ఎకరాలు వరకు 45 శాతం రాయితీతో అందిస్తామని తెలిపారు. ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో 2300 మంది రైతులకు, 2600 హెక్టార్ల మేర పరికరాలను అందించాలని లక్ష్యంగా నిర్ణయించుకోగా, ఇప్పటివరకు 845.25 ఎకరాలకు సంబంధించి, 705 మంది రైతులు ఆన్‌లైన్ ద్వారా ధరఖాస్తు చేసుకున్నారని తెలిపారు. వీరిలో 66 మంది రైతులకు ఇప్పటివరకు ఆమోదం లభించినట్లు పిడి లక్ష్మీనారాయణ వివరించారు.

ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ ఎ.సూర్యకుమారి, ఎంపి బెల్లాన చంద్రశేఖర్, మేయర్ వి.విజయలక్ష్మి, డిప్యూటీ మేయర్ రేవతీదేవి, ఎసిఎంఏ పిడి లక్ష్మీనారాయణతోపాటు, జిల్లా వ్యవసాయాధికారి తారకరామారావు, ఉద్యానశాఖ సహాయ సంచాలకులు కె.నైలజ, ఇతర అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

జివిఎంసి పలు విభాగాధిపతులతో కమిషనర్ సమీక్ష

విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్): మహా విశాఖపట్నం నగరపాలక సంస్థ కమిషనర్ పి. రాజా బాబు శనివారం ప్రధాన కార్యాలయంలోని సమావేశ మందిరం నందు పలు విభాగాల అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా కమిషనర్ ముందుగా జివిఎంసి పరిపాలనా అధికారులతో సమావేశమై జివిఎంసి లో ఎంతమంది ఉద్యోగులు ఉన్నారు. ఏ ఏ స్థాయి అధికారులు పనిచేస్తున్నారు. వారికి పదోన్నతులు ఏ విధంగా కల్పిస్తారు తదితర అంశాలను అడిగి తెలుసుకున్నారు.

విద్యా విభాగపు అధికారులతో సమావేశమై జివిఎంసి పరిధిలో ఎన్ని ప్రాథమిక పాఠశాలలు వున్నాయి. ఉన్నత పాఠశాలలు ఎన్ని ఉన్నాయి. మొత్తం ఎంత మంది విద్యార్థులు చదువుచున్నారు. ఉపాధ్యాయులు ఎంత మంది పనిచేస్తున్నారు. పాఠశాలలో మనం కల్పించే మౌలిక వసతులు ఏమి వున్నాయి. అందులో 10వ తరగతి విద్యార్థులు ఎంతమంది గత సంవత్సరంలో ఉత్తీర్ణ శాతం అయ్యారు తదితర అంశాలు అడిగితెలుసుకున్నారు.

హార్టికల్చర్ విభాగం అధికారితో మాట్లాడుతూ నగరంలో ఎన్ని పార్కులు వున్నాయి. వాటి నిర్వహణ ఏ విధంగా చేస్తారు అని వివరాలు అడిగారు. ఎడిహెచ్ పవర్ పాయింట్ ప్రజంటేషన్ ద్వారా నగరంలో పార్కులు ఆధునిక పద్ధతిలో ఆకర్షణీయంగా తీర్చి దిద్దడం, చెట్లను ఆధునిక యంత్రాలను వుపయోగించి మంచి ఆకర్షణీయంగా కటింగ్ చేసే పద్ధతులను చూపించారు.

కార్యదర్శి విభాగాల అధికారులతో మాట్లాడుతూ కౌన్సిల్ ఏర్పడినప్పటి నుండి ఎన్ని సాధారణ సమావేశాలు నిర్వహించారు. స్థాయి సంఘ సమావేశాలు ఎన్ని నిర్వహించారు. ఎంత వరకు ఎన్ని పనులు ఏ విధంగా ఈ సమావేశాల ద్వారా అమెదిస్తారు తదితర అంశాలను కార్యదర్శిని అడిగితెలుసుకున్నారు. తదుపరి ఆర్థిక నిర్వహణ సక్రమంగా వుండాలని, ఫిర్యాదుదారులు అడిగిన సమాచారం నిర్ణీత సమయంలో అందించే విధంగా చూడాలని, అస్థేట్ వరకు వెళ్ళకుండా చూడాలన్నారు.

ఏఆర్ఓ విభాగం పనులను ఏఆర్ఓ, కమిషనర్ కు వివరించారు. ఐఇసి సెల్ యాక్టివిటీస్ కార్యక్రమాల వివరాలను కమిషనర్ తెలుసుకుని మరింత విస్తృత పద్ధతిలో ప్రజలలో అవగాహన కార్యక్రమాలను చేపట్టాలని ఎసిఆర్ఓ కు సూచించారు.

బంపర్ హౌసీ విజేతలకు బహుమతి ప్రదానం

విజయనగరం, (విశాఖ సమాచారమ్): నమాజంలో ప్రసార మాధ్యమాలు కీలకపాత్రను పోషిస్తున్నాయని జిల్లా రెవెన్యూ అధికారి గణపతిరావు పేర్కొన్నారు. వినాయకచవితి సందర్భంగా నిర్వహించిన వాజ్ ఛానల్ బంపర్ హౌసీ విజేతల బహుమతి ప్రదానానికి ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ నాణ్యమైన వార్తా ప్రసారాలతో పాటు సామాజిక బాధ్యతతో ఉచిత వైద్య శిబిరాలు, రంగోలి వంటి కార్యక్రమాలను నిర్వహిస్తూ ప్రజలతో మమేకమవడంపై వాజ్ యాజమాన్యాన్ని అభినందించారు. ఈ సందర్భంగా బంపర్ హౌసీ విజేత జ రామలక్ష్మి(విశాఖపట్నం), కన్సొలేషన్ విజేతలు కె. నారాయణమూర్తి(పాల్గొంక), ఎన్ స్వామి(నర్సీపట్నం), బి.జగదీష్ కుమార్ (వైస్ఆర్ నగర్ విజయనగరం), ఏ.ఈశ్వరరావు(రామవరం), వి.చైతన్య (విజయనగరం)లకు బహుమతులను అందచేసారు.



30, సెప్టెంబరు 2022 ని యోగ చైతన్యారామం,
విజినిగిరి, జామిమండలం, విజయనగరం జిల్లాలో ప్రారంభించబడును.

సభాధ్యక్షులు
శ్రీ టి. ఎల్. నరసింహారావు గారు
అధ్యక్షులు, యోగ చైతన్యసంస్థ

ముఖ్య అతిథి
శ్రీ ఉమర్ అలీషా గారు
పీఠాధిపతులు, శ్రీ విశ్వవిజ్ఞాన విద్య ఆధ్యాత్మిక పీఠము, పిఠాపురము

ఆత్మీయ అతిథులు
శ్రీ కె. పార్థసారథి కుమార్ గారు
అధ్యక్షులు, జగద్గురు పీఠము, విశాఖపట్నం
శ్రీ జి. అక్కుభొట్ల శర్మ గారు
విశ్రాంత సంస్కృత ఆచార్యులు, ఆంధ్ర విశ్వవిద్యాలయం, విశాఖపట్నం
శ్రీ ఎం. నరసింహప్ప గారు
పూర్వ ప్రిన్సిపల్ ఛీఫ్ కమీషనర్, ఇన్‌కమ్‌టాక్స్ , అనంతపురం
శ్రీ జి. సత్యనారాయణరాజు గారు
కమీషనర్, ఇన్‌కమ్‌టాక్స్, విశాఖపట్నం
ప్రొఫెసర్ ఎం. ముత్యాలనాయుడు గారు
పూర్వ ఉపకులపతి, అదికవి నన్నయ యూనివర్సిటీ, రాజమహేంద్రవరం
శ్రీ ప్రాతూరి విద్యాసాగర్ గారు
కైవల్యాశ్రమ చలాచలబోధోపదేశ మందిరము ట్రస్టు, పాగోలు, కృష్ణాజిల్లా
శ్రీ ఆర్. వెంకటేశ్వరరావు గారు
చైర్మన్, ఆర్.వి.ఆర్. ప్రాజెక్ట్స్, విశాఖపట్నం

కార్యక్రమములు
సభ : ఉ. గం॥ 9.00 నుండి గం॥ 12-30 ని॥ వరకు
ప్రసాద వితరణ : మ.గం॥ 12-30 నుండి గం॥ 2-00 వరకు
సాంస్కృతిక కార్యక్రమములు : మ. గం॥ 2-00 నుండి గం॥ 5-00 వరకు

అందరినీ ఈ కార్యక్రమములకు విచ్చేసి
విజయవంతము చేయవలసినదిగా కోరుచున్నాము.
- యోగ చైతన్యసంస్థ

VISAKHA SAMACHARAM Telugu Daily. Edited, Printed, Published & Owned by : S.Veerabhadra Rao , Printed at Suryodaya Publications, VisakhaSamacharam Press Door No. 9-3-16,Pitapuram Colony, Visakhapatnam-3. Editorial Office : 9393949345, Hyderabad : Cell : 9030841841, Kakinada : Cell: 7013118088, Simhachalam : Cell: 96526 99699, Paravaada : Cell: 77804 33919, Aarilova : Cell: 97050 51389, Cheedikaada : Cell: 97686 33999.